REGD: NO. H 18

విడిప్రతి 0–20పై.

15–10–65 శుక్రవారం

జమీన్ రైతు

సంస్థాపకులు : నెల్లూరు వెంకట్రామానాయుడు

సంపుటి 37] సంపాదకుడు : నెల్లూరు శ్రీరామమూర్తి [సంచిక 41

వెంకగిరి నియోజకవర్గం

హైకోర్టులో రిట్

వెంకటగిరిని షెడ్యూలు కులాల రిజర్వుడుస్థానం చేయడం అన్యాయమని, దానిని జనరల్‌స్థానం చేయవలసిందని, డీలిమిటేషన్ కమిషన్ నిర్ణయంపై వెంకటగిరి నియోజకవర్గంలోని దావలివల్లి పంచాయతీలో ఓటరయిన ఆర్. వెంకటసుబ్బయ్య పక్షంగా ఆంధ్ర హైకోర్టులో రిట్ దాఖలుచేయబడినట్లుతెలుస్తున్నది.

రిజర్వుడు స్థానాలు ఒకేచోట కేంద్రీకృతం కాకూడదనే రాజ్యాంగ నిర్దేశం వుండగా, నెల్లూరుజిల్లాలోని మూడు రిజర్వుడు స్థానాలు పెన్నదక్షిణపు ప్రాంతా

—కొరవ 7 వ పేజీలో

అధికారంలో 'రైతుబిడ్డలే' – 'రైతులు' కాదు!

అధికోత్పత్తికి తోడ్పడకుండాపోతున్న ప్రభుత్వనిర్ణయాలు, చర్యలు

శ్రీ తిమ్మారెడ్డిగారి వివరణ– ప్రదేశ్‌కాంగ్రెస్ చొరవ

(మా హైదరాబాదు విలేఖరి)

ఆంధ్రదేశానికి నడిబొడ్డయిన విజయవాడలో ప్రభుత్వం అధ్వర్యాన, రాష్ట్ర కేంద్రస్థానమైన హైదరాబాదులో ప్రదేశ్ కాంగ్రెసు అధ్వర్యాన అధికాహారోత్పత్తికి సంబంధించిన గోష్ఠులు జరిగాయి.

వ్యవసాయోత్పత్తికి సంబంధించిన సమస్యలను, రైతుల యిబ్బందులను, వారికి కావలసిన సౌకర్యాలనుమాత్రమే చర్చించేటందుకు ప్రత్యేకంగా ప్రయత్నంజరగడం బహుశా యిదే మొదటిసారి.



ప్రదేశ్ కాంగ్రెసుకు సంబంధించినంతవరకు, ఇలా ఒక ముఖ్యమైనవిషయంపైన ప్రభుత్వానికే అంతా వదిలివేయక చొరవ తీసుకొని కూలంకషంగా చర్చించడం, తగు సిఫార్సులను ప్రభుత్వానికి చేయబూనడం యిదే మొదటిసారి.

ఇందులో పెద్దిరెడ్డి తిమ్మారెడ్డిగారి పాత్ర ప్రధానమైనది, శ్లాఘనీయమైనది కూడా. భూసంస్కరణలు మొదలైన విషయాలపైన వారిఅభిప్రాయాలతో అందరూ ఏకీభవించకపోవచ్చును; పైగా ఆ అభిప్రాయాలు కాంగ్రెసుపార్టీ విధానాలకంటే స్వతంత్రపార్టీ విధానాలకే అనుగుణంగా వుండవచ్చును; కాని ఈనాడు ప్రభుత్వం అధికాహారోత్పత్తిని అభిలషిస్తున్నప్పటికి, ఇందుకోసం ప్రభుత్వం లక్షలు, కోట్లు కూడా ప్రతిసంవత్సరంకేటాయిస్తూ ఖర్చు చేస్తున్నప్పటికీ, రైతాంగంలో అత్యధిక సంఖ్యాకులకు అవసరమైన సౌకర్యాలు కలగక, ఆహారోత్పత్తి హెచ్చుటంలేదని అందరూ గుర్తించక తప్పదు.

తిమ్మారెడ్డిగారు ప్రదేశకాంగ్రెసు అధ్యక్షులైనప్పటినుండి, రైతుల సమస్యలపట్ల ప్రభుత్వం శ్రద్ధవహించేటందుకు ఆందోళన చేస్తున్నారు.

ఎరువుల పంపిణీలో అవకతవకల దగ్గరనుంచి, చెరువు గర్భాల్లోని భూముల సాగుదాక, జరుగుతున్న అక్రమాలను, అన్యాయాలను, వుత్పత్తి వ్యతిరేక చర్యలను ఆయన పదే పదే ఎత్తిచూపారు. చివరికి వేసారి,ప్రభుత్వంలో ఒకరోఇద్దరోతప్ప రైతు పరిస్థితికాని, వ్యవసాయ సమస్యలు కాని క్షుణ్ణంగా తెలిసినవారు, అర్థం చేసుకోగల వారులేరని చెప్పేశారుకూడా.

అక్టోబరు 8 న, గాంధీభవన్‌లో వ్యవసాయోత్పత్తి గోష్ఠికి ప్రారంభోత్సవం చేస్తూ, "రైతుబిడ్డలు" అధికారంలో వున్నారేమోకాని "రైతులు" కారనే ధోరణిలో ప్రసంగించారు.

తర్వాత పత్రికా విలేఖరులతో మాట్లాడుతూ ఎన్నో వుదాహరణలు యిచ్చి ఏవిధంగా ప్రభుత్వ విధానాలు, నిర్ణయాలు, చర్యలు అధికోత్పత్తికి తోడ్పడకుండా పోతున్నదీ వివరించారు. ఇంజనీర్లలో లంచగొండితనం, రెవిన్యూ అధికార్లలో ముందుచూపుకాని పరిజ్ఞానంకాని లోపించడం కారణంగా రైతులు హెచ్చుగా పండించలేకపోతున్నారు. పండించడానికి పూనుకున్న వారిపైన పెనాల్టీలు శిక్షలు విధించడంకూడా జరుగుతున్నది. కేంద్రప్రభుత్వం, అన్నివిధాల అత్యంత తక్కువ పెట్టుబడితో, అధికాహారోత్పత్తిలో సద్యోఫలితాల నివ్వగల ఆంధ్రప్రదేశ్‌పట్ల చిన్నచూపు వహిస్తున్నది. తగినంత రసాయన ఎరువులు సరఫరాచేసినా, లేక మన కాలవల్లో, రిజర్వాయర్లలో పేరుకొని పోతున్న ఇసకను తొలగించేటందుకు డ్రెడ్జర్ల కొనుగోలుకొరకు విదేశీనాణము కేటాయించినా, భారతదేశం తన ఆహార దిగుమతులను చాలావరకు తగ్గించుకునే అవకాశముండేది కాని అలా జరగడంలేదు. లక్షలాది ఎకరాలపైన ఈవిధంగా వరిసాగు జరగకుండా పోతున్నదని శ్రీ తిమ్మారెడ్డి చెబుతున్నారు.

వారు ఏర్పాటుచేసిన గోష్ఠిలో ఈ సమస్యలన్నింటిపైన చర్చలుజరిగి తీర్మానాలు రూపొందించారు. వీటిని త్వరలో ప్రభుత్వానికి పంపిస్తారు.

ప్రభుత్వం ఏర్పాటుచేసిన గోష్ఠిలో కూడా ఇలాంటి ఇబ్బందులగురించే చర్చలు జరిగాయి. అయితే అక్కడ ప్రభుత్వాధికార్లుకూడా ఉన్నారుకాబట్టి ఇప్పటికంటే హెచ్చుగా రైతులు ఉత్పత్తి చేసేట్లయితే ప్రభుత్వం ఏవిధంగా తోడ్పడగలదో వివరించారు.



6 తేది నెల్లూరు ముస్లింల సభావేదికమీద డాక్టరు బెజవాడ గోపాలరెడ్డి; పార్లమెంటుసభ్యులు శ్రీ ఉస్మాన్ అలీఖాన్; వారి వుపన్యాసాన్ని అనువదిస్తున్న పాతకాంగ్రెస్‌వాది శ్రీ ఖాజామొహిద్దీన్. (గాంధీ ఫోటో)

మన వ్యవసాయానికి ప్రధాన కేంద్రమైన విజయవాడలో గోష్ఠి జరగడం మూలంగా, మన వ్యవసాయ సమస్యలేమిటో, మనరైతుల ఇబ్బందులు ఎలాంటివో తెలుసుకునే అవకాశం కేంద్రవ్యవసాయమంత్రికి ప్రత్యక్షంగా లభించింది. నాగలోనున్న మన భూములకెళ్ళి, రైతుతో పొలంవద్ద మాట్లాడి విషయాలు తెలుసుకున్న మొదటి భారత వ్యవసాయ మంత్రి సుబ్రహ్మణ్యంగారేనని చెప్పవచ్చు.

ఏమైనా ఒకే సమస్యపై ఒకే తేదీల్లో వేర్వేరుగా ఈ గోష్ఠులు ఎందుకు జరగవలసివచ్చాయో అర్థంకాదు. ఈవిషయమై దర్యాప్తు చేయగా తెలిసిందేమిటంటే, ప్రదేశ్ కాంగ్రెసువారు మొదట ఇలాంటి సదస్సు ఒకటి చేద్దామనుకొని ఆహ్వానాలు పంపించారు. కాని కేంద్రం కోరినందువల్ల, రాష్ట్ర వ్యవసాయశాఖ మరొక సదస్సును విజయవాడలో ఏర్పాటు చేయడానికి పూనుకున్నది. ఇలా రెండు సదస్సులు జరుగుతున్నాయని తెలిసినప్పుడు ఎవరో ఒకరు, ముఖ్యంగా ప్రదేశ కాంగ్రెసువారు తమ సదస్సును వాయిదావేసుకున్నా, లేదా ఉభయులూకలిసి ఒకే సదస్సును జరిపించినా బాగుండేది. ప్రభుత్వ సానుభూతి, అధికార్ల సహకారంలేకుండా అధికాహారోత్పత్తి పెద్దపెట్టున సాధ్యంకాదన్నట్లే, రైతుల స్వచ్ఛందమైన కృషి తోడ్పాటు లేనిదే ప్రభుత్వం ఉత్పత్తిని హెచ్చించజాలదు.

—కొరవ 7 వ పేజీలో

ఉయ్యూరుసమితి ఎన్నికరాజకీయాలు

వింటే భారతం వినాలె

తింటే గారెలు తినాలి

మరి, త్రాగితే ?

నిర్మల కాఫీ త్రాగాలె!

ఇది మా మాటకాదు; అసంఖ్యాకులైన మా వినియోగదార్ల అభిప్రాయం.

అపురూపమైన మా రెడ్ లేబిల్ వక్కపొడిని కూడా మరచిపోకండి!

నిర్మల కాఫీ వర్క్సు.

ట్రంకురోడ్డు (ఫోన్ : 280) నెల్లూరు

స్థల విక్రయము

కావలి టౌనులో డిప్యూటి కలెక్టరాఫీసుకు తూర్పుగానున్న పాపిరెడ్డి చెరువునంటి పడమరగా యున్న మెట్టభూమి యిండ్ల స్థలముల క్రింద విక్రయింపబడును. ఇందులో కొంత పంచాయితీబోర్డుకు విక్రయింపబడినది.

వివరాలకు:

వై. దివాకరరావు,

18/48 బారకాసు, నెల్లూరు.

కడప డి॥ ము॥ కోర్టులో

E. P. 81 of 65 S. C. 501 of 60

వి. వెంకట్రామరావు —వాది.

యశా. గవరప్ప —ప్రతివాది.

ప్రతివాది తాలూకు ఆస్తి యీ కోర్టులో 25-10-65 వేలం వేయబడును. సవాల్ దార్లు సవాల్ చేసుకోవచ్చును,

షెడ్యూలు:- కడప తా॥ కొండుపల్లె గ్రామపాలంలో సర్కారు తరి నెం. 334 య 3-28 ట్లు శిస్తు రూ. 2-65 పై.

క్రయం రూ. 600/- లు.

—పి. సుబ్బారావు, వాదివకీలు.

ఏలూరు డి॥ ము॥ కోర్టులో

E P 76 of 62 O. S. 214 of 54

యలమర్తి సత్యనారాయణ వగైరా —D. H. Rs.

తూములూరి బ్రహ్మానందశాస్త్రి వగైరా —J D. Rs.

వేలం వాయిదా 25-10-65 తేది

పశ్చిమ గోదావరిజిల్లా యేలూరు తా॥ భీమడోలు సబ్ రిజిస్ట్రారులో చేరిన ముందూరు గ్రామంలోని వేలంకావలసిన 1, 3 to 6 ప్రతివాదుల తా॥ స్థిరాస్తి వివరం: (1) పాత సర్వే నెం. 185/3 కొత్త సర్వే నెం. 111/1, పాతవర్మితం య 2-52 ట్లు మెరక బావపు పల్లం కొత్తవర్మితం య 3-14 ట్లు [తూ] పాత చెరువుకు వెళ్ళేవాగు, [ద] పంపాన వెంకటస్వామి వగైరాల భూమి [ప] గుండేరు [ఉ] బల్లు నాగభూషణం, యీ వెంకటరత్నంగార్ల భూమి (2) పాతసర్వే 604 కొత్త సర్వే 376/2, పాత వ. ఎ 4-00 కొత్తవర్మితం య 4-30 ట్లు పూర్వము యినాంగావుండి యిప్పుడు జిరాయితీగా రెజ్యూంకాబడి జిరాయితీగాయున్నది. [తూ] కొండపల్లి వీరవెంకయ్య కొంతవరకు బల్లు సుబ్బారావు వగైరాలు కొంతవరకు [ద] చెట్టుగుంటవాగు [ప] బల్లు శ్యామలరావుగారి భూమి [ఉ] తూములూరి లక్ష్మీనారాయణశాస్త్రిగారి భూమి. (3) పాత స. నెం. 274, కొత్త సర్వే నె 159/1 రు పాత వర్మితం య 0-48 ట్లు మెరక బావపు పల్లం, కొత్తవర్మితం య 0-53 ట్లు [తూ] యీ నెంబరులోని మిగతాభూమి [ద] అలపాటి సుబ్బారావు భూమి [ప] దామరాజు వేణుగోపాలరావుగారి భూమి [ఉ] ఈ నెంబరులోని మిగతాభూమి. (4) డిటో గ్రామంలోని పెంకుటింటి హద్దులు [తూ] తూములూరి విశ్వపతిశాస్త్రి వగైరాలు [ద] చింతలదొడ్డి [ప] దామరాజు వేణుగోపాలరావుగారి యిల్లు [ఉ] పల్లెకుబజారు యీ హద్దులమధ్య 315 చ॥ గజాలలో పడమర వైపునవున్న పెంకుటి యిల్లు స్థలం యీ యింటి తా॥ యావత్తు కలపసామానులు తలుపులు ద్వారబంధములు పై కప్పునహా.

N. B. దావా మొత్తం 1, 3 to 6 ప్రతివాద్లు వల్లనున్ను కోర్టుఖర్చులు 3 to 6 ప్రతివాద్లు తా॥ ఆస్తులవల్లనున్ను వసూలుకావలెను.

1-వ ప్రతివాది

డి. హో.	దాఖలుచేసిన పిటీషన్ప్రకారం	సర్కారు పాట
	య. 1-కి రు. 4000/-	
1. 800/-	డిటో	2400/-
2. 1500/-	డిటో	2900/-
3. 200/-	డిటో	300/-
4. 500/-	డిటో	900/-

—సి. కె. రంగాచారి, అడ్వకేటు.

జమీన్‌రైతు

శ్రీ విశ్వావసు ఆశ్వయుజ బహుళ పంచమి

శుక్రవారం 15-10-1965

సైనికుడు- కర్షకుడు

సమరభూమిలో సైనికుడు రక్తం ధార పోస్తున్నాడు; ప్రాణాలొడ్డి పోరుతున్నాడు. వ్యవసాయ క్షేత్రంలో కర్షకుడు చెమటోడ్చి పనిచేయాలె; ధాన్యరాసులు పండించాలె.

ప్రధాని శ్రీ లాల్‌బహదూర్‌శాస్త్రి ఈ వారంలో ఆకాశవాణిలో రైతాంగాన్ని వుద్దేశించి పై విధంగా అన్నారు. యుద్ధరంగంతోపాటు, వ్యవసాయరంగ ప్రాధాన్యతా యినుమడించింది. రక్షణకు ఆయుధసామగ్రి ఎంత అవసరమో, ఆహారపదార్థాలూ అంత ప్రధానం. అందువల్లనే పాలకుల కన్ను ఒకటి రక్షణ ఏర్పాట్లమీదవుంటే, ఇంకొకటి అధికోత్పత్తి మీద లగ్నమవుతున్నది.

ప్రధాని రేడియో ప్రబోధమేకాదు; ఈ వారంలో విజయవాడలో కేంద్ర ఆహార మంత్రి శ్రీ సుబ్రహ్మణ్యం సాన్నిధ్యంలో వ్యవసాయ సదస్సు ఒకటి జరిగింది. కేంద్రరాష్ట్ర మంత్రులు, అధికార్లు, కర్షక ప్రతినిధులు పాల్గొన్న ఈ సమావేశం, వివిధ వుపసంఘాలక్రింద విడిపోయి, వ్యవసాయానికి సంబంధించిన వివిధ సమస్యలు చర్చించారు; సిఫారసులు సలహాలతో నివేదికలు సమర్పించారు. ఇక అనధికార రంగంలో ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ పెద్దిరెడ్డి తిమ్మారెడ్డి హైదరాబాదులో ఒక కర్షక సదస్సును నిర్వహించారు. దీటన్నిటినిబట్టే వ్యవసాయానికి, అధికాహారోత్పత్తికి ప్రభుత్వాలిస్తున్న ప్రాధాన్యత ప్రస్ఫుటమవుతుంది.

ఆహారపదార్థాలకు, జీవితావసర వస్తువులకు పరదేశాలమీద ఆధారపడినంతకాలం మనం స్వతంత్రులము కాము; ముమ్మాటికి అస్వతంత్రులమే. పదిమందికి పరులనాశ్రయించినంతకాలం మనకు పరువులేదు, మనదేశానికి ప్రతిష్ఠలేదు. తనకాళ్ళమీద తాను నిలబడి, తనఅన్నం తాను తినగలిగినప్పుడే నేటి ప్రపంచంలో విలువ, గౌరవము. ఈ సత్యం 1962 లో ఒకసారి, ఇప్పుడు మరోసారి మనకు అనుభవైకవేద్యమైంది. ఆయుధాలకు ఒకరిని ఆశ్రయించవలసిన అవసరంలేకుంటే, అన్నానికి ఒకరిమీద ఆధారపడవలసిన అగత్యం లేకుంటే, ఒకరిని అనుసరించవలసిన పనిలేదు; ఒకరికి అణగిమణిగి వుండవలసిన ప్రమేయంలేదు. ఉండి తిన్నా, లేక పస్తున్నా స్వతంత్రజీవనమే వుత్తమం.

వ్యవసాయ రంగానికి నేడిస్తున్న ప్రాధాన్యత ను గత పద్దెనిమిదేళ్లలో మన ప్రభుత్వాలు క్రియారూపంలో యిచ్చివుంటే ఈనాడు అమెరికా యివ్వదేమోననే భయం వుండేదికాదు; ఇంకొకరు సహాయం చేయరనే భీతి కలిగేదికాదు; మనం పుష్టిగాతిని, లేనివారికి సంతోషంగా యింత పెట్టగలిగినస్థితిలో వుండగలిగేవారము. ఇవ్వదైనా న్యాయం పోషకత్వానికి అవసరపర్యాలు దీసుకుంటే, ఆశయసాధనకు అట్టే కాలం పట్టదు. ఆహారసమస్య తీరుతుంది; దేశగౌరవం దక్కుతుంది.

వ్యవసాయ రంగానికి సంబంధించి అనేక సమస్యలున్నాయి. అధికోత్పత్తికి చేయవలసిన పని ఎంతోవుంది. ఎక్కువ పండించడం కేవలం రైతుచేతిలోలేదు; అంతకంటే ఎక్కువ ప్రభుత్వంచేతిలో వుంది. కృషి విషయంలో రైతు వెనుకపడడంలేదు; కష్టం చేయడంలో ఒళ్లు దాచుకోవడంలేదు. పూర్వంకంటే ఎన్నోరెట్లు అధికోత్పత్తికై రైతు శ్రమిస్తున్నాడు, ఆరాటపడుతున్నాడు. నీరు, విత్తనాలు,ఎరువులు, తెగుళ్లు, మార్కెటు, సాంకేతిక సలహా-యివన్నీ రైతును ఎదుర్కొంటున్న, పీడిస్తున్న సమస్యలు. భూసమస్యలు, జీవనవ్యయాభివృద్ధి, వ్యవసాయ ఖర్చుల పెరుగుదల, పన్నుల పెంపకం మున్నగునవికూడా రైతుకు ఎదురవుతున్న సమస్యలు. ఈ అన్ని విషయాల్లో రైతుకు సహాయం జరగాలె. వ్యవసాయమంటే బరువు భారంగా కాకుండా, ఆకర్షణీయమైన, లాభదాయకమైన, గౌరవప్రదమైన వృత్తిగా మార్పు చెందాలె. ఈ అన్నివిషయాల్లో రైతుకు ప్రభుత్వంచేసే సహాయంమీద, యిచ్చే ప్రోత్సాహంమీద అధికోత్పత్తి ఆధారపడి వుంటుంది. రైతు అవసరాలను ప్రభుత్వం తీర్చగలిగితే, దేశం అవసరాలను రైతు తీర్చగలుగుతాడు.

ప్రభుత్వం తనవంతు చేయలేకున్నదని, రైతు తన కర్తవ్యాన్ని నెరవేర్చకుండా కూర్చోకూడదు. రసాయనిక ఎరువు దొరకకుంటే, మామూలు ఎరువులతో ఎక్కువ పండించుటకు ప్రయత్నించాలె. వ్యవసాయశాఖ విత్తనాలివ్వకుంటే, యిప్పటివలెనే రైతు తన మార్గాన్ని తాను అనుసరించాలె. తెగుళ్లనివారణకు ప్రభుత్వం పూనుకోకపోతే రైతే అందుకు కృషిచేయాలె. భూసారపరిజ్ఞానశాలలను ప్రభుత్వం పెంచకుంటే, రైతు తన పాత పద్ధతులను తాను అనుసరించాలె. తనకు గిట్టుబాటైన ధరను ప్రభుత్వం యిప్పించకుంటే, ముట్టినదానితో రైతు తృప్తి పడాలె. తన ధర్మాన్ని తాను లోటు లేకుండా నిర్వర్తించి, పండినధాన్యాన్ని దాచుకోకుండా, దేశానికిచ్చి సాంప్రదాయికమైన తన స్వార్థరాహిత్యాన్ని చాటుకోవాలె. తను, తన కుటుంబం విషయం ధ్యానంలో లేకుండా దేశాన్ని దృష్టిలో వుంచుకొని ఆత్మాహుతికి సిద్ధపడే సైనికునివలె, రైతూ స్వార్థత్యాగి కావాలె. అదే నేడు నాయకులందరూ యిచ్చే సందేశం; దేశం యిచ్చేపిలుపు దేశస్వాతంత్ర్యం భద్రమైననాడు, దేశస్థితి బాగుపడిననాడు, రైతు భవిష్యత్తు వదిలపడకుండాపోదు.

—

కుతూహలం విశేషాలు

గత 23 తేది పేకువనుండి అమల్లోకి వచ్చిన కాల్పుల విరమణను పాకిస్తాన్ అక్షరతః, భావతః పాటించడంలేదని అర్థమవుతున్నది. పాకిస్తాన్ వుల్లంఘనలు, కవ్వింపు చర్యలు తగ్గేసూచనలేవీ కానరావడంలేదు. ఈ 20 రోజుల్లో పాకిస్తాన్ యుద్ధవిరమణ వొప్పందాన్ని జంగలో త్రొక్కి వివిధ రంగాల్లో దాదాపు 251 సార్లు యుద్ధవిరమణను వుల్లంఘించింది, సంఘర్షణను విస్తరింప జేయాలని చూస్తూనే వుంది. మన అధీనంలోవున్న కొన్నిప్రాంతాలపై దొంగదాటుగా దాడులు చేసి స్వాధీన పర్చుకోవాలని ప్రయత్నిస్తూనే వుంది జమ్మూ - కాశ్మీర్ రంగాల్లో యీ దొంగదాటు దాడులలో 15 మంది పాక్ దుండగులను యీ వారంలో మనవారు హతమార్చక తప్పలేదు. మరోఐదుగురును ఖైదీలుగా పట్టుకోకతప్పలేదు. అఖ్నూర్ సంఘర్షణలో 35 మంది పాకిస్తానీలు మరణించారు. చాలప్రాంతాల్లో కాల్పుల విరమణజరిపిన యిరువర్గాల సైనికులు కొన్ని వందల గజాల దూరంలోనే వుంటున్నారు. కొందరు అంతర్జాతీయ సైనిక పరిశీలకులు భావిస్తున్నట్లుగా - పూర్వం సూయజ్ కాల్పుల విరమణ వాస్తవంగా అమలు జరపడానికి 123 రోజులు పట్టిందిగదా, ఇక యిప్పుడు యిక్కడమాత్రం కనీసం అన్నిరోజులైనా పట్టకపోతుందా అని అంటున్నారు. ఎవరెన్ని చెప్తున్నా యీ యుద్ధ విరమణ వొప్పందాన్ని భారతదేశం మనసా, వాచా అమలు జరుపుతుంటే, దానికి సర్వవిధాలా విఘ్నాలు కల్పిస్తున్నది పాకిస్తానే అని గుర్తించి వ్యవహరిస్తేచాలు.

* * *

పాకిస్తాన్‌లో ముసలం బయలుదేరినట్లే వున్నది. అయూబ్‌ఖాన్ ప్రభుత్వంపై తూర్పుపాకిస్తాన్‌లో విముఖత రోజురోజుకు ప్రబలమవుతూ వొక తూర్పు పాకిస్తాన్ విప్లవ పరిషత్తు వంటిది అవతరించినట్లే వుంది. భారతదేశంతో తగాదా పెట్టుకోవద్దని, పశ్చిమ పాకిస్తాన్‌తో విడిపోయి తూర్పుపాకిస్తాన్ స్వతంత్రంగా వ్యవహరించాలని అయూబ్‌ను హెచ్చరిస్తూ బెంగాలీ భాషలో రహస్య కరపత్రాలను విరివిగా పంచిపెడ్తూ, యీ విప్లవ పరిషత్తు అధ్వర్యంలో వొక రహస్య రేడియోకూడా అవతరించి యీ వార్తలను ప్రసారం చేస్తున్నట్లు తెలుస్తున్నది. పాకిస్తాన్ కేంద్ర ప్రభుత్వం అనాగరికమైన మత, కుల తత్వాన్ని రెచ్చగొడ్తూ తూర్పుపాకిస్తాన్‌ను సర్వవిధాలా దోచుకొంటున్నదనీ, 7½ కోట్ల జనాభాకలిగిన తూర్పుపాకిస్తాన్ ఆదాయాన్ని 3 కోట్ల జనాభా కలిగిన పశ్చిమ పాకిస్తాన్‌కు దోచిపెడుతున్నదనీ, దేశాన్ని తాకట్టుపెట్టి తెచ్చిన విదేశ సాయమంతా పశ్చిమ పాకిస్తాన్‌లోనే ఖర్చుపెడ్తున్నదని యీ విప్లవసమితి ఆరోపణలను చేస్తున్నదట. చిటగాంగ్ కొండల్లో ఎక్కడో యీ విప్లవసమితి కార్యాలయం పనిచేస్తున్నట్లు వూహించబడుతున్నది. ఈఅయూబ్ ఖాన్ వ్యతిరేకోద్యమానికి చెందిన కార్యకర్తలను దాదాపు వెయ్యిమందికిపైగా నిర్బంధంలో వుంచగా యీ వుద్యమ నాయకులుమాత్రం అండర్ గ్రౌండ్‌లో రహస్యంగా తమ కార్యకలాపాలను సాగిస్తున్నారట.

* * *

పాకిస్తాన్ బయటపడిపోతున్నది. దానితోపాటు పాశ్చాత్యరాజ్యాల కుటిలనీతి మరింత స్పష్టంగా వెల్లడికాకపోదు. ఇటీవలి యుద్ధంలో తాను కోల్పోయిన 18 శాటర్ జెట్ విమానాలు, 60-70 పాటన్ ట్యాంకులు, మరికొన్ని శతఘ్నులకుబదులు కొత్తవాటినీ, ఇంకా మరికొన్ని ట్యాంకు విడిభాగాలను యివ్వవలసిందిగా పాకిస్తాన్ అమెరికాను అభ్యర్థించిందట. ఒకప్రక్క యీ యుద్ధంలో తనకుకల్గిన నష్టాలు పెద్దవేమీకావని ప్రచారం చేయడం; మరోప్రక్క తమ మిలటరీ విభాగాలను అమెరికన్ సైనిక నిపుణులు తనిఖీ చేసేందుకు అధికారంవున్నా వారిని కనీసం చూడనిచ్చేందుకుకూడా పాకిస్తాన్ వొప్పుకోకుండా నిషేధించడం; మరోప్రక్క పోయిన ఆయుధయంత్రాలకోసం అమెరికాకు యీ అభ్యర్థనలు చేయడం ఆశ్చర్యంగానేవుంది. 1954 లో జరిగిన అమెరికా పాకిస్తాన్ సైనిక సహాయ వొడంబడిక ననుసరించి ఆయుధ సామాగ్రి విషయంలో కల్గిన నష్టాలను అమెరికా భర్తీ చేయాలనే షరత్తు నాధారం చేసుకొని పాకిస్తాన్ యీ అభ్యర్థన చేసిందట.

అమెరికాలో ఇందుకు సంబంధించిన వాతావరణంకూడా విచిత్రంగానే వున్నట్లున్నది. అమెరికా ప్రధాన సైనిక కార్యాలయమైన "పెంటగన్" వారు పాకిస్తాన్ పట్ల సుముఖతను ప్రదర్శిస్తున్నారనీ, అయితే అధ్యక్ష భవనం వారుకానీ, విదేశాంగ శాఖవారుకానీ యీ విషయంలో అంత త్వరపడడంలేదనీ విషయజ్ఞులంటున్నారు. ఈ సమయంలో పాక్ కోరిన సహాయాన్ని సమకూర్చకపోతే పాకిస్తాన్ మీద యిప్పుడు తమకున్న పలుకుబడి క్రమంగా తగ్గిపోయి చైనాలాంటి రాజ్యాలకు దాన్ని మరింత చేరువచేయడమే అవుతుందనీ; కనుక చైనానుండి పాక్‌ను విడదీసేందుకైనా అమెరికా దానికి మిలటరీ సాయాన్ని పునరుద్ధరించవల్సి వుంటుందనీ, వొకవేళ యీ పరిస్థితులలో అమెరికా

—తరువాయి 12 వ పేజీలో

కారుకావాలంటే 13 ఏళ్లు కాచుకో!

ఫియట్ కారు కావాలంటే ఇప్పుడు ఆర్డరు బుక్ చేసుకొంటే 1978 లో అంటే 13 సంవత్సరాల అనంతరం డెలివరీ తీసుకోడానికి వీలవుతుందట! ఎంబాసిడర్ కారు కావాలంటే 5 ఏళ్లు కాచుకొని కూర్చోవాలట. స్టాండర్ హెరాల్డ్ కావాలంటే 8 నెల్లపాటు కాచుకోవాలట! ఇంత దీర్ఘకాలంపాటు కాచుకోవల్సిరావడంవల్ల కార్లబుకింగులు బాగా తగ్గిపోయాయట. ఇంత కాలం కాచుకొంటేమాత్రం యేం? కారు డెలివరీ తీసుకొన్నమీదట వెంటనే అమ్ముకొంటే 90 శాతం లాభం ముట్తుందట- అందువల్ల ఇదోలాభసాటి వ్యాపారమై కూర్చుందిప్పుడు!





ఇండో-పాక్ యుద్ధంలో శౌర్య పరాక్రమాలను ప్రదర్శించి శత్రువును హడలగొట్టిన భారత వైమానిక దళాధిపతులను రాష్ట్రపతి మహావీరచక్ర, వీరచక్ర బిరుదులతో సత్కరించారు. పై చిత్రంలో పై వరుస ఎడమనుండి కుడికి:- వింగ్ కమాండరు డబ్ల్యు. ఎం. గుడ్‌మ్యాన్, వింగ్ కమాండర్ పి. పి. సింగ్ (ఇరువురికీ మహావీరచక్ర), స్క్వాడ్రన్ లీడర్ ఎం. ఎస్. జతార్, స్క్వాడ్రన్ లీడరు ఎస్. హండా, ఫ్లైట్ లెఫ్టినెంట్ త్రిలోచనసింగ్ (ముగ్గురూ వీరచక్ర); క్రిందివరుస ఎడమనుండి కుడికి ఫ్లైట్ లెఫ్టినెంట్ డి. ఎన్. రథోర్, ఫ్లైట్ లెఫ్టినెంట్ వి. బి. కుక్, ఫ్లాగ్ ఆఫీసర్ ఎస్. వి. మామ్‌గెయిన్, ఫ్లాగ్ ఆఫీసర్ వి. ఆర్. గాంధి, ఫ్లాగ్ ఆఫీసర్ వి. కె. నెబ్ (వీరు ఐదుగురికి వీరచక్ర యివ్వబడింది.)


పెద్దలంతా కలసి మన విదేశాంగ విధానాన్ని దిద్దడం అవసరం

పాతపాటలు పనికిరావు- కొత్తబాటలు వెతకండి!

ఈ ప్రపంచ బిప్పుడేదారికి వచ్చిందో గమనించారా? పోప్, అమెరికా అధ్యక్షుడు కలిసి శాంతి వచనం పల్కడం- అవచనానికి రష్యా హర్షాతిరేకాన్ని వెలిబుచ్చడం.

ఇంకా వినండి. హంగరీ తనకూ ఆస్ట్రియాకు మధ్యవున్న 'ఇనుపతెర' ను తొలగించడానికి పూనుకున్నది.

రుమేనియాలో మన రాష్ట్రపతికి యిచ్చిన సన్మాన, సత్కార సభలలో చైనా



సౌహార్దయాత్రలో సత్ఫలితాలు సాధిస్తున్న భారత రాష్ట్రపతి డాక్టర్ రాధాకృష్ణన్

ప్రతినిధులుండిరి. ఇండియా-చైనా కలహంలో తాను ప్రవేశించి సామరస్యయత్నం చేయగలనని రుమేనియా లీలగా సూచించినది.

శాంతికి బంగారు, ప్రథమ శ్రేణికి చెందిన బంగారు, ప్రపంచంలోనూ ఆగ్నేయాసియాలోనూ ఎవరయ్యా అంటే చైనా అని అమెరికా విదేశాంగమంత్రి ఘోషించాడు. ఈ చైనాధోరణి దమ్మా,

కమ్యూనిస్టేతర సీమలకు ప్రమాదకరమని ఆయన అన్నాడు.

కాశ్మీర్ భారత దేశపు అంతరంగిక సమస్యయని తన అభిప్రాయమని జెకోస్లావాకియా (ఎర్రటి సీమ) మన రాష్ట్రపతికి తెలియజేసింది.

అమెరికా విదేశాలకు సాయంజేసే పథకాన్ని చట్టరూపంలో ఆమోదించినది. ఐతే అమెరికా తాత్కాలికంగా ఆపినసాయాన్ని మళ్ళీ ఇవ్వాలంటే మనకూ-పాక్‌సీమకూ ఒక రాజకీయ పరిష్కారం కావాలంటారు. ఇందుకు కాశ్మీర్ మంత్రి మీర్‌కాసిమ్, కేంద్రమంత్రి ఛాగ్లా చక్కని సమాధానమిచ్చారు. కాసిమ్: "కాశ్మీర్ ఇండియా సమాఖ్యలో భాగం. దానిని మేము తొలగిపోనివ్వము. రాజకీయ సమస్య పాక్ పరాక్రమణ ఒక్కటే." ఛాగ్లా: "ఇంకొకతరం వృద్ధికి వస్తేగాని పాకిస్తాన్‌తో సామరస్యానికి మార్గంలేదు. అప్పుడు దాని తత్వం మారుతుంది. రాజీ కుదురుతుంది. ఎప్పటికైనా మనకు పాక్ ప్రజలతో పేచీలేదు. వేష-భాషా వ్యవహారాదులందు వారూ, ఇండియాలోని వారు ఏకజాతికి చెందినవారే."

బ్రిటిష్ ప్రధానమంత్రి స్థాయిలోని వాడు పాక్‌యుద్ధంలో ఇండియా గిరిదాటిందని ఆరోపించడం అర్థంకావడంలేదని గట్టిగా ఛాగ్లా నొక్కిచెప్పినాడు.

కాశ్మీర్ పాక్‌వశమైతే, లద్దాక్‌లో నుంచి చైనా దూసుకుని వస్తుంది. పాక్-చైనాలు తోడుదొంగలుగదా! అందువలన, భారతదేశానికీ, ఆగ్నేయాసియాకూ ప్రాణం వంటిది కాశ్మీర్. ఈ సంగతులన్నీ కూడా ఛాగ్లా స్పష్టీకరించారు. చైనా ఈసారి గడబిడచేస్తే లద్దాక్‌ద్వారానే చేస్తుందని, సిక్కిం-భూటాన్ ప్రాంతాలలో అల్లరి మన

సేనను కొంత అక్కడ వుండేట్లు చేయడానికేనని ఇప్పుడు పరిశీలకులంటున్నారు.

తన అండ వుండినప్పటికీ, అమెరికన్ల టాంకులుండినప్పటికీ పాక్‌పక్షం విఫలమై పోయినందుకు చైనా చింతిస్తున్నదట.

లోకసంచారి

జరిగింది. సుకర్ణుడు భద్రంగానే వున్నాడు గాని ఇండొనీషియా భద్రంగా లేదు. కమ్యూనిస్టులతో పోరు వద్దని కమ్యూనిస్టు విరోధవర్గానికి విజ్ఞప్తి చేశాడు సుకర్ణుడు. కాని, అతడి మాట వినేదెవరు? ఈయనకు భార్యలు మెండు. అట్లే రాజకీయంగా యిద్దరు భార్యలను మోయలేనా అనుకున్నాడు. సేన, కమ్యూనిస్టుపార్టీ ఇద్దరు భార్యలు. కాని ఈ భార్యలు కలహించి, అఘాయిత్యానికి దిగినారు. సేన

దాక ప్రత్యేక రేడియో కేంద్రం తువక్షానికి లభ్యమైవున్నది. రక్షణమంత్రి తువక్షానికి నాయకుడు.

అదిత్యుడు, రక్షణమంత్రీ - ఇద్దరూ సుకర్ణాయకు రక్షకులే! అవక్షం అల్లరి, విద్రోహం చేసింది గనక మేము దూకినాము-అని ఉభయులు ప్రకటిస్తారు.

సుకర్ణుని రాజ్యమక్కరలేదనే వాక్యం ఎక్కడా, యింతగందరగోళంలోనూ, విని

మనపక్షంగా మలేషియా ప్రతినిధి ఐరాసలో పల్కినందుకని, పాకిస్తాన్ మలేషియాతో దౌత్యసంబంధాలను తెంచుకున్నది. తుంకుఅబ్దుల్ రహమాన్‌రాయ్ 'ఇంతటి పైత్యమా?' అని పల్కి, నవ్వుకున్నాడు.

ఇండొనీషియా-పాకిస్తాన్-చైనా కలయిక లోకంలో నవ్వులపాలైనది.

ఇండొనీషియాలో, మేమన్నంతవసి

లోని కొందరు కమ్యూనిస్టులకు అనుకూలురు. సంఘర్షణలో కమ్యూనిస్టు పార్టీ తిరుగుబాటు నెదిరించిన అగ్రుల సేనాపతులు, ప్రముఖులు, హతమారిపోవడంతో రౌద్రం పెరిగింది.


మరణించిన దమూవతుం తవాల ఊరేగింపులో ఆవేశాలు పెరిగినవి. ఆదిత్యుణ్ణి పట్టి చంపమన్నారు. కమ్యూనిస్టు పార్టీని ధ్వంసం చేయమన్నారు. ఇప్ప

పించలేదు.

ఇండొనీషియా గందరగోళం వలన ప్రపంచ రాజకీయాలలో రాగల పరిణామాలను శ్రద్ధతో గమనించవలసియున్నది.

మార్షల్ టిటోతో మన రాష్ట్రపతిని సత్కరించి, మన పక్షంగా పల్కినందుకు సంతోషం. ఆయన వాక్యాలు: "...ఇండియా ఆత్మరక్షణకై తన జాతీయ ప్రదేశ

—కొరవ 12 వ పేజీలో


మనమందరం భారతీయులం...
ఇతరులెవ్వరూ మననను విభజించేందుకు అవకాశమివ్వబోము

రాష్ట్ర పారిశ్రామికాభివృద్ధి

కొత్త మార్పులు : కొత్త యుబ్బందులు

(మా హైదరాబాదు విలేఖరి)

ఎట్టకేలకు ఆంధ్రప్రదేశ్ పరిశ్రమల శాఖ మేలుకొన్నది. పెద్దపెట్టున పునర్ వ్యవస్థీకరణ కార్యక్రమం ప్రారంభమైంది పరిశ్రమలశాఖ డైరెక్టరు కార్యాలయంలో ఒక జాయింట్ డైరెక్టరు అధ్వర్యంలో ఒక సాంకేతిక సేవా విభాగం, మరొక పారసంబంధాల విభాగం నేర్పాటు చేస్తున్నారు.

కొత్తగా పెట్టుబడులుపెట్టే దిన్నుంచి, పెద్దవి పరిశ్రమలు స్థాపించ దలచుకున్న వారికి సాంకేతిక నిపుణుల సహాయం, సలహా సంప్రతింపులు ఇవ్వడం, యంత్ర సామగ్రిని ఖరీదు చేయడానికి, వరవడి సౌకర్యాలు, ముడిపదార్థాలు లభ్యమయ్యే ప్రదేశాలు, తయారైన వస్తువులకు కల మార్కెటు వగైరాల గురించి సమాచార మందజేయడం ఈకొత్త విభాగాల బాధ్యత.

ఈ పునర్ వ్యవస్థీకరణకు సంబంధించిన ప్రభుత్వ నిర్ణయాలను అర్థిక, పరిశ్రమశాఖల మంత్రి డాక్టర్ ఎం. చెన్నారెడ్డిగారు గాంధీజయంతినాడు విలేకరులంతో మాట్లాడుతూ వెల్లడించారు.

మరికొన్ని వివరాలనుకూడా అయన తెలిపారు. శకమునందు, పారిశ్రామికాభివృద్ధికి తోడ్పడుతున్న వివిధ సంస్థల బాధ్యతలను, విధులను యింకా స్పష్టంగా వివరిస్తామని, దీనితో అన్ని సంస్థలు అన్ని రకాలైన సహాయాలూచేస్తూ వుండేవిధులు, ఒకొక్కటి ఒకొక్కరకమైన బాధ్యతను పరిపూర్ణంగా నిర్వహించడం మందిదని ప్రభుత్వం భావిస్తున్నదని మంత్రిగారు చెప్పారు. ఇకముందు కొత్త కంపెనీలు అమ్మకానికి విడుదలచేసే షేర్లు అండర్ రైటింగ్ విధానం, రాష్ట్ర ఆర్థిక సహాయక సంస్థ (స్టేట్ ఫైనాన్షియల్ కార్పొరేషన్) మాత్రమే చేస్తుందనీ, దానిద్వారానే వరిశ్రమలకు రిజర్వ్‌బ్యాంకు, ఇండస్ట్రియల్ డెవలప్‌మెంట్ బ్యాంకుచేసే ఆర్థికసహాయం కూడాలభించజేస్తారన్నారు. చిన్నవరిశ్రమల డెవలప్‌మెంట్ కార్పొరేషన్ యిక ముందు బిణాలు యివ్వడం మొదలైన కార్యక్రమాలుకాక, సాంకేతికమైన శిక్షణ ఇవ్వడంలాంటి యితర సౌకర్యాలను చిన్న పారిశ్రామిక వేత్తలకు కలుగజేస్తూ వుంటుందన్నారు.

ఈ మూడ్రం నంచలనం పరిశ్రమల శాఖలో కలగడం ముదావహమే. పరిశ్రమలు పెంపొందాలంటే అందుకు తగిన వాతావరణం ఎంతైనా అవసరం. అందులో పరిశ్రమల్లో పెట్టుబళ్లు పెట్టడంకాని, దాటిని నిర్వహించడంకాని అలవాటులేని ప్రజల్లో, ఇలాంటి భావాన్ని అలవాటును పెంపొం



కాట్రగడ్డ పారిశ్రామిక రంగంలో క్రొత్తమార్పులు తెస్తున్న మంత్రి డాక్టరు చెన్నా రెడ్డి

దించడానికి ప్రత్యేకమైన ప్రయత్నం అవసరం.

పంజాబ్ రాష్ట్రం సంపన్నమవడానికి, అక్కడ వ్యవసాయంతోపాటు పరిశ్రమలు కూడా ఏవో కొన్ని కేంద్రాల్లోనోకాక, గ్రామాల్లోకూడా, రాష్ట్రమంతా విస్తరిందడానికి కారణం, అక్కడ కేంద్రప్రభుత్వం దాని, ప్రైవేటు పెట్టుబడిదార్లు కాని పెద్ద పెద్ద యంత్రాగారాలను స్థాపించడంకాదు, చిన్న, మధ్యరకమైన పరిశ్రమలను స్థానికులు ప్రభుత్వపు ఉదారమైన ఆర్థిక సాంకేతిక సహాయంతో స్థాపించుకొనడమేనని మన ప్రభుత్వానికి బాగాతెలుసు. కాంగ్రెసు అధ్యక్షుడుగా సీలం సంజీవరెడ్డిగారు పంజాబురాష్ట్రంలో పర్యటించినప్పుడు ఈ విషయాన్ని గమనించారు. తరువాత ముఖ్యమంత్రిగా మన రాష్ట్రంలో బాధ్యతను స్వీకరించినప్పుడు ఈ భావాన్నిబాగా ప్రచారంకూడా చేశారు. గత పది సంవత్సరాల్లో మన పొరుగు రాష్ట్రమైన మద్రాసు కూడా పారిశ్రామికంగా ముందంజవేసి పంజాబు, మహారాష్ట్ర తరువాత పారిశ్రామికరణలో తన స్థానాన్ని పొందడంలోని రహస్యంకూడా ఇదే.

ఈ విషయమంతా తెలిసినప్పటికీ, మనం ఇంకా ఆరంభదశలోనే వుండడానికి బాధ్యత ప్రధానంగా ప్రభుత్వానిదేనని వేరే చెప్పనక్కరలేదు. ప్రభుత్వపు ఆర్థిక సహాయమంటే అలావుంది, స్వంత పెట్టుబడితో ఒక పరిశ్రమను స్థాపించుకోదల చినవారికి ఎన్నెన్నో అటంకాలు, అంతరాయాలు, నిరుత్సాహజనకమైన అనుభవాలు కలుగుతూ వుంటాయి. ప్రతివ్యక్తి మంత్రిగారిదాకా వెళ్ళి కనుయిబ్బందులను చెప్పుకోలేడు. నత్తనడక పారిశ్రామికాభివృద్ధిని కాంక్షించేటట్లయితే ఈ పరిస్థితి వెంటనే మారాలి. ఇందుకు మంత్రి చెన్నారెడ్డిగారు పూనుకొనడం సంతోషించదగినది.

మనరాష్ట్రంలో ముఖ్యంగా వ్యవసాయికంగా అభివృద్ధిచెందిన జిల్లాల్లో చిన్న పరిశ్రమల్లో పెట్టుబళ్లు పెట్టగల పెద్ద రైతులు పలువురు వున్నారు. వారికి పరిశ్రమల్లో తగిన అనక్తిని కలిగింది, ప్రోత్సాహాన్ని యిచ్చి, రాష్ట్ర పారిశ్రామికాభివృద్ధికి కృషిచేయవలసిన అవసరముంది.

ఇవన్నీ మన రాష్ట్ర పారిశ్రామికాభివృద్ధికి శుభసూచకమని ఒకవేపు తలుపోస్తూంటే, ఈ అభివృద్ధిని అరికట్టే పరిస్థితి మరోవైపు పీరుడుతున్నట్టుగా వుంది.

దేశంలో ద్రవ్యోల్బణ స్థితిని చక్కబరచేటందుకు ఈ సంవత్సరం, క్రితం సంవత్సరంకూడా కేంద్రప్రభుత్వం కొన్ని నిర్ణయాలు తీసుకున్నది. విదేశనుంచి, షెడ్యూల్డు బ్యాంకు అడ్వాన్సులపైన రిజర్వ్‌బ్యాంకు కొన్ని నిర్బంధాలను, వరిమితులను విధించింది. ఈ "క్రెడిట్ ఫ్రీజ్" విధానం మంచి చెడులను పరిశీలించడం ఇక్కడ ఉద్దేశ్యంకాదు. కాని ఈ విధానవరిణామమేమిటంటే, కొత్తపరిశ్రమలకు లేక పాతపరిశ్రమల విస్తరణకే వుద్దేశించిన కొత్తషేర్లలో సాధారణంగా పెట్టుబళ్లుపెట్టే సంస్థలు బ్యాంకులతోసహా, ఇప్పుడెవరూ అవనికి ముందుకురావడంలేదు. ఇది దేశమంతటా ప్రైవేటురంగం అనుభవిస్తున్న ఇబ్బంది. ప్రైవేటు పారిశ్రామికవేత్తలు పెట్టుబడిదార్లు, తన విధానాలు మార్చుకునేట్టుగా ప్రభుత్వంపై వత్తిడి తెచ్చేటందుకు వీలున్న నహాయ నిరాకరణ కావచ్చును. ఏమైనప్పటికీ, పారిశ్రామికాభివృద్ధి ప్రాంగణంలోనున్న ఆంధ్రప్రదేశ్ లాంటి రాష్ట్రానికి యీ పరిస్థితి నిరాశాజనకంగా వరిణమిస్తున్నది.

ఈ సంవత్సరమంతారూడా, మన రాష్ట్రంలో కొత్తనూలుమిల్లులకు లైసెన్సు పొందిన వారెవరికీకూడా షేర్లు ఇష్యూచేసే ధైర్యం లేకుండావుంది. కేంద్ర లేక రాష్ట్ర ఇండస్ట్రియల్ ఫైనాన్షియల్ కార్పొరేషన్లు ముందుకువస్తేగాని వీరి లైసెన్సులకు కార్యరూపం లభించదు. సాధారణంగా కొత్త కంపెనీలు షేర్లు ఇష్యూ చేసినప్పుడు పేరుపొందిన బ్యాంకింగ్ సంస్థలు, ఫైనాన్షియల్ సంస్థలు షేర్లను "అండర్ రైట్" చేస్తాయి. అంటే ఈ షేర్లను మరెవరు ఖరీదు చేయకపోయినట్టయితే, ఈ సంస్థలే వాటిని ఖరీదుచేస్తామని గ్యారంటీ చేస్తాయన్నమాట. ఏవరో పేరుపూరులేనివారు ఇష్యూచేసినప్పుడుతప్ప కొత్తరంగం పెనీ షేర్లకు ఆదరణ దాదాపు సంతృప్తికరంగానే మార్కెట్‌లో లభిస్తూ వుంటుందికూడా,

—కొరవ 8 వ పేజీలో



తమవాడు మంత్రి అయినాడంటే తమ జీవితాలకు వెలుగువచ్చినంత అనే సూక్తికి నంకేతప్రాయంగాశేమూ యీ వృత్తవం? కంచుకూరు తాలూకా పొన్నలూరు గ్రామపీధుల్లో విద్యుత్ జ్వలనోత్సవంగా మున్సిపల్ మంత్రి శ్రీ వెంకురామానాయుడుగార్ని పూరేగింపుగా నన్మానించిన దృశ్యం.

నెల్లూరులో 'స్వంతయిల్లు కట్టుకో'

మొన్న మా మిత్రుని యింటికివెళ్ళాను (మిత్రుని యిల్లంటే సొంతయిల్లు కాదు లెండి, బాడుగిల్లే) వాళ్ల అమ్మ అంటున్నది–"ఏందిరా నాయనా, ఎన్నాళ్ళిట్లా ఇల్లాలేక, ఇల్లాలూలేక....."అని అడుగుతూ వుండింది. విషయంతెల్సిన వాణ్ణి గనుక, ఇన్సూరెన్సు ఏజంటునుగాక పోయినా వెంటనే అన్నాను–ఇల్లాలునంగతేమోగాని, ఇల్లుకట్టుకోవాలంటే యిప్పుడు వెంటనే మనకో నమపాయం వుంది, ఇన్సూరెన్సువారి ఇళ్ళస్కీము మన నెల్లూరుకుకూడా వర్తింపజేశారు, Own Your Home Scheme, అంటే నీ సొంత యిల్లు కట్టుకో అనే పథకాన్ని యీ నెల 1 తేదినుంది నెల్లూర్లోకూడా ప్రవేశ పెట్టారు. నీలాంటి మధ్యతరగతి ఆదాయ మున్నవాడికి అదెంతో అనుకూలంరా, ఇల్లుగట్టి మీఅమ్మ కోరిక తీర్చరా" అన్నాను. మామిత్రుడు తన నమాజధోరణిలో అన్నాడు:

ఇల్లు ఇల్లనియేవు
ఇల్లు నాదనియేవు
నీయిల్లు యెక్కడేచిలకా—అని కన్యాశుల్కం నాటకంలో దానరిపాట తెల్సు కదా, మనకెందుకురా యిల్లు, వాకిలీ! పైన ఆకాశం, కింద భూమి వుంటే చాలు. అదే మన దేశం, ఏకవ్యక్తిందవున్నా, దాన్నే స్వగృహంగానటాభావించుకొంటాం. 'వసుధైవ కుటుంబకమ్' అన్నారుగదా పెద్దలు." అని యిట్లా తన మామూలు విశ్వజనీనమైన వైరాగ్య వేదాంత ధోరణిలో తన సొంతయింటి ప్రతిపాదనను త్రోసేసాడు.

కాని అందరూ యిట్లాంటి పూరవంపుడు విశ్వజనీనులుకారు, అందరిలోనూ యిట్లా వైరాగ్యం, నిస్సంగత్వం వుండదు. గుహలేగృహాలుగావుంటున్న ఆదిమమానవుల నంగతేమోగాని, నాగరికత నేర్చుకొన్న దశనుండీ మనిషన్నతర్వాత తనకో స్వంతయిల్లూ, గిల్లూ వుండాలని కోరుకుంటూనేవున్నాడు. 'Your house is your larger body' అన్నాడు అరబ్ కవి ఖలీల్ జిబ్రాన్. (నీఇల్లు నీవిస్తృత శరీరం వంటిది.) మా మిత్రులొకరు అమధ్యయిల్లు కట్టుకొంటుంటే మా కవిమిత్రులు సంజీవదేవ్ దీన్ని వదనగేయం వ్రాసి వంపారు—

బం. గో. రె.

"గృహంలేకపోతే శరీరానికి
నివానంవిధీ?
శరీరంలేకపోతే మనసుకు
వానంవిధీ?
కనుక గృహంలేకపోతే మనసు
నివసించదు.
మంచిగృహంలో మంచిశరీరం
మంచిశరీరంలో మంచిమనసు.
మంచిమనసుంటేనే మంచిమానవుడు
మంచిమానవుడుంటేనే
జీవకోటికి శ్రేయం, ప్రేయం.
కనుక మంచిగృహం
లోకకళ్యాణానికి నిజమైనగృహం.
మంచిగృహం అంటే వేలుఖర్చుచేసి
కట్టించికాదు
మంచిగృహంఅంటే మంచినాలి
వచ్చేది, వెలుతురునిచ్చేది.
మంచిగృహంఅంటే స్థలం తక్కువైనా
విశాలంగావున్నట్లు అగుపించే
నిర్మాణ కౌశలంగలది.
మంచిగృహంఅంటే చెడ్డమనుషులు
అగృహంలోవుంటే వాళ్ళు
మంచి అయిపోవాలి.
గృహంలేని 'మంది' మనగలదుకాని,

—కొరవ 8-వ పేజీలో

విడవలూరుగ్రామ పంచాయతీ
టెండరు నోటీసు

విడవలూరుగ్రామ పంచాయతీకి ఈ క్రింద చూపబడిన పనులకు సీలు వేయబడిన టెండర్లు యీ క్రింద నంతకము చేసినవారిచే 20-10-65 తేది సాయంత్రము 4 గంటలకు తీసికొనబడును. అదేరోజు సాయంత్రము 4-30 గంటలకు హాజరైన టెండరుదార్ల సమక్షములో లేక వారిచే అనుమతిపొందిన వారి సమక్షములో తెరువబడును. ఇతర విషయములు ఆఫీసు పనిచేయుకాలములో తెలుసుకొనవచ్చును.

పనిపేరు	ఎస్టిమేటు మొత్తము	చెల్లించవలసిన డిపాజిట్టు
1. విడవలూరు పంచాయతీ పరియాలోని బోడురాజు బావిపద్ద రీసైనింగువాలు కట్టుటకు	రూ. 800-00	రూ. 40-00
2. విడవలూరు గ్రామమునకు సంబంధించిన బోరింగులవద్ద ప్లాట్‌ఫారములు కట్టుటకు వాటికి సంబంధించిన కాల్వలు కట్టుటకు	రూ. 1900-00	రూ. 95-00
3. విడవలూరు గ్రామములో ప్రైవేట్ కాల్వల రిపేర్లకు కాల్వలపైన మూతలుండలు వేయుటకు	రూ. 600-00	రూ. 30-00

డిపాజిట్టు చెల్లించని టెండర్లు తీసికొనబడవు. ఇతర విషయములు ఆఫీసు పనిచేయు కాలములో తెలుసుకొనవచ్చును.

—యస్. లక్ష్మిరెడ్డి,
ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు.

సైనిక కుటుంబాల సంక్షేమ నిధికి

నెల్లూరులో వస్తు విక్రయశాల

సైనిక కుటుంబ సంక్షేమనిధికై నెల్లూరు లేడీస్‌క్లబ్ (నువర్ణనమ్మ మహిళామండలి) వస్తు విక్రయశాలలు అక్టోబరు 16, 17, 18 తేదులలో రోజూసాయంకాలం 5 గంటలనుండి నెల్లూరు కో-ఆపరేటివ్ బ్యాంక్ మేడపైన జరుపుదురు. ఈవిచిత్ర కార్యమునకు మీరందరూవచ్చిచేయూతనొసంగప్రార్థన.

మెడికల్ చెకప్ సెంటర్, క్యాంటీన్, స్కిల్‌గేమ్స్, లక్కీడిప్, చేతివనుల వస్తుప్రదర్శన విక్రయశాలలు మొదలైనవివుంటాయి.

స్త్రీలకు ప్రత్యేకదినం ఆదివారం—సా॥ 3—5 గం. మధ్య

రేట్లు: పెద్దలకు 0-25 పై. పిల్లలకు 0-12 పై.

(Space donated)



'ఎక్కువధర-తక్కువతూకం'

—ఎరువుల కొనుగోలులో రైతుల అనుభవం

★ సూళ్లూరుపేటలోమరొక 4లారీలుపట్టుబడ్డాయి : ఎరువులు వుప్పుగామార్పు!

★ వ్యవసాయ విస్తరణాధికారి సాహసం- సమితి అధ్యక్షుని పిర్యాదు

ఎరువుల వ్యవహారం

"ఎక్కువ ధర - తక్కువ తూకం" రసాయనికపు ఎరువులకు సంబంధించి జరుగుతున్న వ్యవహారమిదీ అని 20 రోజులక్రితం మాకొక వార్త అందింది. నలుగురి సంతకాలతోవున్న ఆలేఖపోస్టులో వచ్చింది కాబట్టి,ఆ సంతకాలు ఆపేర్లుగల వారివి అవునోకాదో తెలియదు కాబట్టి, అసలు ఆ విషయం యథార్థమవునో కాదో ధృవపరచుకోవలసి వుండినది కాబట్టి అప్పట్లో దానిని ప్రకటించలేకపోయాము. వారు ఆరోపణచేసింది జిల్లా మార్కెటింగు సొసైటీమీద. ఆ ఆరోపణలనుగూర్చి తదధికారులను అడగండే వాటిని నమ్మడంకాని, వాటిని ప్రకటించడంకాని భావ్యంకాదు. అందువల్ల ఆ విషయం వదిలేసి, మాకు స్వయంగా ఒక రైతుచెప్పిన విషయం విని పిస్తాము.

అమ్మోనియం సల్ఫేట్ బస్తాలరీదు రూ 37-60 లు. ఇది ప్రభుత్వ నిర్ణయధర. కాని, ఈ మారు రూరల్ బ్యాంకివారు రూ 39-60 లు తీసుకుంటున్నారట. అంటే కంట్రోలు ధరకంటే రెండురూపాయ లెక్కువ వసూలుచేస్తున్నారన్నమాట ఎక్కువ తీసుకుంటే తీసుకున్నారు, తీసుకున్న మొత్తానికి పూర్తిగా బిల్లు యిస్తారా అంటే అదీలేదు; డబ్బేమో రూ 39-60 తీసుకుంటారు, బిల్లుమాత్రం రూ 37-60 కి యిస్తారు! అదేమంటే ఆరెండు రూపాయలు ఖర్చుల కొప్త అంటారట. వియ్యం వర్త కులుకూడా యిదేపని జేస్తారు. బిల్లు మొత్తానికి, అసలు తీసుకునే మొత్తానికి సంబంధ ముండదు. లాభార్జనోద్దేశ్యంతో వ్యాపారం జేసే ప్రయివేటు వ్యాపారస్తుడు; ప్రజల నుద్ధరించడానికి నెలకొల్పబడిన సహకార సంస్థ ఒకటే అయినపుడు, ప్రజలు వ్యాపారస్తుణ్ణికాకుండా, సహకార సంస్థను అభిమానించవలసిన అవసరం ఏముంటుంది? నిజంగా అవసరమై ఖర్చులకుగా తీసుకోదలచుకుంటే, దానిని బిల్లులోనే చేర్చడం బాగుంటుంది. అట్లా చేర్చడానికి వీలులేకుంటే, వేరే రసీదైనా యివ్వడం వుచితంగా వుంటుంది. అదీలేకుండా, యిదీ లేకుండా డబ్బుమాత్రం తీసుకోడం తప్పు కాదా? అది అపోహలకు దారితీయదా?

> **పూలమాలలవేలంలో రూ. 9533-16 లు!**
>
> మంత్రులకువేసే పూలమాలల ఖర్చు దండుగ కాదని రుజువైంది-మొన్న మంత్రి శ్రీ చెంచురామానాయుడుగారు అనుసరించిన విధానంచూస్తే!
>
> గతపర్యాయం వారు జిల్లాలో 66 గ్రామాలు సంచరించారు-రోజుకు 10 పూళ్లచొప్పున. ఆయా గ్రామాలలోవేసిన పూలమాలలను వేలంవేయగా మొత్తం రూ. 9533-16 లు వచ్చింది. ఇదంతా రక్షణ నిధికి చేరింది. ఇదికాక రొక్కంగా కూడా ఎంతోవచ్చింది ఒకగ్రామంలో ఒకరు ఒక వుంగరంకూడా యిచ్చారు.
>
> నాయుడుగారి పర్యటన ఈ విధంగా సార్థకమైంది.

పోనీ, ఖర్చులయినా వదిమైళ్ళదూరానికి బస్తాకు రెండురూపాయలా?

అన్యాయమైన విషయం ఇంకొకటుంది. బస్తాకు రెండు రూపాయలు ఎక్కువ తీసుకునే ఈ బ్యాంకువాళ్లు, తూకమైనా సక్రమంగా యిస్తారాఅంటే, అదీలేదట. నూరు కిలోలు వుండవలసిన బస్తా 90, 92 కిలోలకంటే ఎక్కువలేదట. అదేమని అడిగితే అమెరికా వగైరా చోట్లనుండి వచ్చేఎరువు యిది, ఎత్తడంలో దించడంలో కారిపోయి వుంటుంది అంటారట. బస్తా సల్ఫేటుకు ధర రెండు రూపాయలు ఎక్కువివ్వాలె. సరుకు 10 కిలోలు తక్కువ తీసుకోవాలె. అంటే కంట్రోలు ధరకంటే బస్తామీద 6 రూపాయలు అదనమన్నమాట. ఈ అన్యాయాన్నిగూర్చి సెక్రటరీ మొదలు, ప్రెసిడెంటు వరకు అందరి దగ్గరకూపోయి అడిగితే; మేము ఎంతోమేలు, వరిగొండ సొసైటీవాళ్లు యింకా ఎక్కువకు అమ్ముతున్నారంటారట. ఇదేనా సహకారసంస్థల వల్ల రైతులకు జరుగవలసిన న్యాయం, సహాయం? ఇదేనా సహకారసంస్థ అధిపతులు చెప్పవలసిన జవాబు?


ప్రయివేటు వ్యాపారులవలె, సహకార సంస్థలూ ఈ లోపాయికారీ వ్యవహారాలకు తావివ్వడం మంచిదికాదనిమాత్రం మనవి జేస్తున్నాము. —మా. వి.

సూళ్లూరుపేట వార్తలు

గత 9 తేది పట్టుకొని వదలిపెట్టిన 14 లారీల ఎరువులగొడవ అట్లనేవుండగా ఈ 5 తేది రాత్రి బీమవరపుపాళెం చెక్ పోస్టులో మరొక 4 లారీల ఎరువు పట్టుబడి, రాత్రికిరాత్రి కనుకట్టుగా లారీలలోని ఎరువు అదృశ్యమై, వాటిస్థానంలో ఉప్పు బస్తాలు వెలసిన విచిత్ర సంఘటన తెలియ వచ్చింది.

5 తేదిరాత్రి 10 గంటలప్పుడు మద్రాసునుండి సల్ఫేటు బస్తాలతో వస్తుండిన ఎ.పి.జె. 6057, 7290, 1138; ఎ.పి.బి. 3564 లారీలను హైదరాబాదు సి. ఐ. డి.

—తొరవ 10 వ పేజీలో



దేశరక్షణలో పూలమాలల పాత్ర

ఇప్పుడు దేశంలో-ముఖ్యంగా నెల్లూర్లో జరుగుతున్న సభలంటే నాకు వళ్లుమంట, నిజంచెప్పొద్దూ. ఎందువల్లనంటారా-విచక్షణలేకుండా ప్రతి పూరకదంపుడు సభకూ స్థానిక రాజకీయనాయకుల్ని పిలవడమూ, వాళ్ళు మనల్నిగాబట్టి పిల్చారుగదాఅని భారాలంగా పూరదంపుడు వుపన్యాలు చేయడం, వారుగాబట్టి వుపన్యాసాలు చేస్తున్నారుగదాఅని వాటిల్ని వింటూ,సహించి, భరించి కూర్చోవడం- యీ పద్ధతిన సభలు, సమావేశాలు స్వారస్యంలేకుండా జరిగిపోతున్నాయి. ఈ స్వారస్యంలేని సభల్లో పూలమాలల్నికూడా 'వేస్టు'చేయడం నాలాటివాడికి బాధాకరంగా వుంటుంది. ఈ సభల్ని యేర్పాటుచేసే కార్యకర్తలు విచక్షణలేకుండా నాయకుల మెడలలో అదేపనిగా పూలమాలలు వేయడం, అవి తమ మెడను తాకీతాకకముందే వాళ్ళు ఆ పూలమాలల్ని తీసేసి బల్లలమీద గుట్టలుగా పారేయడం, వొక "ఫార్సు"గా జరిగిపోతున్నది, ఇదొక సంప్రదాయమై కూర్చొన్నది.

నాలాటివాడు యీదోద్యం చూసి తల బోస్తూవుంటాడు-పాపం వాళ్ళెంతో అభిమానంతో వేసిన పూలమాలల్ని కొంచెంసేపు తమమెడలకు తగిలించుకొంటే ఏం పోతుంది, కసినం వాసనైనాచూడకుండానే పారేస్తుంటారేమిటి, రానురాను యీనాయకులజాతిలో కోసినా యేకోశానా బొత్తిగా సౌందర్య, సౌజన్య, సున్నితదృష్టి అనేది కనపడ్డంలేదే- అని వాపోతూ వుంటాను. "ఏజాతిలోఅయితే సౌందర్యతృష్ణ నిద్రాణమైపోతుందో ఆజాతి రాజకీయాల్లోగాని, ఆర్థిక, సాంఘిక, సాంస్కృతికాల్లోగాని ప్రగతి గాంచలేదు" అని వొక రచయిత వాక్యం జ్ఞాపకంవచ్చి నన్ను చీకాకు పరుస్తుంటుంది!

ఈ పూలమాలలకు సంబంధించి నెల్లూర్లో యింకోతాత్పర్యంకూడావుంది. అప్పుడప్పుడూ మంత్రిపుంగవులు వచ్చినపుడు మనసింహపురి పూలమాలలు పనికిరావని చెప్పి మద్రాసునుండి యేనుగుతొండాలంతటి పూలమాలల్ని తెచ్చి వేస్టుచేస్తుంటారు. మంత్రులైతే యేనుగుతొండాలంతటి మాలలు, మామూలు స్థానిక నాయకులైతే చిన్నచిన్న యేనుగగున్న తొండాలంతటి చిన్నమాలలూ 'వేస్టు'చేస్తుంటారు, విచక్షణ చూపిస్తుంటారు.

మూడువారాలక్రితం మీరు గమనించారో లేదోకాని శంకర్స్ వీక్లీ పత్రికలో వొకతెలుగు Flowers without fragrance (వాసనలేని పూలు) అనే వ్యాసంలో ఇట్లా వాపోయాడు.— "In a country like ours where politics is a national pastime, there is bound to be, if not today some time hence, a serious shortage of flowers. what with the hectic pace of 'ministerialisation' and the

—తొరవ 8 వ పేజీలో

దేశరక్షణ- అపూర్వప్రజాచైతన్యం

యుద్ధం ఆగిపోయినా, ప్రజాచైతన్యం ఏమాత్రం సడలలేదు సరికదా, రోజు రోజుకు యినుమడిస్తున్నదా అనిపిస్తుంది. పుడుతారక్తిగా తనకున్న దానిని దేశానికి సమర్పించుటకు సామాన్యపౌరుడు తనకు తానుగా ముందుకు వస్తున్నాడు; ఏ రూపంలోనైనా తాను, తనసేవ దేశరక్షణకు వుపయోగపడడం మహద్భాగ్యంగా భావిస్తున్నాడు; శత్రునిరోధంలో శౌర్య పరాక్రమాలు ప్రదర్శించి అమరవీరులైన భారతవీరులను తలచుకొని పులకాంకితుడవుతున్నాడు; వారికి జోహారులర్పిస్తున్నాడు; తనవంతు కర్తవ్యతా నిర్వహణకు సర్వదా సిద్ధంగా వున్నాడు. దేశభక్తిలో పార్టీవర్గ భేదాలు కనుపించడంలేదు; కుల మత ప్రసక్తి కలికానికికూడా కానరావడం లేదు; యావద్భారతజాతి ఒక వ్యక్తిగా, ఒక గొంతుగా నిల్చింది. దేశచరిత్రలో అపూర్వమైన తరుణమిది; గర్వకారణమైన పరిస్థితియిది. ప్రజలలో ద్యోతకమవుతున్న ఈ అకుంఠితదీక్ష చూచినప్పుడు, దేశ రక్షణలో అచంచల విశ్వాసం కలుగుతున్నది; అనిర్వచనీయమైన వుత్సాహోద్వేగాలు పరవళ్లు త్రొక్కుతున్నవి.

సామాన్య ప్రజాదీక్షకు, వుత్సాహానికి ప్రతిబింబమైన ఈ వార్తావళిని చదవండి-

అమెరికన్ ఆస్పత్రిసిబ్బంది

నెల్లూరులోని ఎ. బి. ఎం. హాస్పిటల్ సిబ్బంది సమావేశమై స్వాతంత్ర్య పరిరక్షణకు ప్రతినబూనారు. ఒకరోజు వేతనాన్ని రక్షణనిధికి సమర్పించుటకు; రక్తదానానికి సంసిద్ధంగా వుండుటకు; సైనికుల సహాయార్థం బ్యాండేజీలు, వున్నిగుడ్డలను తయారుజేసి పంపుటకు; వైద్యశాలయందలి ప్రతిఒక్కరూ ప్రథమచికిత్సలో నేర్పునుపొంది సేవచేయుటకు తయారుగా వుండుటకు తీర్మానాలు గావింపబడినవి.

పాలిటెక్నిక్ విద్యార్థులు

నెల్లూరు పాలిటెక్నిక్ సిబ్బంది, విద్యార్థులు దేశరక్షణనిధికి వెయ్యిరూపాయలు సమర్పించుటకు నిర్ణయించుకున్నారు.

చిన్న బస్ యజమాని ఆదర్శం

మాజీ యుద్ధవీరుడు; ఒక్క బస్ స్వంతదారైన గూడూరువాసి శ్రీ కొమ్మన రాఘవయ్య తన బస్ ఒక్కరోజు వచ్చిన రూ 193 లను (ఖర్చులనుకూడా మినహాయించుకోకుండా) రక్షణనిధికిగా ముఖ్యమంత్రికి పంపారు. ప్రభుత్వపిలుపు రాగానే తిరుగా యుద్ధరంగానికురకాలన్న శ్రీ రాఘవయ్య వుద్రేకం చూచినపుడు, లేవలేని వాడిలోకూడా సమరోత్సాహం చిందులు త్రొక్కుతుంది.

ఆదర్శమహిళ కాంతమ్మ

గూడూరు పాలిటెక్నిక్, సిరామిక్ ఇన్‌స్టిట్యూట్ విద్యార్థులు దేశరక్షణనిధికై హుండీలెత్తుకొని ఇంటింటికి తిరుగుతూ, తన యింటికిరాగా, ఎలాంటి ఆలోచన లేకుండా తన చేతిలోని పన్నెండురాళ్ళ విలువైన బంగారువుంగరాన్ని హుండీలో

—తొరవ 11వ పేజీలో



దేశరక్షణకు వెంకటగిరి సంస్థాన ఆయుధాలు

వెంకటగిరి కుమారరాజా శ్రీ వెలుగోటి వెంకటశేష వరదరాజ గోపాలకృష్ణయాచేంద్రగారు తమ సంస్థానానికి చెందిన 17 అయుధాలను దేశరక్షణకు బహూకరించారు. ముఖ్యమంత్రి పక్షంగా కలెక్టరుగారు వాటిని నెల్లూరులో స్వీకరించారు. ఈ ఆయుధాలలో గట్టిగా పనిచేసే అర్థ శతాబ్దంనాటి తుపాకులుకూడా వున్నవి.

కుమారరాజాగారు హైదరాబాదుకు పోయి ఈ ఆయుధాల రసీదుతోబాటు, రూ 1116 లను రక్షణనిధికి ముఖ్యమంత్రికి అందజేసివచ్చారు.

> **అల్లూరుగ్రామ పంచాయతీ**
> **టెండరు నోటీసు**
>
> అల్లూరుగ్రామ పంచాయతీలో ఈ క్రింద తెలిపిన పనులు చేయుటకు 20-10-65 తేది బుధవారము ఉ. 10 గంటలవరకు సీలువేసిన టెండర్లు, ఎగ్జిక్యూటివ్ ఆఫీసరువారిచేగాని లేక వారి అనుమతిపొందినవారిచేగాని, తీసుకొనబడి అదేరోజు ఉ. 10-30 గంటలకు హాజరైన టెండరుదారుల యెదుట తెరువబడును. ప్రతిపనికి వేరువేరుగా టెండరును, సరియైన డిపాజిట్టు కట్టిన రసీదుతోటి దాఖలుచేయవలయును.

వ. నెం.	పని వివరము	ఎస్టిమేటు మొత్తము	డిపాజిట్టు
1.	పాత బస్టాండునుండి పోస్టాఫీసువరకు బ్లాక్ టాపింగ్‌చేయుట	రూ. 2000	100
2.	పాతబస్టాండునుండి శ్రీ అకుంటు కొండయ్య అరుగువరకు బ్లాక్ టాపింగ్‌చేయుట	రూ. 2800	140
3.	R. I. రోడ్డునుండి శ్రీ వీకిరెడ్డి ఆదిరెడ్డి మిల్లువరకు బ్లాక్ టాపింగ్ చేయుట	రూ. 5000	250
4.	దశరా దేవాలయంనుండి ఆంజనేయ దేవాలయంవరకు గ్రావెలుపని	రూ. 1000	50
5.	అల్లూరుపేటలోని పాపాలవారి వీధికి రోడ్డువేయుట	రూ. 650	35

> మిగిలిన వివరములు ఆఫీసు పనిచేయుకాలములో తెలిసికొనవచ్చును.
>
> —జె. జయగోపాల్,
> ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు.

కావలెను

ఆర్. కె. హైస్కూలు, చాకలకొండ (వయా) వింజమూరు, నెల్లూరుజిల్లా.

తక్షణమే ఉద్యోగములో చేరగల ఒక తెల్గు బి. ఇడి. కావలయును. ట్రైనింగు కాని గ్రాడ్యుయేట్సుకూడా దరఖాస్తు చేయ వచ్చును.

—కరస్పాండెంటు.

కావలెను

ఫ్యాన్సీ & జనరల్‌హాల్‌లో ఎస్. ఎస్. ఎల్. సి. చదివిన లేడీ సేల్సు మేనేజర్ కావలయును. వివరములకు:

ఐ. రమణయ్య,
16/73 హోటల్ ఆంధ్ర,
ఇత్తిలోట అగ్రహారం,
(రమణ విలాస్ ఎదురునందు) నెల్లూరు.

ఆస్తిమీద ప్రకటన

ఇందువల్ల యావన్మందికి తెలియజేయడ మేమనగా నా భర్తగారను రావిళ్ళ పెంచలయ్య ఐదుగురు మైనరు బిడ్డలను, భార్యను కలిగియున్నారు. సదరు నా భర్త దుర్వ్యసనములకులోనై మమ్ములను హింసించుచు ఆస్తిని అన్యాక్రాంతముచేయ దలచినట్లు తెలియుచున్నది. మా కున్న యావదాస్తి పిత్రార్జితము. కాన సదరు ఆస్తిని నా భర్త చేయు యేలాంటి అన్యాక్రాంతము చెల్లనేరదు. సదరు ఆస్తిని నా భర్తవల్ల యెవరైన పొందినట్లయితే, అది చెల్లకుండుటయేగాక నాకున్ను, నా మైనర్లకున్ను కలుగునష్టమునకు బాధ్యులగుదు రని తెలియజేయడమైనది.

—రావిళ్ళ యామక్క పురఫ్ నడిపమ్మ

పోతేగుంట, రాపూరు తాలూకా.

దేవస్థానము పనులకు టెండర్లు

నెల్లూరుజిల్లా సూళ్ళూరుపేట తాలూకా మన్నారుపోలూరు గ్రామంలో వేంచేసియుండు శ్రీ అలఘుమల్లారి కృష్ణస్వామి వారి దేవస్థానము ఆర్పక క్వార్టర్సు రు. 5800 లకు ఎస్టిమేట్లు వేయబడి రు. 4980 లకు శాంక్షను కాబడియున్నది. సదరు పనులకు సీల్డువేసిన టెండర్లు కోరబడుచున్నవి. టెండరుడిపాజిట్టు రు 250. సదరు డిపాజిట్టు చెల్లించి రశీదు టెండరు ఫారముతో జతపరచి సీల్డు టెండరుతో 31-10-65 తేది లోపల దేవస్థానము ఆఫీసులో దాఖలు చేయవలెను. డిపాజిట్టు లేని టెండర్లు స్వీకరింపబడవు. సీల్డు టెండర్లు, నెల్లూరు దేవస్థానముల అసిస్టెంటు కమీషనరుగారి సమక్షమున విప్పబడును. వివరములకు దేవస్థానము ఆఫీసులో తెలుసుకొనవచ్చును.

—మాకాని పెంచలయ్య,
ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు, సూళ్లూరుపేట.

కావలి డి॥ ము॥ కోర్టులో

I. A. 14 of 65 O. S. 86 of 64

గండవరం శ్రీ వుదయకళేశ్వర వేణుగోపాల లక్ష్మీనరసింహస్వామివారి దేవస్థానం ఎగ్జిక్యూటివ్ ఆఫీసరుగారు—వాది.
2 గోతం శీతారామిరెడ్డి —ప్రతివాది

ఈ నెంబరు వాది దాఖలుచేసిన పయిసల్ డిక్రీ పిటిషనుమీద 2-వ ప్రతివాదికి నోటీసు సబ్‌స్టిట్యూట్ వు సర్వీసుద్వారా జారి అగుటకుగాను 21-10-65 తేదికి వాయిదా వేసియున్నది. ఆరోజుకు ప్రతివాదిగిగల ఆక్షేపణలును హైకోర్టుకు పగలు 11 గంటలకు హాజరయి తెలుపుకోనియెడల 2-వ ప్రతివాది పరోక్షమున తీర్మానం కాబడునని యిందుమూలన ప్రచురపరచడమైనది.

—కెండలి కృష్ణమూర్తి అడ్వొకేటు.

కారు డ్రయివరు కావలెను

కారుతోలుటకు అనుభవముగల డ్రయివరు కావలెను. ఉచితముగా యింటివసతి, వంటకు కట్టెలు, కొద్దిగాపాలు, మజ్జిగ యివ్వబడును. డ్రయివింగు అనుభవము తోటి, కోరబడిన జీతము యీ క్రింద అడ్రసుకు తెలుపవలసింది. వివరములకు:-

—నెల్లూరు వెంకటరెడ్డి,
మద్దూరుపల్లె, (వయా) రాపూరు.

WANTED

A technical supervisor with buildings experience, to our major buildings at Chittor. Salary according to qualifications and experience.

Apply:-
V. Ranga Reddy & Co.
2/89 Laxmi Nagar Colony
CHITTOOR (A P.)

నెల్లూరు డి॥ ము॥ కోర్టులో

E P 129 of 64 O. S. 96 of 61

(2) చంద్రశాస్వామిదాను —వాది.
— డిక్రీహోల్డరు.
గంగా రమణయ్య —ప్రతివాది జె. డి.

వేలం ప్రకటన:- ఈ నెంబరున ప్రతివాది తాలూకు బి షెడ్యూలు దాఖలా ఆస్తిని యీ కోర్టులో 25-10-65 తేదిన యేలం జరుగబడును.

బి. షెడ్యూలు:-నెల్లూరు టవున్ జేమ్సు గార్డన్‌లో నెం 15 రు వార్డు డోరు నెం 144 రు గల మిద్దెయిల్లు, ఖాళీస్థలము వగైరాలు షుమారు 19½ అంకణములు మిద్దెయున్ను 4¾ అంకణములు మిద్దె వరండాయున్నూ మంగులూరు పెంకుతో కట్టిన పెంకుటిల్లు 3 అంకణములున్నూ, తింకురేకుల వరండా 1½ అంకణములున్నూ యిండ్లకు అమర్చిన తలుపులు, ద్వారబంధనములు, ఎలక్ట్రిక్ దీపములున్నూ ఖాళీస్థలమున్నూ యిందులో బావిన్ని ఖాళీస్థలం 32½ అంకణములున్నూ, పెంకుటిల్లు షుమారు 1 అంకణమున్నూ.

సర్కారుపాట రూ. 30000 లు.

—పి. శేషాచలం, వాది అడ్వొకేటు.

చిత్తూరు జిల్లాజడ్జి ఎస్టేటు అబాలిషన్ ట్రిబ్యునల్

O. P. No. 120 / 65

కె. రంగయ్యశెట్టి, మరియొకరు —మనుపుదార్లు

పై మనుపుదార్లు పుత్తూరుతాలూకాలో నుండు అన్నూర్ కాస్‌బాగాయత్ గ్రామమునకు కట్టియుండు ఫైనల్ కాంపెన్జేషన్‌గాను రావలసిన రూ. 5916-20 పైనలకు మనుపు దాఖలుచేసివున్నారు, సదరు మనుపు 27-10-65 తేది ఉదయం 11 గంటలకు వాయిదావేసియున్నది. ఆక్షేపణ ఉన్నవారు సదరు వాయిదారోజు పై ట్రిబ్యునలకు తెలుపుకొనవలయును.

— కె రామనాథయ్య,
మనుపుదారు అడ్వకేటు.

నెల్లూరు డి॥ ము॥ కోర్టులో

S. C. No. 484 of 1963

E. P. No. 26 of 1965

కె. రంగనాథంశెట్టి —ట్రాన్సుఫరువాది.
కె రామలింగంశెట్టి, గుమ్మిడిపూడి, చెంగల్‌పట్టు జిల్లా —ప్రతివాది.

ఈ నెంబరు డిక్రీని యీ ట్రాన్సుఫరువాది ట్రాన్సుఫరుచేసుకొని అంగీకరించవలసినదిగా యీ నెంబరున దరఖాస్తు దాఖలుచేసియున్నాడు. నోటీసు నిమిత్తం 28-10-65 తేదికి వున్నదిగాన సదరు తేది పగలు 10 గంటలకు హాజరై ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేనియెడల పరోక్షమున తీర్మానించబడును.

—పి. వి. రమణారెడ్డి,
ట్రాన్సుఫరువాది అడ్వకేటు.

నెల్లూరు ముచ్చట్లు

విమర్శకుడు

రాక పోకలు

మంత్రి శ్రీ పి. సి. సుబ్బారెడ్డిగారు 14 తేది వుదయం హైదరాబాదులో బయలుదేరి శ్రీశైలం చేరుతారు; 15 తేది వుదయం శ్రీశైలంలో బయలుదేరి ఒంగోలువస్తారు, ఆ సాయంకాలం కొండపి సమితిభవనాలకు ప్రవేశోత్సవం జరుపుతారు; 16 తేది కందుకూరుతాలూకాలో పర్యటిస్తారు, రాత్రి విజయవాడ చేరుతారు; 17 తేది కృష్ణజిల్లాలో వుంటారు; 18, 19, 20 తేదులలో పశ్చిమగోదావరి పర్యటన; 21 తేది సాయంకాలం హైదరాబాదు చేరుకుంటారు.

• • •

మంత్రి శ్రీ నలమోతు చెంచురామానాయుడుగారు 11 తేది స్వగ్రామమైన చింతలపాళెం చేరి; 13, 14 తేదులలో కొండపిసమితిలో పర్యటించారు; 15 తేది కొండపిసమితి భవన ప్రవేశోత్సవసభకు అధ్యక్షత వహిస్తున్నారు; 15 తేది కొండపిసమితి గెస్ట్‌హౌస్‌కు శంకుస్థాపన చేస్తారు, నేతివారిపాళెం-కామేపల్లి కమ్యూనిటీహాల్సుకు ప్రారంభోత్సవంజరుపుతారు; 16 తేది మధ్యాహ్నం నుండి 17 తేది మధ్యాహ్నంవరకు కొండపిసమితిలో పర్యటిస్తారు; 17 తేది సాయంకాలం పొదిలి బహిరంగసభ, రాత్రి మకాం; 18 తేది తాళ్లూరుసమితిలోని రాజంపల్లి, పెదవుల్లగల్లు, ముండ్లమూరు (మధ్యాహ్నం భోజనము విశ్రాంతి), శంకరాపురం, ఈదర, రాత్రి చండలూరు బహిరంగసభ; 19 తేది తర్లుపాడుసమితిలోని దొనకొండ, కలుజలపాడు, తర్లుబాడు, తాడివారిపల్లె, గొట్టిగట్టు, రాత్రి పొదిలి మకాం; 20, 21 తేదులలో పొదిలి నియోజకవర్గంలో సంచారం; 21 రాత్రి కనిగిరి బహిరంగసభ; 22 తేది కనిగిరితాలూకా సంచారం.

జిల్లా ఉత్పత్తిదార్ల సదస్సు

జిల్లా కిసాన్ కాంగ్రెస్ అడ్‌హక్ కమిటీ అధ్వర్యాన ఈనెల 17, 18 తేదులలో టవున్‌హాలులో నెల్లూరుజిల్లా వ్యవసాయోత్పత్తిదార్ల సదస్సు జరుగుతుంది. 18 తేది సాయంకాలం బహిరంగసభకూడా వుంటుంది. ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ పెద్దిరెడ్డి తిమ్మారెడ్డి, రాష్ట్రకిసాన్ కాంగ్రెస్ కన్వీనరు శ్రీ బేగిరెడ్డి బాలిరెడ్డి గారలు పాల్గొంటారు.

ప్రతిజిల్లాలో ఇలాంటి సదస్సులు జరిపి వుత్పత్తి సమస్యలను, రైతుసమస్యలను, రైతు కష్టనిష్ఠురాలను, సాధకబాధకాలను నిర్మొగమోటంగా, నిష్కర్షగా, నిండుగా ప్రభుత్వానికి వినిపిస్తున్నారు శ్రీ పెద్దిరెడ్డి తిమ్మారెడ్డి. నోరు, బొరవలేని రైతాంగం పక్షంగా గట్టిగా నిలబడి వాదిస్తున్నారు. నెల్లూరుజిల్లా రైతాంగాన్ని ఎదుర్కొనే సమస్యలు అనేకంవున్నవి. రైతులు, రైతు శ్రేయోభిలాషులు ఎక్కువ సంఖ్యలో ఈ సదస్సులో పాల్గొని రైతాంగానికంతా సంబంధించినవి, జిల్లాకు ప్రత్యేకంగావున్న సమస్యలనుచర్చించడంప్రయోజనకరంగా, లాభదాయకంగా వుంటుంది. ఈ సదస్సుకు ప్రత్యేకాహ్వానాలేమీలేవు. అందువల్ల ఏ రైతైనా స్వేచ్ఛగావచ్చి పాల్గొనవచ్చు; పాల్గొనడం అవసరంకూడా. అవసరమైనపుడు నిద్రపోవడం, తర్వాత నిస్సహాయులమని ఆరాటపడడం రైతుల స్వభావం. ఇప్పుడూ ఆ విధంగా చేయవద్దని మనవి.

కిసాన్ కాంగ్రెస్ కమిటీ

జిల్లా కిసాన్ కాంగ్రెస్ వ్యవస్థీకరణకు శ్రీ ఆనం సంజీవరెడ్డి, శ్రీ బి. సి. కొండయ్య, శ్రీ వేమారెడ్డి వెంకురెడ్డి (కన్వీనరు) గారలతో ఒక తాత్కాలిక కమిటీని నియమించారు—రాష్ట్ర కన్వీనరు శ్రీ బేగిరెడ్డి బాలిరెడ్డి.

నెల్లూరులో శ్రీ ఆనం వెంకటరెడ్డిగారి అధ్యక్షతన ఈవరకే ఒకరైతు కాంగ్రెస్ వున్నది. ఇప్పుడు ప్రదేశ్ కాంగ్రెస్‌కు అనుబంధమైన కిసాన్ కాంగ్రెస్‌శాఖ ఏర్పాటైంది. క్రమంగా ఇవిరెండూ ఒకటైపోవడం మంచిది. ఇంకో చిన్నసూచన: వేమారెడ్డి వెంకురెడ్డిగారు రైతు; వారు కిసాన్ కాంగ్రెస్ కన్వీనరుగా వుంటే వుండవచ్చు. రాజకీయాలలో ముక్కువరకు మునిగి తేలే కొండయ్య, సంజీవరెడ్డిగారలను ఇందులోకూడాచేర్చి వారిని నామపెట్టకుండా, వీరిస్థానాలలో నిత్యరాజకీయాలకు దూరంగావుండే కాంగ్రెస్ అభిమానులైన రైతుపెద్దలను నియమించడం బాగుంటుందేమో ఆలోచించండి.

అవును, నిజమే!

ఉత్తర దక్షిణ ధృవాలైన వెన్నెలకంటి రాఘవయ్య-ఆనం సంజీవరెడ్డిగారలు సన్నిహితమైనారటనే, నిజమేనా అని ప్రశ్నిస్తున్నారు ఒకరు. వూరకే నిజం అంటే చాలదు, అక్షరాలా నిజం. కొత్తస్నేహం కదా, అందువల్ల ఇరువురూ ఈనెలరోజుల్లో పది పన్నెండుసార్లు పరస్పరం కలనుకున్నారట. కలనుకోవడమేకాదు; సాంఘిక సంక్షేమశాఖ డైరెక్టరు శ్రీ శాస్త్రి గారు నెల్లూరుకురాగా వారితోకలిసి రాఘవయ్య కాలనీలను సంజీవరెడ్డిగారు చూడడం, సంజీవరెడ్డిగారి కేంద్రాలను రాఘవయ్యగారు సందర్శించడంకూడాజరిగింది. అందుకేవీమో చిత్తలోకూడాచినుకు వర్లేదు!

రాజకీయాలలో స్నేహాలు కాని, ద్వేషాలుకాని శాశ్వతాలు కావు. స్నేహాలు శాశ్వతంగా వుండడం అభిలషణీయంకాని, ద్వేషాలు శాశ్వతం కాకూడదు. రాజకీయాలలో ఒకటి జరుగుతుందని, ఒకటి జరగదని చెప్పడానికి వీలులేదు. అందువల్ల రాఘవయ్య-సంజీవరెడ్డిగారల సఖ్యత కూడా అసహజ పరిణామమేమీకాదు. అయితే, ఇందులో లౌకికుడైన సంజీవరెడ్డి రాఘవయ్య దగ్గరకు పోవడంకంటే, రాఘవయ్య సంజీవరెడ్డి స్నేహాన్ని కోరడం విడ్డూరమనంకాని, విస్మయాన్ని కల్గించే విషయమే! వీరిరువురిని దగ్గరకు చేర్చినసంఘటన, సన్నివేశం, పరిస్థితులు ఏవో మనకు తెలియదు. ఇరువురూ ఘటికులు, గడుసరులు, సమర్థులు.

ఏది ఏమైనా వీరి స్నేహం కలకాలం కొనసాగాలనే కోరుదాం. అంతేకాదు, సంజీవరెడ్డిగారితో సర్దుబాటైన రాఘవయ్యగారు, వి.సి.వ గైరాలతోకూడా కలిసిపోతే పోవా! రాఘవయ్య – సంజీవరెడ్డిగారల సఖ్యతకారణరహితమైనదైతే, దానివిస్తరణ సహజ పరిణామంగా వుండాలి. వి. సి. వేరు, సంజీవరెడ్డి వేరుకాదుగదా!

• • •

సందర్భం వచ్చిందికాబట్టి ఇంకో చిన్న సఖ్యతవార్త వినిపిస్తాము:

వెంకటగిరిసమితి రాజకీయాలకు సంబంధించి జి. వ. చేర్మెన్ శ్రీ చంద్రశేఖరరెడ్డి సమితిఅధ్యక్షునికి వ్యతిరేకి; సంజీవరెడ్డి తటస్థుడుకింద లెక్క. అలాంటి అపోహ మాకు లేదనుకోండి! ఆ సమితికి సంబంధించి జిల్లా స్థాయిలో కొంత వ్యతిరేకత జరిగింది. ఇక్కడజరిగిన వ్యతిరేకతను ఆ సమితిరాజులు, హైదరాబాదులో అనుకూలంగా చేసుకోగలిగారట. మేము యిక్కడ చెప్పదలచుకొన్నది అదికాదు. విరోధులనుకున్న చేర్మెన్ చంద్రశేఖరరెడ్డి – ఆ సమితిరాజులు మొన్నిమధ్య వున్నట్టుండి ఒకరోజు ఒకచోట కలనుకొని తలపోసుకోడం జరిగిందట. ఆ తర్వాత పరిస్థితి మాకు తెలియదు. అయితే, ఆ సంధాన కర్తనుబట్టి, బహుశా ఈ సమ్మేళనం గూడూరు మునిసిపల్‌ఎన్నిక రాజకీయాల సందర్భంలో జరిగిందేమో ననిపించింది. మా వూహాపొరపాటంటే, ఒప్పుకోడానికి ఆక్షేపణలేదు.

చంద్రశేఖరరెడ్డి వివేకవంతుడు, కార్యచతురుడు. ఇతరులకోసంకూడా అవమానము భరించడానికి, విమర్శలకు గురికావడానికి సిద్ధపడే ఓర్పు, నేర్పు కల వుదారహృదయుడు. అందువల్లే అందరికీ ఒకదెబ్బయితే, వీరికి రెండువైపులా దెబ్బలు తగులుతుంటాయి. అధికారంలో వున్నపుడు, వుండాలనుకున్నపుడు యెవరికైనా తప్పదుగదా!

పెండ్లిండ్లు

గ్రంథాలయోద్యమము, వైద్యశాస్త్రము వగైరా విద్యావిషయాలతో సంబంధము, వాటిపట్లఆసక్తి కలిగి, తద్భిన్నమైనవ్యాపార రంగంలో మునిగిపోయిన మిత్రుడు, జిల్లా మార్కెటింగు సొసైటీ బిజినెస్ మేనేజరు శ్రీ కురుగంటి తిరుపతిరెడ్డి తన కుమారుడు చిరంజీవి విద్యానాథరెడ్డికి; బుచ్చంగుంట శ్రీ పులిం వెంకటసుబ్బారెడ్డి పుత్రిక సౌభాగ్యవతి రత్నమాలతో 6 తేది నెల్లూరులో వివాహం జరిపారు. తిరుపతిరెడ్డి అందరికీ మిత్రుడుకాబట్టి, వివాహానికి అందరూ వచ్చారు.

• • •

నెల్లూరులో పోస్టల్ సూపరింటెండెంటుగా పనిచేసి, ప్రస్తుతం సీనియర్ సూపరింటెండెంటుగా కడలూరులో వున్న సహృదయుడు శ్రీ వి. ఎం. రెడ్డిగారి కుమారుడు, గుంటూరు జనరల్ హాస్పిటల్‌లో మెడికల్ ఆఫీసరుగావున్న శ్రీ చంద్రశేఖరరెడ్డికి; మద్రాసు శ్రీ వి. శేషులురెడ్డి (రంగూన్ మెటల్ అండ్ రిపైరింగు కంపెనీ) పుత్రిక సౌభాగ్యవతి లలితకు 10 తేది మద్రాసు లాయడ్సు రోడ్‌లోని 'నవ్‌వబ్బ్'లో వివాహం వైభవంగా జరిగింది.

తూములూరు జయశంకరం అకాలమరణం

ఒంగోలు జిల్లామునిసిఫ్ మేజిస్ట్రేటుగా పనిచేస్తూ, అనారోగ్యంతో శెలవులో వుండిన శ్రీ తూములూరు జయశంకరం, చికిత్సనిమిత్తం ఐదురోజులక్రితం వేలూరు ఆస్పత్రికి తీసుకపోబడి, 13 తేది నెల్లూరుకు తిరిగివస్తూ దారిలో మరణించారు.

అనావృష్టి: జిల్లాలో దుర్భిక్ష పరిస్థితి

ఈనాటి వరకు జిల్లాలో వర్షం లేదు. మెట్టతాలూకాల పరిస్థితి దయనీయంగావుంది. కొన్నిచోట్ల పైరు పెట్టలేదు; పెట్టినవి ఎండిపోతున్నవి. నెల్లూరు ఆనకట్టకు సంబంధించి కాల్వల కింద భూములలో పైరు తెగుళ్ళవల్ల కొంత దెబ్బతింటే, నీళ్లు లేక కొంత ఎండిపోతున్నది. వారం రోజులలో మంచి వర్షాలు లేకుంటే అన్నిచోట్లపరిస్థితి దుర్భరంగా వుండబోతుందని, దుర్భిక్షం తప్పదని చెప్తున్నారు. జిల్లాలో వివిధ ప్రాంతాల పరిస్థితుల వివరం మరువారం.

—శేషం 7 వ పేజీలో

ఒంగోలు

* స్త్రీ ఆత్మహత్య
* మోటార్ సైకిల్ ప్రమాదం: ఇరువురి చావు
* అఖిలపక్ష సభ
* మునిసిఫ్‌కు వీడ్కోలు

గత 26 తేది రాత్రి గుంటి రమణమ్మ అను వృద్ధయువతి ఒంటిమీద కిరోసిన్ పోసుకొని నిప్పంటించుకొని ఆత్మహత్య చేసుకొన్నది. తనశీలాన్ని శంకించి ఎవరో ఒకవ్యక్తి తనను అవమానించాడని, అందువల్ల తాను ఆత్మాహుతి చేసుకున్నానని ఆమె మరణ వాఙ్మూలంలో చెప్పిందట.

, , ,

1 తేది సంతనూతలపాడు సమీపంలో మోటారు సైకిల్ మీదపోతూ ప్రమాదానికి గురియై గ్రంధి శ్రీనివాసులు (సంతనూతలపాడు), ముప్పా వెంకటసుబ్బయ్య (బొడ్డువారిపాలెం) అక్కడికక్కడే దుర్మరణం పాలయ్యారు.

, , ,

దేశరక్షణ నిధికి ఒంగోలు న్యాయవాద సంఘంవారు రూ 2200, డాక్టర్ల సంఘంవారు రూ3000, మునిసిపల్ హైస్కూలు రూ 250, టి. మల్లేశ్వరి అను స్కూల్ ఫైనల్ విద్యార్థిని రూ 35, శ్రీ పిడుపాటి వెంకటరాయశర్మ రూ 1000, స్టేట్ బ్యాంకు పనివారు రూ 200 యిచ్చారు.

3 తేది జి. ప. ఛేర్మెన్ శ్రీ మేడూరు నాగేశ్వరరావు అధ్యక్షతన అఖిలపక్ష సభ జరిగింది. శ్రీయుతులు వేములపల్లి శ్రీకృష్ణ, అక్కల కోటయ్య, వి. సి. కేశవరావు, డాక్టరు టి. వి. ఎల్. నారాయణ, వావిలాల గోపాలకృష్ణయ్య, జిల్లాకాంగ్రెస్ అధ్యక్షుడు రొండా నారపరెడ్డిగారలు దేశరక్షణనుగూర్చి ఉపన్యాసాలు గావించారు.

, , ,

నరసాపురం సబార్డినేటు జడ్జిగా ప్రమోషన్‌పొంది పోతుండిన ప్రిన్సిపల్ జిల్లా మునిసిఫ్ శ్రీ ఆర్. హెచ్. హీరామాన్ సింగుగారికి, బార్ అసోసియేషన్‌వారు గొప్ప వీడ్కోలు తేనీటివిందు చేసారు. శ్రీ ఎస్. వి. సుబ్బారావు అధ్యక్షత వహించిన సభలో శ్రీ దిల్లర భవానీశంకరరావు, శ్రీ కరవది వెంకటేశ్వర్లు, శ్రీ మైనంపాటి వెంకటేశ్వరరావు, శ్రీ చెరుకూరి వెంకటేశ్వర్లు గారలు శ్రీ సింగ్ అందరి గౌరవానికి పాత్రులైన న్యాయాధికారి అని ప్రశంసిస్తూ మాట్లాడారు.

—

గూడూరు వార్తలు

పోస్టాఫీసు కొత్త భవనం

ఎన్నన్నా గూడూరు పట్టణం మైకా వ్యాపార కేంద్రమైనందున ఇక్కడి పోస్టాఫీసుతో ప్రపంచంలోని అనేక దేశాల నుంచి హెచ్చుగా తంతి తపాలా సౌకర్యాల ద్వారా వ్యాపార సంబంధాలు, ఉత్తర ప్రత్యుత్తరాలు వుంటాయి. అట్టాంటి గూడూరుకు యిన్నాళ్ళకు స్వంత పోస్టాఫీసు భవన సౌకర్యం కల్గింది. ఆంధ్ర పి. ఎ. ఎఫ్ మంత్రి శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డిగారు మొన్న 11 తేది గూడూరు బస్ స్టాండు సమీపంలో 1 లక్ష 20 వేల వ్యయంతో నిర్మించిన యీ పోస్టాఫీసు భవనానికి ప్రారంభోత్సవం చేశారు.

ప్రారంభోత్సవానంతరం పోస్టాఫీసు భవనంలో జరిగిన సభకు పి. యం. జి. శ్రీ స్వామినాథన్ అధ్యక్షత వహించారు. నెల్లూరు డివిజన్ పోస్టాఫీసుల సూపరింటెండెంటు శ్రీ కె. ఆర్. కృష్ణగారు స్వాగతవచనాలుపల్కుతూ త్వరలో కోట, కావలి, కొడవలూరులలో కూడా పోస్టాఫీసు భవనాలు నిర్మించనున్నారని తెల్పారు. ఇప్పటివరకు నెల్లూరు డివిజన్‌లో తంతి తపాలాశాఖవారిచే నిర్మించిన వాటిల్లో యిది రెండవ భవనం మాత్రమేనన్నారు.

ఆంధ్రసర్కిల్ పి. యం. జి. శ్రీ ఎ. స్వామినాథన్ మాట్లాడుతూ ఆంధ్రరాష్ట్రానికి సంబంధించిన కొన్ని పోస్టల్ సౌకర్యాల వివరాలను తెలియజేసారు. ఆంధ్ర రాష్ట్రంలో 11,293 పోస్టాఫీసులున్నాయనీ; దినసరి తపాలా బట్వాడా జరిగే గ్రామీణప్రాంతాలు 32,668 వున్నాయనీ; 636 టెలిగ్రాఫ్ ఆఫీసులు, 3 రాత్రి పోస్టాఫీసులు పనిచేస్తున్నవనీ; టెలిఫోన్ ఎక్స్ఛేంజిలు 300 వున్నాయనీ, వీటిక్రింద 31,000 మంది టెలిఫోన్లు వినియోగిస్తున్నారని, అందులో వొక్క హైదరాబాద్ నగరంలోనే13000వున్నాయనీ; గజిటెడ్ 50 మంది, క్లాస్ III సిబ్బంది 11675, క్లాసు IV 2682, ఇ. డి. సిబ్బంది 11700 మంది పనిచేస్తున్నారని లెక్కలిచ్చారు. గూడూరు, కావలి పోస్టల్ సిబ్బంది రక్షణ నిధికిగా యిచ్చినమొత్తం రు. 401–లను పి. యం. జి. మంత్రిగారికి సమర్పించారు.

కత్తెర రు. 1116 లు

భవన ప్రారంభోత్సవ సమయంలో రిబ్బన్ కత్తిరించుటకు వాడిన కత్తెరను మంత్రి శ్రీ ఎ. సి. రక్షణనిధికి వేలం వేయగా శ్రీయుతులు బొన్నలూరు కోటారెడ్డి, ఎస్. వి. కృష్ణారెడ్డి, డి. యస్. రెడ్డి గార్లు కల్సి రూ. 1116 లకు కొన్నారు.

నెల్లూరు టెలిగ్రాఫ్స్ సబ్‌డివిజనల్ ఆఫీసరు శ్రీ ఎం. జయరామారావుగారు వందన సమర్పణచేసారు. స్థానిక కంట్రాక్టరు శ్రీ పెరమారెడ్డి జనార్దనరెడ్డి యీ భూరి భవనాన్ని సకాలంలో నిర్మించి యివ్వగలిగారు. —మా. వి.

—

హైదరాబాదు లేఖ

(మొదటి పేజీ తరువాయి)

దేశంలో అత్యవసరమైనపరిస్థితిఏర్పడి, మన స్వాతంత్ర్యం, ప్రతిష్ట, మనుగడ ప్రమాదంలోవున్న ఈ తరుణంలోకూడా ముఠారాజకీయాలు యధాతథంగా సాగిపోతాయనడానికి ఉయ్యూరు పంచాయతీ సమితిఎన్నికలు ఒక ఉదాహరణ.

ఈ సమితి అధ్యక్షస్థానానికి జరిగిన ఎన్నికలో, వుయ్యూరు కుమారరాజా, రాష్ట్ర సాంస్కృతిక వ్యవహారాల మంత్రి ఎం. ఆర్. అప్పారావుగారు ఒకవైపు, ఇతర స్థానిక కాంగ్రెసు వాదులు మరొకవైపువున్నారు. మరొక విశేషమేమిటంటే, మంత్రిగారు బలపరచిన అభ్యర్థి కాంగ్రెసువాదికాడు. పైగా అతన్ని వామ, కుడిపక్ష కమ్యూనిస్టులు పూర్తియుక్తంగా సమర్థించారు. చివరికి కాంగ్రెసు వాదులు సమర్థించిన కలపటి సూర్యప్రకాశరావుగారే సమితి అధ్యక్షుడుగాఎన్నికయినారు. ఈ కృష్ణాజిల్లాలో మంత్రి, ప్రదేశ కాంగ్రెస్ అధ్యక్షులలాంటి వున్నత పదవుల్లో వున్నవారు కూడా కాంగ్రెసేతరులతో, ముఖ్యంగా కమ్యూనిస్టులతో చేతులు కలపడం పరిపాటే. రెండేళ్ళక్రితం జరిగిన పంచాయతీసమితి, జిల్లాపరిషత్తు ఎన్నికల్లోనే ఈ విషయం ద్యోతకమైంది.

—

వెంకటగిరి రిట్

(మొదటి పేజీతరువాయి)

సికి కేటాయించబడినవని; అందువల్ల ఒక సీటును ఉత్తరపు ప్రాంతానికి బదలీచేసి, వెంకటగిరిని జనరల్‌స్థానం చేయవలసినట్లు ఆదేశించవలసిందిగాకోరినట్లు తెలుస్తున్నది. జనసంఖ్యనుబట్టి చూచినా వెంకటగిరి జనరల్ స్థానంకావాలనికూడా అందులో ఉదహరించినట్లు తెలుస్తున్నది. గూడూరు నియోజకవర్గంలో హరిజనులసంఖ్య 25.8 శాతంకాగా వెంకటగిరిలో 20.3 శాతమేనని పేర్కొన్నారట.

పై రిటును పడంగా న్యాయవాది శ్రీ వి. బాబుల్ రెడ్డి రిట్ దాఖలు చేశారట.

—

నెల్లూరు ముచ్చట్లు

(6 వ పేజీ తరువాయి)

వారి వయస్సు 44 సంవత్సరాలు. భార్య, నలుగురు కుమారులు, ఒక కుమార్తె వున్నారు.

శ్రీ జయశంకరం ఒంగోలు జిల్లా మునిసిఫ్ మేజిస్ట్రేటుగా అహారపదార్థాలలో కల్తీ చేసేవారికి సింహస్వప్నంగా వుండినవారు.

శ్రీ జయశంకరం, నెల్లూరు న్యాయవాదప్రముఖుడు శ్రీ తూములూరు శివరామయ్యపంతులుగారి కుమారులు. వృద్ధాప్యంలో పుత్రశోకం భరించవలసివచ్చిన శివరామయ్యపంతులుగారికి మా సానుభూతి తెలియజేస్తున్నాము.

దొరస్వామి మృతి

నెల్లూరు బెంచిమేజిస్ట్రేటు శ్రీ కందాడి దొరస్వామిఅయ్యంగార్ 12 తేది వుదయం మరణించారు. వారి వయస్సు 53 సంవత్సరాలు. భార్య, 5 మంది మగపిల్లలు, ఇద్దరు ఆడపిల్లలువున్నారు. శ్రీ దొరస్వామి రెండేళ్లుగా అనారోగ్యంగా వుంటుండినారు.

గ్రామాధికార్ల అరెస్టు

ప్రభుత్వధనాన్ని దుర్వినియోగం చేశారనే కారణంగా నాయుడుపేట, బిరుదవాడ, కొత్తపాళెం (గూడూరు తా॥), బావలపాళెం గ్రామ మునసబులు; తెంగనాల్తూరు రెవిన్యూఆఫీసరు, నెలబల్లి కరణంలు సూళ్లూరుపేటలో 12 తేది అరెస్టుగావింపబడి, రిమాండుకు పంపబడినట్లు మా సూళ్లూరుపేట విలేఖరి తెలియజేస్తున్నాడు. గూడూరు సబ్‌కలెక్టరు శ్రీ వల్లియప్పన్ ఆనాడు సూళ్ళూరుపేటలో మకాంచేసివుండినారట.

నీటిమట్టం

నెల్లూరు ఆనకట్టక్రింద	2.9 అ.
సంగం ఆనకట్టక్రింద	0.7 అ.
కలిగిరి రిజర్వాయరు	16.7 అ.
సర్వేపల్లి	6.2 అ.
నెల్లూరు చెరువు	13.6 అ.

చిత్తకార్తెలో నిన్న దినుకులు ప్రారంభమైనాయి. ఈశాన్య ఋతుపవనం వారం రోజులలో ప్రవేశించవచ్చుని వార్త.

త్వరపడుడు! గొప్ప అవకాశము!!

బారాబతి రాఫిల్

12-వ "డ్రా" 31-10-65

[ఒరిస్సా ప్రభుత్వముచే ఆమోదించబడిన "ధర్మనిధి" లాటరీ]

మాద్వారా టికెట్టు పొందుటకు ఆఖరుతేది 26-10-65 (Prepaid)

టిక్కెట్టు చందా రూ. 1/- 18 టికెట్లు (పూరం) రూ. 12/-	గ్యారంటీ ప్రయిజులు మొత్తం Rs. 2,61,690/-
మొదటి ప్రైజు రు. 1,10,000	రూ. 27,500/- చొ॥ రెండవ బహుమతులు 2 రూ. 13,750/- చొ॥ మూడవ బహుమతులు 2 రూ. 5,500/- చొ॥ నాలుగవ బహుమతులు 2 రూ. 2,750/- చొ॥ అయిదవ బహుమతులు 2

మరియు రూ. 1100/-; 550/-; 275/-; 110/-; 55/- ల వివిధ తరగతుల గ్యారంటీ విధాన ప్రైజులు గలవు.

పోస్టుద్వారా టిక్కెట్లు పొందగోరువారు - పేరు, విలాసము విశదముగా తెలుపవలయును. తపాలు ఖర్చులు అదనముతో మనియార్డరు ఈ దిగువ అడ్రసుకు పంపవలెను. వి. పి. పంపబడదు. టిక్కెట్లు వెంటనే పంపగలరు.

స్వంత బాధ్యతతో కలక్షన్ చేయువారలకు ఆకర్షణీయమైన షరతులు కమీషను పొందుటకు అవకాశములు గలవు - సదవకాశము విడువకుడు

పూర్తి వివరములకు:- అకౌంటెంట్ డిస్ట్రిబ్యూటర్సు Code No. 123.

N. V. ఆచారి – "శ్రీనివాస్ ట్రస్ట్"

(ఆఫీసు టౌనుహాలు దక్షిణపుగేటు ఎదుట)

ట్రంకురోడ్డు — నెల్లూరు



పసిరికలు -
- కామెర్లు
భయపడవసిలేదు
డాక్టరు. సి. రంగయ్యంగారు,
రంగనాయుడు పేట—నెల్లూరు

గూడూరు డి॥ ము॥ కోర్టులో

O. S. 61/65

గూడూరు మునిసిపల్ కౌన్సిల్ —వాది
వి. వంకిఅమ్మ —ప్రతివాది

పై వెంబరు దావాలో వాది, మీమీద యింటిపన్ను వసూలునిమిత్తము దావా తెర్చియున్నారు. మీ అజీవణలకుగాను, 21-10-65 తేదికి వాయిదా వేయబడియున్నది. ఆ దినమున మీరుగాని, మీ తరుపున వకీలుగారుగాని. కోర్టుకు హాజరై అజీవణలున్న తెలుపుకోవలసినది. లేని ఎడల దావా మీ వరోక్షమందే, తీర్మానంచబడునని యిందుమూలంగా తెలుసుకోవలసినది.

—వి. చంద్రశేఖర రెడ్డి, వకీలు.

నెల్లూరుజిల్లా అఫిషియల్ రిసీవరు కోర్టులో

నెల్లూరు నబ్ కోర్టు ఐ. పి. నెం. 18/54

కొండేటి తాయారమ్మ- తర్ర సుబ్బులు-ప్రస్తుతం వాసేపల్లిపాడు, ఒంగోలు తా॥.

—ఇన్‌సాల్వెంటు.

పై వెంబరు ఇన్‌సాల్వెంటు తాలూకు నెల్లూరు తాలూకా పేదాయపాళెం గ్రామంలోని కాపిస్రములు మహారు 120 అంకణములును యీ ఆఫీసులో 25-10-1965 తేది పగలు 2 గంటలకు బహిరంగ యాలము వేయబడును. భూలం యిస్తిహారు షెడ్యూలు షరత్తులు యీ ఆఫీసులో చూచుకొనవచ్చును.

—వి. విశ్వనాథం, ఆఫిషియల్ రిసీవరు.

నెల్లూరుజిల్లా అఫిషియల్ రిసీవరు కోర్టులో

నెల్లూరు నబ్ కోర్టు I. P. No. 29/57.

తంగిరాల కుమారస్వామి. తండ్రి రామ వయ్య. గంగపట్నం మజరా తంగిరాల వారి ఖండ్రిగ, నెల్లూరు తాలూకా.

-ఇన్‌సాల్వెంటు

పై నెంబరు యిన్‌సాల్వెంటు తాలూకు నెల్లూరుతాలూకా గంగపట్నం మజరా తంగిరాలవారి ఖండ్రిగలోని కుమారు మహారు య. 4-89 మాగాణి. య. 3-83 డ్రు మెట్ట యీ ఆఫీసులో తే 26-10-65 ది పగలు గం 2 లకు బహిరంగ యాలము వేయబడును. యాలం యిస్తిహారు, షెడ్యూలు, షరత్తులు యీ ఆఫీసులో చూచుకొనవచ్చును.

—వి. విశ్వనాథం,
ఆఫిషియల్ రిసీవరు.

నెల్లూరుజిల్లా అఫిషియల్ రిసీవరు కోర్టులో

నెల్లూరు నబ్ కోర్టు ఐ. పి. నెం. 21/58.

వంగవరుగు సుబ్బారెడ్డి, తండ్రి లక్ష్మి నర్సారెడ్డి, చేజర్ల అగ్రహారం తాలూకా.

—ఇన్‌సాల్వెంటు.

పై వెంబరు యిన్‌సాల్వెంటు తాలూకు నెల్లూరుజిల్లా అగ్రహారం తాలూకా, చేజర్ల గ్రామములోని, కోరుమాగాణి భూమి య 0-44 డ్రున్నూ, 8 అంకణములు పెంకుటిల్లు అందుకు సంబంధించిన మహారు 3 అంకణములు కాళీస్థలమున్నూ యీఆఫీసులో తే 29-10-65 ది పగలు గం 2 లకు బహిరంగ యాలము వేయబడును. యాలం యిస్తిహారు, షెడ్యూలు, షరత్తులు యీ ఆఫీసులో చూచుకొనవచ్చును.

—వి. విశ్వనాథం, ఆఫిషియల్ రిసీవరు.

ఎల్. ఐ. సి. సౌకర్యం

స్వంతయిల్లు కట్టుకో!

(4 వ పేజీ కొరవ)

'మంది'లేని గృహం మనలేదు!''

ఇంతకూ నేను చెప్పొచ్చేదేమిటంటే ప్రతిమనిషికీ స్వంతయిల్లు అనేదివుండాలి, ప్రతినగరమూ మందిమంది గృహాలతో కళకళలాడుతూవుండాలి అని.

ఉదాహరణకు నెల్లూరునగరం తీసుకొందాం. నెల్లూరులో యిళ్లసమస్య వొక ప్రధానమైన పెద్దదగానే వుంటున్నది. ఒక క్రొత్త వుద్యోగి బదిలీఅయి నెల్లూరు వచ్చాడంటే అతను మొట్టమొదటగా ఎదుర్కొనే సమస్య-మందియిల్లు కాదుగదు దొరకనే దొరకదు. ఎంతకాదుగిద్దినా మామూలు యిల్లులాటిదైనా దొరకడం కష్టంగానే వుంటున్నది. మరి మామూలు అదాయం వున్నవాడి సంగతి మరీ దుర్భరంగా వుంటున్నది.

1961 సెన్సస్ రిపోర్టునుబట్టి నెల్లూరు నగరం జనభా 1 లక్ష 6 వేల 7 వందల 76 మంది వున్నారు. మనం కుటుంబ నియంత్రణ అంతగా పాటించడంలేదు గనుక, అదీ వల్లలనుంచి యిక్కడికొచ్చి స్థిరవడేజనం రోజురోజుకు ఎక్కువవుతున్నారుగనుక ఇప్పటిజనాభా సులభంగా 1 లక్ష 20 వేలు దాటుతుంది. మరి ఇంత మంది జనాభాకుగా నెల్లూర్లో 1961 లో నివానగృహాల సంఖ్య 21,845-ఇప్పుడు యీ సంఖ్య 25000 వుండవచ్చు. మున్సిపాల్టీవారి నడిగితే యీ సంవత్సరారంభంలో ఇంటివన్నుకట్టే ఇండ్లసంఖ్య 17,169 వుందట. దీనిలో షావులు, ఆఫీసులు వగైరాలు తీసేస్తే దాదాపు 15000 నివానగృహాలకుమించి వుండకపోవచ్చు. ఇవిపోగా దాదాపు 7, 8 వేలు పూరిగుడిసెలున్నాయన్నమాట. వీటిల్లో సొంతగృహాలనేవి చాల తక్కువే. నాకు తెల్సి కొన్ని పూరిగుడిసెలుకూడా రు. 2, 3, 10 లకు బాడుగలకు యివ్వబడుతున్నాయి. ఇక పోతే రెండు మూడు గదులున్న యిట్లు కూడా రు. 30, 40 ల బాడుగలు వలుకుతున్నాయి. ఇక గాలీ, వెలుతురూవుండే గృహాలనంగతి చెప్పనక్కరలేదు. గాలి వున్నా మునిసిపల్ మురికిగాలే యెక్కువగా, భరించలేకుండా వుంటున్నది. ఇదీ నెల్లూరు యిండ్ల పరిస్థితినిసూర్తి స్థూల నమాచారం.

నెల్లూర్లో సహకార హౌస్ బిల్డింగ్ సొసైటీలు, సహకార లర్బన్‌బ్యాంకులు వున్నా పట్టణంలో యిండ్ల నిర్మాణం అంతంతగానే సాగుతున్నది. ఈ మధ్యనే దర్గామిట్ట అవతల వేదాయపాళెంలో హౌస్ బిల్డింగ్ సొసైటీ వొకటి యేర్పడిగాని దానివునికిప్రభావం యేమీ కనపడ్డంలేదు. వల్లలనుంచి పట్టణంలో స్థిరపడాలనివచ్చే శ్రీమంతులు మాత్రం యివ్వాడివ్వాడు సుందరమైన యిండ్లు కట్టుకొంటూనే వున్నారు. కాని మామూలు మధ్యతరగతి పౌరులు మాత్రం యిల్లు కట్టుకోవాలంటే గగన కుసుమమై పోతున్నది.

ఈ తరుణంలో రైల్‌ఇన్సూరెన్సు కార్పొరేషనువారు ''స్వంతయిల్లు కట్టుకో'' అనే పథకాన్ని నెల్లూరు పట్టణానికికూడా గత నెల 1 తేది నుంచి వర్తింపచేశారన్న వార్త కాల సంతోషాన్ని కల్గించింది. నిజంగా యిది యీ తరుణంలో నెలసరి ఆదాయంవుండే మధ్యతరగతివారికి వర ప్రసాదంలాంటిదనే చెప్పవచ్చు. ఇల్లు కట్టుకోవాలనేవారు ఇన్సూరెన్సు ఆఫీసులో యీ పథకం పూర్తివివరాలను తెల్సుకోవచ్చు.

ఈ పథకంక్రింద గరిష్ట ఋణ పరిమితి 1 లక్షరూపాయలదాకావుంది. కనిష్ట ఋణపరిమితి 10 వేలు. కట్టినయిండ్ల ఎక్స్‌పెన్షాకు రు. 7500 దాకాకూడాయిస్తారు. ప్రస్తుతానికి నెల్లూరు మునిసిపల్ ఆవరణంలో కట్టే యిళ్లకుమాత్రమే యిది వర్తిస్తుంది, కాని మున్సిపల్ ఆవరణకు చేరువలోవుండే అర్బన్ యేరియాకుకూడా దీన్ని వర్తింపచేస్తారు. కొత్తగా కట్టే యిళ్లకు, కట్టినయిళ్ల ఎక్స్‌పెన్షాకు, మంది కండిషన్‌లో వుండే యిండ్లు కొనేందుకుకూడా యీ ఋణ సౌకర్యం లభిస్తుంది. వడ్డీ 7 శాతం మాత్రమే. ఋణాన్ని నెలనరివాయిదాల్లో చెల్లించవల్సి వుంటుంది. అదిశేషం రుసుం 2 రూపాయలు. అప్లికేషన్‌తోబాటు అప్రూవ్డ్ సర్వేయరు వేసిన యింటి ప్లానును జత చేయవల్సి వుంటుంది. ఈ పథకాన్ని విని యోగించుకొని నెల్లూర్లో యిండ్ల నిర్మాణం సరిగా కొనసాగగలదని ఆశిద్దాం. ఈ పథకానికి బహుళ ప్రచారాన్నిచ్చి, దొరవతో ఇన్సూరెన్సు అధికారులు తోడ్పడగలరనికూడా ఆశిద్దాం. అకాంక్షిద్దాం.

—

పారిశ్రామికాభివృద్ధి

(4వ పేజీ కొరవ)

ఏ నంస్థయినా ''అండర్ రైట్'' చేసినప్పుడు అది మార్కెటులో విశ్వాసాన్ని కలిగించడానికని నామమాత్రంగానే వుంటుంది. కాని యిప్పటి మనీ మార్కెటు పరిస్థితినిబట్టి, ఇలా ''అండర్ రైట్'' చేయడానికి వీ ప్రైవేటు బ్యాంకింగ్ నంస్థ ముందుకు రావడంలేదు. అది అలావుండగా ప్రభుత్వ యాజమాన్యంకల నంస్థలు అండర్‌రైట్ చేస్తామని ప్రకటించినప్పటికీ, షేర్లనుకొనే పెట్టుబడిదార్లు కనిపించడం లేదు.

1964-65 నంవత్సరంలో, రాష్ట్ర పరిశ్రమల అభివృద్ధి కార్పొరేషన్ ఐదు కంపెనీల ''ఈక్విటీ'' షేర్లను అండర్‌రైట్ చేసింది. వీటిమొత్తం విలువ రూ. 145 లక్షలు. ఇందులో, మనీ మార్కెటు పరిస్థితి కారణంగా రూ. 1,37,66,220 విలువచేసే షేర్లను కార్పొరేషను ఖరీదు చేసుకోవలసివచ్చింది. ఇందులో ఒక కారమండల్ ఫెర్టిలైజర్ ఫ్యాక్టరీ (విశాఖపట్టణం) షేర్లలోనే రూ88,18,050లు పెట్టుబడి పెట్టవలసివచ్చింది. ఈ కంపెనీ ఇష్యూచేసిన షేర్ల మొత్తంవిలువే 1 కోటి.

పరిస్థితి ఇలా వున్నప్పుడు ప్రైవేటు రంగంలోనైనప్పటికీ కొత్త పరిశ్రమలు ఎలా నెలకొనగలవో అర్థంకావడంలేదు. ఈ స్థితినిమార్చి, ప్రైవేటు పెట్టుబడిదార్లు సహకరించేట్టుగా చేయడానికి ప్రభుత్వం కొత్తవిధానమేదైనా ఆలోచింది అవలంబింపక పోయినట్లయితే, మన పారిశ్రామిక ప్రగతి పథకాల రచనవరకే పరిమితమై ఉంటుంది.

—

కూనిరాగాలు

(5 వ పేజీ కొరవ)

incidence of political mortality there is sore to be a stampedeof garlands..." దీనర్థం తెలుగులో యేమిటయ్యాఅంటే-రాజకీయాలు వొక అనీతియ, అనోజ వ్యాపకంగా వర్ధిల్లుతున్న మనలాంటి దేశంలో యిప్పుడుగాకపోయినా మున్ముందు పూలకొరతయేర్పడకతప్పదు. మంత్రిత్వ కాయకల్ప చికిత్సలు, రాజకీయ జీవన్మరణాల రద్దీ వివరీతంగా వుంటుంటే పూలమాలలవేట కొనసాగక తప్పదుగదా!-అని.

వున్నవిలాప పద్యాలను కరుణశ్రీగారు యేదృష్టితో వ్రాశారోగాని, ఆంధ్రదేశంలో ఎమ్మెల్యే ప్రవారంహొందాయి. కాని నేటి రాజకీయాల్లో ఈపూలమాలల దుబారాను చిప్పిలోవుంచుకొని మరో వుప్పచిలాపాన్ని యింకా యేరాజకీయకవివర్ణించలేదే అనే కొరత నన్ను వేధిస్తూవుంటుంది.

దేశంలో యిటీవలి అత్యవనర నమయంలో రాజకీయ నభాకార్యక్రమాల్లో పూలమాలలదుబారా ఆపండి, పూలకొదువు చేయండి-అనే నినాదానికి మన ముఖ్యమంత్రి బ్రహ్మానందరెడ్డి ఆర్థం కల్పించారు. ఈమధ్య హైద్రాబాద్‌లో కొందరు ''దేశరక్షణ నిధికి లక్షరూపాయలు వనూలుచేశాం, తమరు ఆనభకు రావల్సించ''ని కోరగా ఆయన యీ పూలమాలల మబారాపై కత్తిమాసి పూలమాలలు వేయకుండావుంటే నేను నభకువస్తాను-అనే షరతు పెట్టాడు.

కాని నెల్లూర్లోమాత్రం రాజకీయనభల్లో పూలమాలల దుబారా కార్యక్రమం విచ్చలవిడిగా కొనసాగుతూవుండే ఈతరుణంలో యీమధ్య వొకకొత్త మలుపు తిరిగియిన్నాళ్లు పూలమాలలకు జరిగిన ఘోర అన్యాయంఅరికట్టబడిన వుదంతమొకటి జరిగింది. నెల్లూర్లో యీఅత్యవనర నమయపు నభల్లోకూడా మన స్థానిక నాయకులు పూలమాలలు నగిందినట్లు వేయించుకొన్నారు.

ఉదాహరణకు మున్సిపల్‌మంత్రి శ్రీ వెంకురామానాయుడు నెల్లూరుజిల్లావెనుకబడిన తాలూకాగ్రామాల్లో పర్యటించినవుడు గ్రామగ్రామాన అయనకు పూలమాలలవేశారు, గ్రామగ్రామాన అపూలమాలలను వేలంవేయగా 9 వేలకుమించి దేశరక్షణ నిధికి వసూలైంది. రక్షణ నిధికిగాను యీ పూలమాలల వేలం వేసే ఐడియాను ప్రవేశపెట్టింది జి. సి. కొండయ్యగారు. మొదట కస్తూరిదేవి విద్యాలయంలో అభ్యోననంఘంపేర జరిగిన సన్మానసభలో శ్రీ వెంకురామానాయుడికి వేసిన పూలమాలలను వేలంపెట్టగా రూ. 120 లు దేశరక్షణకు వసూలైంది.

తర్వాత వెంకటాచలం నమితిలో కలెక్టరుకు వేసిన పూలమాలను నమితి అధ్యక్షులు శ్రీ దశరథరామిరెడ్డి వేలంచేయగా వొకనర్సంట్ రు. 116 లకు కొని దేశరక్షణనిధికి నమర్పించారు. అట్లనే డాక్టరు బెజవాడ గోపాలరెడ్డి పర్యటనలోకూడా కనిగిరిలో శ్రీ గోపాలరెడ్డి, అనం నంజీవరెడ్డి, ఉ. వ. అధ్యక్షులు శ్రీ నల్లవరెడ్డి చంద్రశేఖరరెడ్డి, ఎగ్జిక్యూటివ్ ఇంజనీరుకు వేసిన పూలమాలలను మాకవుమ్మడిగా వేలంచేయగా వొక్కొక్కమాలను రు. 116 లకు పాడి కనిగిరిప్రజలు దేశరక్షణకు నమర్పించారు. చూశారా పూలమాలలకూడా దేశరక్షణ కార్యక్రమంలో తమవంతు బాధ్యతను నెరవేర్చుకోగలిగాయి. నెల్లూరుజిల్లా పూలపులకితమైనాయి (అయితే పూరకే పూలమాలలను వేలంపాడి దేశరక్షణనిధికిచ్చామనిపేపర్లలో పేరు ఎక్కించుకోవడమేగాని నిజంగా సీట్లు దక్కిచ్చారా అని వొకపార్లిమెంటరీ పెసిమిస్టు ప్రశ్నించారుగాని, వారందరూ నిజంగా యిచ్చేవుంటారని ఆశిద్దాం!) బోలో పూలమాలలకి జై! దేశరక్షణార్పణలో అంకితమైన పవిత్ర పూలమాలలకి జై! అని వొకసారి అందాం.

—

జిల్లా స్వతంత్రపార్టీ కార్యాలయం మార్పు

నెల్లూరుజిల్లా స్వతంత్రపార్టీ కార్యాలయం బృందావనమునుండి స్టోహౌస్ పేట లక్ష్మీపురం రవీంద్రనాథబాగూరు రోడ్డు 3/375 భవనంలోకి మార్చబడినట్లు కార్యదర్శి శ్రీ ధనెంకుల నరనింహంగారు తెలియజేస్తున్నారు.

—

ఎరువుల పంపకం

జిల్లాకంతా ఒకేపద్ధతి అనుసరింపబడాలె

తిల్లాలో కొన్ని నమితులకు నంబంధించి, అందరిరైతులకు దొరుకుతున్నాయా లేదా అనే విషయం ఆటుంది, రసాయనిక ఎరువులఅమ్మకం /మునుపటివలెగాకుండా కలెక్టరుగారి పర్యవేక్షణక్రింద పరవతి నంఘాలద్వారా కొంత క్రమబద్ధంగానే జరుగుతున్నవంటూ వంటపాశెం నర్సింహ్మ శ్రీ ని. వి. శేషారెడ్డిగారిల్లా వ్రాస్తున్నారు.

''అయితే ఎరువుల పంపక విధానం కొన్ని పంచాయతి నమితుల్లో విలేజిలెవల్ వర్కర్లు యిచ్చే పర్మిటుచీట్లు ద్వారాను, మరికొన్ని నమితుల్లో గ్రామాధికార్లు యిచ్చే నర్టిఫికేట్లద్వారాను జరుగుతున్నది. విలేజిలెవల్ వర్కర్లు రైతులకు యిచ్చే పర్మిట్లలో యిన్నికిలోల అమ్మోనియం నల్ఫేటు, యిన్నికిలోల యూరియా అని నిర్దుష్టంగా వ్రాసియిస్తూవుంటే గ్రామాధికార్లు రైతుమాగాణి వివరాలువ్రాసి నర్టిపై చేస్తున్నారు. రైతు మాగాణినిబట్టి పరవతినంఘాలు నంఘానికొక విధంగా యిస్తున్నారు. ఇది మానుకుంటే ప్రభుత్వం నుంచి నిర్దుష్టమైన ఆర్డర్లేమీలేవా అనే అనుమానం కలుగుతున్నది. విలేజిలెవల్ వర్కరు వొక పర్మిటు పుస్తకమంటూ ప్రత్యేకంగా వుంచుకొనివుంటాడు గనుక వారిద్వారానే యీ పంపకాన్ని జరిపించడం బాగుంటుందేకాని గ్రామాధికార్ల నర్టిపికేట్లంటే పరవతి నంఘాల్లో కొంత దుర్వినియోగం కావడానికి అవకాశముంటుంది. మీమైనా జిల్లాకంతకూ వొకేపద్ధతి ప్రకారం, వొకేస్థాయి అధికార్లద్వారా క్రమబద్ధంగా పంపకం జరిపించడంలో అందుకు నంబంధించిన అధికారులు శ్రద్ధవహించగలరని ఆశిస్తున్నాను.

''అఖరున ఒక్కవిషయం జిల్లా మార్కెటింగ్ సొసైటివారుమాత్రం వాయిదాలు వేయకుండా యెప్పటికప్పుడు తమ సొంతలారీలతో వరవతి నంఘాలకే నేరుగా ఎరువులు పంపుతుండడంమాత్రం అభినందనీయంగానే వుంది.''

—

పంచాంగం

వర్షం

ఆశ్వయుజ మానమున నుయోగముల కన్న అవయోగములు ఎక్కువైనందున వర్షాభావం వీర్పడినది. అయిననూ అక్టోబరు 10 తేది రాత్రినుండి 24 వరకు వర్షమునకు నిరీక్షించవచ్చును.

చిత్తకార్తె

అక్టోబరు 24 తేది పగలు 8-25 గం॥ లవరకు చిత్తకార్తె.

దీపావళిపండుగ

అక్టోబరు 23 తేది నరకచతుర్దశి; 24 తేది దీపావళి. 22 తేది శుక్రవారం వేకువన, అనగా శనివారం సూర్యోదయాత్పూర్వం. 4 గంటలకు చంద్రోదయ నమయమున నరకచతుర్దశి అభ్యంగనస్నాన మాచరించవలెను.

అక్టోబరు తిథులు

16 శని షష్ఠి మ. 2-20 గం.వ.
17 ఆది సప్తమి మ. 12-17 గం.వ.
18 సోమ అష్టమి ఉ. 10-00 గం.వ.
19 మంగళ నవమి ఉ. 7-33 గం.వ.
దశమి తె. 4-11 గం.వ.
20 బుధ ఏకాదశి రా. 2-43 గం.వ.
21 గురు ద్వాదశి రా. 12-35 గం.వ.
22 శుక్ర త్రయోదశిరా. 10-35 గం.వ.

—నిమ్మగడ్డ వెంకటేశ్వరశాస్త్రి.

నెల్లూరు జిల్లాపరిషత్తు, – ఉద్యోగ ప్రకటన

నెల్లూరు జిల్లాపరిషత్తులోను మరియు వండాయితీ సమితిలలోను పనిచేయుటకు ఈ క్రింద వివరించిన ఉద్యోగములకు 25—10—1965 తేదిలోగా దరఖాస్తులు కోరబడుచున్నవి. తగిన వయస్సు, విద్యార్హతలు కలవారే దరఖాస్తులు పెట్టుకొనవలయును. అట్టివారిని పిలిచినప్పుడు తమ స్వంత ఖర్చులతో జిల్లాపరిషత్తు సెలక్షనుకమిటీ యెదుట హాజరు కావలయును. ఆమోదింపబడిన అభ్యర్థులు ఆవసరమైన నిర్ణయించబడిన శిక్షణ పొందవలసి యుండును. దరఖాస్తులు తెల్లకాగితముపై (అరస్టాంపుపైజు) యీ క్రింది వివరములతో పంపవలెను.

".....ఉద్యోగము కొరకు దరఖాస్తు.

(1) దరఖాస్తుదారుని పూర్తిపేరు :
[in Block Letters]

(2) తండ్రిపేరు :

(3) వ్యస్తుత చిరునామా :

(4) శాశ్వత చిరునామా :

(5) పుట్టిన తేది—స్టైలము :

(6) విద్యార్హతలు :
(1) జనరల్ :
(2) ప్రొఫెషనల్ :

(7) కులము – తరగతులు :(షెడ్యూలు కులము, షెడ్యూలు తరగతులకు చెందియుండిన వారి వివరములు మాత్రము.)

(8) గడచిన అయిదు సంవత్సరములలో అభ్యర్థి ఒక సంవత్సరముకంటే హెచ్చుగా నివసించిన ప్రదేశము—చిరునామా :

(9) యిదివరకు యే ప్రైవేటు ఉద్యోగములో చేరి పనిచేసిన, వాటి వివరములు :

(10) ఫీజు రూ. 5/- లు చెల్లించిన వివరములు :
[Details of Challan No. Place and Date of remittance to Z. P. Fund.]

దరఖాస్తులు నెల్లూరు జిల్లాపరిషత్తు కార్యదర్శిగారికి పంపుచూ కవరు పై భాగమున "ఫలానా ఉద్యోగము కొరకు దరఖాస్తు" అని విశదముగా వ్రాయవలయును. యోగ్యతాపత్రములు వగయిరా నకళ్ళను కార్యనిర్వాహకాధికారిచే అటెస్టు (Attested Copies of Certificates) చేయించి దరఖాస్తులపెంట పంపవలయును.
ఇంటర్వ్యూకాలములో అసలు యోగ్యతాపత్రములు (Original Certificates) చూపవలయును.
అర్హతలు, వయఃపరిమితి, యితర నిబంధనలు ఉద్యోగమున కెదురుగా యీ క్రింద వివరించబడినవి.

నెల్లూరు జిల్లాపరిషత్తు పండుకు వ్రాత దరఖాస్తుదారు రూ. 5/- లు (రూపాయలు అయిదు మాత్రము) రుసుమును నెల్లూరుజిల్లాలోని ప్రభుత్వ ఖజానాలో చెల్లించి, సదరు ట్రెజరీ చలానాను దరఖాస్తుతో జతపరచవలయును. యితర జిల్లావారు ఇండియన్ పోస్టల్ ఆర్డరుద్వారా లేక మనిఆర్డరుద్వారాకాని రుసుమును పంపవలయును.

షెడ్యూలు కులములు లేక షెడ్యూలు జాతులకు (Scheduled Castes) (Scheduled Tribes) చెందిన అభ్యర్థులు మాత్రము పై నిర్ణయించిన ఫీజు చెల్లింప నవసరములేదు. అట్టివారి విషయము నందు వయఃపరిమితి ఐదు సంవత్సరములు పొడిగించబడును. షెడ్యూలు కులములు, షెడ్యూలు జాతులకు చెందినట్టి అభ్యర్థులు, వారు ఫలానా జాతి లేక కులమునకు చెందినవారమని తెలుపు కొనుటకు ప్రత్యేక "కమ్యూనిటీ సర్టిఫికెట్టు" (Community Certificate) తహశీల్దారు వద్దనుండి పొంది, సదరు ఒరిజినల్ సర్టిఫికెట్‌ను దరఖాస్తుతో జతపర్చి పంపవలయును. పై తెలిపిన విధముగా యుండని దరఖాస్తులు అంగీకరించబడవు. ప్రభుత్వ కచ్చేరీలలోగాని లేక యితర స్థానిక సంస్థలలో పనిచేయుచున్న అభ్యర్థులు వారి అర్జీలను సదరు ఆఫీసు అధికారులద్వారా సకాలములో యీ ఆఫీసుకు చేరునట్లు పంపుకొనవలెను.
అసంపూర్తి దరఖాస్తులు,అటెస్టు చేయబడని సకళ్లుగల దరఖాస్తులు, కమ్యూనిటీ సర్టిఫికెట్టు లేక ట్రెజరీ చలాను జతపరచని దరఖాస్తులు,సకాలములో యీ ఆఫీసుకుచేరని దరఖాస్తులు నిరాకరించబడును.
ఒకఉద్యోగమునకు పెలక్టుకాబడిన ఏ అభ్యర్థిఅయినా సెలెక్షనుతేదీ మొదలు మొకసంవత్సరములోగా ఉద్యోగములో చేర్చుకొనబడకపోయినచో సదరుఅభ్యర్థులు ఉద్యోగ నియామకమునకు అర్హులుకారు.

వరుస నెం.	ఉద్యోగముపేరు	జీతం స్కేలు	1-7-65 తేదిన వయఃపరిమితి	విద్య తదితర అర్హతలు	కేటాయించబడిన ఉద్యోగముల ఖాళీలసంఖ్య
1.	హయ్యరు సెకండరీ పాఠశాలలలో అప్‌గ్రేడ్ అసిస్టెంట్లు				
	(i) ఇంగ్లీషు	రు. 180-7½-210-10 290-15-355	18 సంలు నుండి 55 సం॥ లు	ఆయా సబ్జక్టులలో ఎం. ఎ. లేదా ఎం.ఎస్.సి. మరియు బి.ఇడి.	2.
	(ii) సైన్సు				
	వాచురల్ సైన్సు	డిటో	డిటో	డిటో	4.
	ఫిజికల్ సైన్సు	డిటో	డిటో	డిటో	3.
	(iii) లెక్కలు	డిటో	డిటో	డిటో	2.
2.	ఎల్. టి. అసిస్టెంట్లు				
	1. లెక్కలు	రు. 130-5-155-7½ 200-10-250 పై స్కేలులో రు. 145/- నుండి ప్రారంభించబడును.	డిటో	బి. ఎ. లెక్కలు మరియు బి. ఇడి.	25.
	2. సైన్సు	డిటో	డిటో	బి. ఎస్. సి. మరియు బి. ఇడి.	25.
3.	ఫిజికల్ డ్రైయింగ్ ఇన్‌స్ట్రక్టర్లు				
	(i) హయ్యరుగ్రేడు	రు. 110-4-130-5-150-7½-180	డిటో	ఫిజికల్ ఎడ్యుకేషనయందు హయ్యరు బి.పి.సి. పొందియుండవలెను.	25.
	(ii) లోయరుగ్రేడు	రు. 80/-నుండి రు. 150/-	డిటో	డిటో లోయరుగ్రేడు పొందియుండవలెను.	5.
4.	డ్రాయింగుటీచర్లు	రు. 80-4-100-5-150	డిటో	ఫ్రీ హాండు మరియు లైన్‌మోడల్ డ్రాయింగు హయ్యరుగ్రేడు,మరియు బి. టి. సి.	10.
5.	కమర్షియల్ ఇన్‌స్ట్రక్టర్లు	రు. 110-4-130-5-150 7½-180	డిటో	పైవు పరీక్షయందు హయ్యరుగ్రేడు మరియు షార్టుహాండు నందు లోయరుగ్రేడు మరియు బి. టి. సి. పొందియుండవలెను.	2.
6.	సెక్రటేరియల్ అసిస్టెంట్లు	రు. 130-5-165-7½-200-10-250	డిటో	ఎం. కాం. లేక బి. కాం. మరియు బి. ఇడి.	1.
7.	తెలుగుపండితులు గ్రేడు I	రు. 130-5-155-7½-200-10-250 పై స్కేలులో రు. 145 నుండి ప్రారంభించబడును.	డిటో	భాషాప్రవీణ లేక విద్వాన్ (ఆంధ్ర లేక వెంకటేశ్వర విశ్వవిద్యాలయము)మరియు పండితుల ట్రెయినింగ్ లేక సెకండరీగ్రేడుట్రెయినింగ్ బి. ఎ. (తెలుగు మెయిన్) బి. ఇడి. లేక సెకండరీగ్రేడు ట్రెయినింగ్.	4.
8.	తెలుగుపండితులు గ్రేడు II	రు. 100-5-150	డిటో	ఆంధ్ర లేక శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయము యొక్క "భాషా ప్రవీణ" లేక "విద్వాన్" మరియు పండితులట్రెయినింగ్ లేక సెకండరీ లేక హయ్యరుగ్రేడు ట్రెయినింగ్ పొందియుండవలెను.	80.
	తెలుగుపండితులు గ్రేడు II (ఓరియంటల్ ప్రైవేట్ మాత్రము)	రు. 100-5-135	డిటో	కేవలం ఓరియంటల్ ప్రైవేట్ (అనగా "భాషాప్రవీణ" లేక "విద్వాన్")	
9.	హిందీ పండితులు గ్రేడు II	రు. 100-5-150	డిటో	హిందీలో ఓరియంటల్ ప్రైవేట్ కలిగియుండి పండితుల శిక్షణ పొందియుండవలెను.	10.
	హిందీ పండితులు గ్రేడు II (ఓరియంటల్ ప్రైవేట్ మాత్రము)	రు. 100-5-135	డిటో	హిందీ పరీక్షయందు కేవలము ఓరియంటల్ ప్రైవేట్ మాత్రము పొందియుండవలెను.	
10.	సంస్కృతపండితులు	రు. 100-5-150	డిటో	సంస్కృతములో ఓరియంటల్ ప్రైవేట్ మరియు పండితుల ట్రెయినింగ్ లేదా దానికి సమానమైనది.	3
	డిటో (ఓరియంటల్ ప్రైవేట్‌కలవారుమాత్రము)	రు. 100-5-135	డిటో	-డిటో-ట్రెయినింగ్ అర్హత లేకుండా.	

—కొరవ 10 వ పేజీలో.



(5 వ పేజీ తరువాయి)

శాఖకు చెందినవారు పట్టుకొని; చెక్‌పోస్టు వారికి అప్పగించి, జిల్లా వ్యవసాయశాఖాధి కారికి ఫోను చేసినట్లు; జిల్లా వ్యవసాయ శాఖాధికారి సూళ్లూరుపేట వ్యవసాయ విస్తరణాధికారిని వాటిని స్వాధీనం చేసు కొని, ఎరువు బస్తాలను గిడ్డంగులకు చేర్చ వలసిందిగా ఆదేశించినట్లు; అదే ప్రకారం వ్యవసాయ విస్తరణాధికారిపోతే, చెక్‌పోస్టు వారు స్వాధీనంచేయుటకు నిరాకరించినట్లు- ఆ విస్తరణాధికారే మాతో చెప్పారు.

జరిగినావుంటే, ఆ లారీలలో నల్పేటు బస్తాలు అదృశ్యమై, వాటి స్థానంలో ఉప్పుబస్తాలు ప్రత్యక్షమైనవి. 10తేది ఆ లారీలు సమితి కార్యాలయంవద్దకు వచ్చి నపుడు, వాటిలో ఉప్పుబస్తాలుండినవి. ఇదెట్లా జరిగిందో ఆశ్చర్యంగావుంది. ఇంత ధైర్యంగా మోసంజరుగుటకు ఎవరి అసరా కారణమో కలెక్టరుగారు విచారించడం అవసరం.

, , ,

సెప్టెంబరు 7 తేది పట్టుబడిన లారీల విషయంలో వ్యవసాయ విస్తరణాధికారి ప్రవర్తననుగూర్చి సమితి అధ్యక్షుడు శ్రీ వై. రామకృష్ణారెడ్డి వ్యవసాయశాఖ డైరె క్టరుకు వ్రాసిన నివేదిక చదివితే, ఆ విస్త రణాధికారి సాహసానికి ఆశ్చర్యం కలుగు తుంది. "అనుమానాస్పదవర్తనుడైన ఈ అధికారిమాకొద్దుబాబో!" అని కూడాసమితి అధ్యక్షుడు ఆ నివేదికలో వెలిబుచ్చాడు. ఇంతమంది అధికార, అనధికార్లకు తెలిసిన విషయంలోనే ఆ అధికారీవిధంగా వ్యవహరిస్తే, ఎవ్వరికీ తెలియని విషయాల్లో వీరి ప్రవర్తన ఏ విధంగా వుంటుందో వూహించడం కష్టంకాదు. ఆ లారీల ఎరువు విషయం, ఈ విస్తరణాధికారి వ్యవహారము వదలిపెట్టదగిందికాదు. లోతుగా విచారించి, తగినచర్య జరపకుంటే ప్రభుత్వం ఒకటి వున్నదనేభావం ప్రజలలో లేకుండా పోతుంది.

, , ,

గతవారం ప్రకటించిన సూళ్లూరుపేట రక్షణనిధి రూ 282-50 లు వసూలు చేసింది బి. డి. ఓ. గారుకాదు, యంగ్ ఫ్రెండ్సుక్లబ్‌వారని గమనించవలెను. క్లబ్ వారి హుండీకి బి. డి. ఓ. గారు సీలు వేశా రట. క్లబ్ సభ్యులసేవ కొనియాడతగినది. —మా. వి.

ఉసుళ్లపల్లె పాఠశాల

వెలిగండ్ల సమితిలోని ఈగ్రామ ప్రాథ మిక పాఠశాలకు శాసనసభ్యుడు శ్రీ పులి వెంకటరెడ్డి గత 29 తేది ప్రారంభోత్సవం జరిపారు. సమితి అధ్యక్షుడు శ్రీ పిచ్చిరెడ్డి, బి. డి. ఓ. శ్రీ బాలకృష్ణన్ ప్రభృతులు పాల్గొనిరి. జీవగు కొండారాయిరెడ్డి వంద రత్నాలు, నన్మానపత్రం సమర్పించారు. వుమ్మనపల్లె సర్పంచ్ శ్రీ యక్కంటి మాలకొండయ్య గ్రామావసరాలను నివే దించారు. — ఒ. వి.

మైపాడు టెలిఫోను

మైపాడులో 2 తేది టెలిఫోను ఎక్స్ఛేంజి ప్రారంభించబడిన విషయం పాఠకులకు తెలిసిందే. ఈ ఎక్స్ఛేంజిలో ప్రస్తుతానికి మొత్తం 13 టెలిఫోనులు వున్నవి. ఇందులో మూడు డిపార్టు మెంటువి. అంటే మైపాడు, ఇందుకూరు పేట పబ్లిక్ టెలిఫోను ఆఫీసులు, ఒకటి ఎక్స్ఛేంజిది. కొరవ 10 టెలిఫోనులు పొందినవారు గ్రామాలవారీగా; మైపాడు- దువ్వూరు బలరామరెడ్డి, దువ్వూరు కోదండ రామరెడ్డి, కాకుటూరు సుబ్బరామరెడ్డి; నరసాపురం- వెంకటేశ్వరరైస్‌మిల్లు, రాధాకృష్ణ రైస్‌మిల్లు, జి. రాధాకృష్ణారెడ్డి; కొత్తూరు- సమితి ఆఫీసు (నంబరు 35); ఇందుకూరుపేట-గునుపాటి రామచంద్రా రెడ్డి; గంగపట్నం- చేవూరు కృష్ణారెడ్డి; కుడితిపాళెం- దువ్వూరు బలరామరెడ్డి.

ఇదిగాక కొరుటూరులో ముగ్గురికి, కొత్తపాళెంలో ఒకరికి, రేబూరులో ఒక రికి త్వరలో టెలిఫోను సౌకర్యం కలుగ బోతుంది.

ఈ టెలిఫోను ఎక్స్ఛేంజి పిర్కా- సమితి కేంద్రము, పెద్దది-ప్రధానమైన రైన ఇందుకూరుపేటలో నెలకొల్పబడడం సమంజసంగా వుండేదని పలువురి అభిప్రాయం. —ఒ. వి.

కావలి వార్తలు

గత 15 మాసాలుగా యిచ్చటి సబ్ జడ్జిగా పనిచేసిన శ్రీ పి. అంజనేయరాజు గారు ఖమ్మంకు బదలీచేయబడి; వారి స్థానంలో శ్రీ ఆర్. వి. కె. విశ్వేశ్వర రావుగారు నియమింపబడినారు. కావలి ప్రిన్సిపల్ జిల్లామునిసిఫ్‌గా వుండిన శ్రీ కె. వెంకటరమణగారు ప్రమోషనుమీద చిత్తూరు సబ్‌జడ్జిగా మార్చబడి, వారి స్థానంలో యిచ్చట అడిషనల్ మునిసిఫ్ మేజిస్ట్రేటుగావుండిన శ్రీ వై. ఆర్. పంపన గౌడ్‌గారు నియమింపబడినారు. కావలి అడిషనల్ మునిసిఫ్ మేజిస్ట్రేటుగా, రాజ మండ్రిలో ప్రిన్సిపల్ జుడిషియల్ సెకండుక్లాస్ మేజిస్ట్రేటుగావుండిన శ్రీ ఇ. ఎల్. భగీరదరావుగారు నియమింప బడినారు.

న్యాయాధికార్లిద్దరూ 1 తేది చార్జి తీసు కున్నారు. —ఒ. వి.

, , ,

ఉరుసు సందర్భంలో ఉత్తపుపేట హిందూ ముస్లిములకలిసి, 7 తేది రాత్రి ధార్వాడ్‌వాసి జనాబ్ షబ్బీర్‌అహమ్మద్ గారి హరికథ ఏర్పాటుజేసారు. వేదాంత సంబంధమైన పేర్లు, భను, హిందూ మహమ్మదీయ ఐక్యతా ప్రబోధక కీర్తనలతో, శ్రీ షబ్బీర్, హాజరైన మూడు నాలుగు వేలమంది శ్రోతలను వూపి పార వేశారు. అది నిజంగా గానామృతమే. షబ్బీర్ అర్థ వెయిన్నీ నూటపదార్లతో ఘనంగా సత్కరింపబడినారు. — బి. వి. రమణాచార్య

కొండపి అధికారి

డి. ఐ. (టూరిస్టు) గారి వైఖరి వీధి భాగవతేను. వీరి నహిమణి ఇన్స్టారెన్సు ఏజంటు కావచ్చు. ఆ ప్రభావం వుపాధ్యా యులమీదపడితే ఎట్లా? —ఒక టీచరు

వెంకటగిరి నేత్రచికిత్స

విఖ్యాత నేత్రవైద్యులు, సర్వోదయ నాయకులు డాక్టరు వెంపటి సూర్యనారా యణ నవంబరు 9 తేది వరకు నేత్ర చికిత్సా శిబిరము నడుపుటకు అంగీకరించా రని; అక్టోబరు 10 తేది పంక్షలు ప్రారం భమై, 21 తేది నుండి ఆపరేషన్లు మొదలు పెడతారని; ఆపరేషను చేయించుకో దలచువారు 20 తేది తమపేర్లు నమోదు చేయించుకోవలెనని; ముదరని శుక్లములు కూడా ప్రత్యేకపద్ధతిలో క్షేమంగా ఆప రేషను చేయబడునని; బయట గ్రామాల వారికి సౌకర్యాలు కలుగజేయబడినవని, వివరాలు తనవల్ల తెలిసికోవచ్చునని శ్రీ జె. వి. నరసింహారావు ఎం. ఏ., (ఆహ్వాన సంఘం, నేత్రచికిత్సా శిబిరం, వెంకటగిరి టవున్) వ్రాస్తున్నారు.

శీలంవారిపల్లె శంకుస్థాపన

యువజనసంఘ గ్రంథాలయ భవ నానికి ఎం. ఎల్. ఏ. శ్రీ పులి వెంకట రెడ్డి గత 30 తేది శంకుస్థాపన గావిం చారు. సమితి ప్రెసిడెంటు శ్రీ వెండిదండి పిచ్చిరెడ్డి అధ్యక్షత న యువజనసంఘ ప్రారంభ సమావేశం జరిగింది. శ్రీయు తులు టి. బాలకృష్ణ, డాక్టరు సి. హెచ్. రామమోహనరావు, కె. సాయిబాబ, ఎస్. కె. మస్తాన్‌గారలు వుపన్యసించారు. శ్రీ మామిడాల అంజయ్యగారు అభివంద నములు తెల్పారు. అప్పర్ ప్రయిమరీ పాఠశాల, వైద్యశాల (నబ్‌సెంటరు), నహకారసంఘం-తమ గ్రామంలో నెల కొల్పాలని తీర్మానించారు.

యువజన సంఘానికి ఎం. వెంకట కొండయ్య అధ్యక్షుడు, ఎస్. తిరుపతిరెడ్డి ఉపాధ్యక్షుడు, ఎం. వెంకటేశ్వర్లు ప్రధాన కార్యదర్శి, ఎం. రోశయ్య సహాయకార్య దర్శి, పి. తిరుపతయ్య కోశాధికారి.

అల్లూరుగ్రామాల తపాలు

అల్లూరుకు బిట్రగుంటనుండి సబీరియా బస్ తపాలు తెస్తుంది. అల్లూరునుండి మోపూరు, తలమంచి, ఇందుపూరు, పురిణి, శింగపేట, కపురుగుంట గ్రామా లకు తపాలుపోవాలె. గత 25తేదినుండి అ బస్సు బ్రేక్‌కు అని నిల్చిపోయింది. అంతే. తపాలు రాకపోకలకుకూడా బ్రేక్ పడి పోయింది. 25 తేది తపాలు 27 తేది సాయంకాలం వచ్చింది. అల్లూరునుండి బ్రాంచి ఆఫీసులకు 28 తేది అందింది. అక్టోబరు 2 తేది తపాలు 4 తేది వచ్చింది. ఈ రోజుల్లో యిన్నేసి రోజులు తపాలు లేకుంటే ఎంత అసౌకర్యమో, ఎంతనష్టమో చూడండి. బస్ నిల్చిపోతే ప్రత్యామ్నాయ ఏర్పాటేదైనా చేయకుండా పోస్టల్ అధికారులు ఏమిచేస్తున్నారో ఆశ్చర్యం. — కె. ఆదిశేషారెడ్డి



గ్రామాభ్యుదయకృషిలో భాగస్థుడై గ్రామస్తుల ప్రేమాభిమానాలు చూరగొన్న కురుగొండ డాక్టరు శ్రీ ఎన్. వెంకటపతిగారు బదలీ అయినప్పుడు, హార్దికమైన వీడ్కోలిచ్చారు. ఆసందర్భంలో తీయబడిన చిత్రంయిది.

చిన్నచెరుకూరు కేంద్రం

ప్రాథమికోపాధ్యాయ కేంద్రానికి గత 25 తేది ఉత్తమ వుపాధ్యాయుడుగా రాష్ట్ర పతిచే సన్మానింపబడిన శ్రీ సి. హెచ్. పీటరు ప్రారంభోత్సవం జరిపారు. కార్య దర్శిగా శ్రీ రాధాకృష్ణయ్య (చిన్నచెరు కూరు హెడ్మాస్టరు) ఎన్నుకోబడినారు.

జాతీయ బహూకృతి నందుకున్న శ్రీ పీటరును సెంటరు వుపాధ్యాయులు ఘనంగా సన్మానించారు. భారత్-పాక్ సంగ్రామంలో అసువులు గోల్పోయిన భారతవీరులను సంస్మరిస్తూ; దేశరక్షణకు ఎట్టిత్యాగాలకైనా తాము సర్వదా సంసిద్ధ మని ప్రకటిస్తూ; శ్రీ పీటర్‌ను అభినందిస్తూ తీర్మానాలు గావించబడినవి. ఈ తీర్మా నాలను శ్రీ తిరువెంగళయ్య ప్రవేశ పెట్టారు. —ఒ. వి.

చింతలపాళెం క్లబ్

హైస్కూలు సైన్సుక్లబ్‌ను కావలి హెడ్మా స్టరు శ్రీ జి. సీతాపతిరావు ప్రారంభో త్సవం జరిపారు. బిడమూరు సమితి అధ్యక్షులు శ్రీ బి. కొండపనాయుడు అధ్య క్షించగా, హెడ్మాస్టరు శ్రీ పి. నాగరత్నం ఆహూతులకు స్వాగతం చెప్పారు. బిట్ర గుంట హెడ్మాస్టరు శ్రీ.సి. రామస్వామి రావు వుపన్యసించారు. క్లబ్బు కార్యదర్శి శ్రీ ఎం. వెంకటేశ్వర్లు ధన్యవాదములు చెప్పారు.

, , ,

స్కూలు పార్లమెంటు స్పీకరుగా ఎన్. కోటయ్య, ప్రధానిగా ఎం. వెంక టేశ్వర్లు, ప్రతిపక్షనాయకుడుగా షేక్ కాసింసాహెబు ఎన్నుకోబడినారు. ఉపా ధ్యాయులు బి. మాలకొండయ్య, కె. వెంకట రత్నం, జి. రామమూర్తి, బి. వి. రమ ణయ్యగారలు ఈ ఎన్నికలను నిర్వ హించారు.

, , ,

నమూనా భద్రతాసంఘ సమావేశం హైస్కూలులో ఏర్పాటై, ఇండో-పాకిస్థాన్ తగాదాపై ఆసక్తిజనకమైన చర్చలు జరి గాయి. హెడ్మాస్టరు శ్రీ నాగరత్నం భద్రతాసంఘంఅధ్యక్షుడుగ.సిహెచ్. నారా యణ ఐక్యరాజ్యసమితి కార్యదర్శిగా వ్యవ హరించారు. దీనివల్ల భద్రతాసమితి ఎట్లా పనిజేసేది విద్యార్థులు ప్రత్యక్షంగా తెలిసి కునే అవకాశం కలిగింది. —ఎన్. కోటయ్య

రామతీర్థం బస్సులు

కొత్తదానితోకలిసి వున్న నాలుగు బస్సులలో మూడు సబీరియావి. ఇవన్నీ మొట్టాలకున్నట్లు గత 21 తేది తిరగడం మానేశాయి. దీనివల్ల ప్రయాణీకులకాప ద్దుంది, ఎన్నిగ్రామాల తపాలు మూల బడిపోయిందో చూడండి. అన్నీ ఒకరివైతే, ఎప్పుడూ యిదే ప్రమాదం! ఇకముందైనా యిలాంటి అసౌకర్యం కలుగకుండా చూడా లని అధికార్లను కోరుతున్నాము. —ఒ. వి.

కోవూరు కేంద్రం

సమితి ఆధ్వర్యాన కోవూరులో నెల కొల్పబడిన దుస్తుల తయారీ కేంద్రానికి కలెక్టరు శ్రీ శ్రావణకుమార్ సతీమణి గత 20 తేది ప్రారంభోత్సవం జరిపారు. శ్రీ కోడూరు శ్రీనివాసులురెడ్డి అధ్యక్షత వహిస్తూ, ఈ కేంద్రం మధ్యతరగతి స్త్రీల సంపాదనకు; సంపన్న కుటుంబస్త్రీల విరామకాల సద్వినియోగానికి వుపకరిస్తుం దని, స్త్రీల స్వతంత్ర జీవనానికి సహాయ కారి అని చెప్పారు. స్త్రీ జనాభ్యుదయ శాఖాధికారిణి కె. అనసూయగారుకూడా వుపన్యసించారు. —ఒ. వి.

రాపూరు ఖండన

రాపూరుసమితి కార్యాలయానికి నిర్ణ యించిన స్థలం విషయంలో ఏవేవో ఆక్షే పణలు ప్రకటించారు గత 10 తేది 'జమీన్‌రైతు'లో. కాని అవన్నీ నిరాధా రాలు, దురుద్దేశ్యపూరితాలు. సమితి కార్యా లయానికి అంతకంటే అనుకూలమైనచోటు రాపూరులోలేదు. ఇది చెరువుకు దగ్గరలో లేదు, దూరంలోవున్నది. చిత్తడి ప్రదేశం కాదు. చిట్టేటిరోడ్డుకు అనుకొనివుండడం వల్ల ఎంతో అనుకూలమైనది.

ఇక, అది 20 నంవత్సరాలనుండి ఆ భూమి పేదల ఆధీనంలో వున్నదని చెప్ప డం అబద్ధం. ఆ యి 3-93 ట్లలో 1-96 సెంట్లు రాపూరు పంచాయితీ వుపాధ్య క్షుడు ఆక్రమించుకొనివున్నాడు. మిగతది 2 ఏళ్లనుండి 5 ఏళ్ల యీవల నలుగురు వ్యక్తుల ఆధీనంలోవున్నది. వాస్తవం యిది. —ఒ. వి.

నెల్లూరు జిల్లా పరిషత్తు — ఉద్యోగప్రకటన (9 పేజీ తరువాయి)

1	2	3	4	5	6
11.	ఉర్దూ మున్షీలు గ్రేడు II	రు. 100-5-150	డిటో	ఆదిబ్-ఐ-ఫజిల్ లేక మున్షీ-ఐ-ఫజిల్ మరియు పండితుల ట్రెయినింగ్ లేక సెకండరీ లేక హయ్యరుగ్రేడు ట్రెయినింగ్.	2.
	డిటో (ఓరియంటల్ టైటిల్ కలవారు మాత్రము)	రు. 100-5-135	డిటో	-డిటో-(పండితుల ట్రెయినింగ్ లేకుండా.)	
12.	కుట్టు టీచర్లు	రు. 80-4-100-5-150	డిటో	సూయింగ్ (Sewing) మరియు నీడిల్‌వర్కు (Needle Work) యందు హయ్యర్‌గ్రేడు మరియు టి. టి. సి. పొందియుండవలెను.	2.
13.	సెకండరీగ్రేడు వుపాధ్యాయులు (ఎలిమెంటరీ పాఠశాలలకు)	రు. 80-4-100-5-150	డిటో	సెకండరీగ్రేడు లేక సీనియర్ బేసిక్ టి. టి. సి. పొందియుండవలెను.	150.
14.	హయ్యరుగ్రేడు టీచర్లు (ఎలిమెంటరీ పాఠశాలలకు)	రు. 65-2-95	డిటో	ఎలిమెంటరీగ్రేడు లేక జూనియర్ బేసిక్ టి. టి. సి. పొందియుండవలెను.	25.

యం. ఉపేంద్రరావు,
సెక్రటరీ, జిల్లాపరిషత్తు, నెల్లూరు.

చిత్రకార్తె

శ్రీ వల్లూరు
బాలసుబ్రహ్మణ్యం

★

చినుకులురాని చిత్తకార్తె
ఏమంటావ్ ఏమంటావ్!
పడిపోదుల నగరములో
వినువీధుల విహారంలో
ఆర్తనాద మహార్నిశలు
వినపడవా వినపడవా?
పల్లెజనుల పాడుబీడు
గ్రాసానికి మోమువాచె
నోరులేని గంగిగోవు
నేలకేసి చూస్తావో?
అంబాయని అరిచెదూడ
కొమ్మునోట చెమ్మలేక
సొమ్మసిల్లి గమ్మునుండె
వినపడవా కనపడవా?
పురిటిపాప పొత్తిళ్ళలొ
కావుమనియె
చేవదొలగి
నీరవడును వెక్కి మొగము
వన్నెలెంది సాగిపోయె.
రైతుబిడ్డ నీకోసం
ఎమ్ము విరిగి కూర్చుండె
ఏమంటావ్ ఏమంటావ్!
మారణాస్త్రాలతోటి
మందిని కోల్పోయినట్టి
పాక్ దొర వలువతనము-
దుష్టచెలిమి దూర్తనీతి
వంచపాటు దుశ్చిత్తుల
చిమ్ముమూక దీనజాతి
వంతముతో వ్రగల్పించె
అంతుతేల్చ కోవాలిక
ఆలకించి పాలునింపు.
వందలాది ప్రజలంతా
పట్టిపోయి పొట్టకడుపు
ప్రాణంబుల కెట్టుమిట్టు
పావంబులు నీకుచుట్టు.
వర్షింపవె చిత్తకార్తె
వలపుండవె స్వాతికార్తె
కాలర్నుడు మింటిఎండ
కాస్తున్నది వేసవిలా
కరుణింపుము చిత్తకార్తె
వర్షింపుము హర్షించగ.

దేశ రక్షణ

(5-వ పేజీ తరువాయి)

వేసి, భారతనారి సాంప్రదాయాన్ని నిలబెట్టింది శ్రీమతి అనవల్లి శాంతమ్మ. ఈమె శ్రీ అనవల్లి జనార్దనరెడ్డి అర్థాంగి; పాత కాంగ్రెస్‌వాది, సత్యాగ్రహి శ్రీ అనవల్లి సుబ్బరామరెడ్డిగారి కోడలు.

ప్రిన్సిపాల్ శ్రీ దీక్షితులుగారి ప్రోత్సాహంతో ఆరెండు విద్యాసంస్థల విద్యార్థులు గత 21 తేది ఒక్కరోజు హుండీలద్వారా రూ 555-88 లు వసూలు చేశారు.

బి. వ. హైస్కూలు విద్యార్థులు రూ 116 లు పంపారు. హెడ్మాస్టరు శ్రీ బి. రాధాకృష్ణయ్య ప్రత్యేకంగా రూ 15 లు పంపారు.

గూడూరు ముస్లింల ప్రార్థన

గూడూరు ముస్లింలు టవున్‌లోని మసీదులన్నిటిలో సమావేశాలుజరిపి: పాకిస్తాన్ దురాక్రమణను ఖండిస్తూ; ప్రాణాలర్పించిన భారతవీరుల ఆత్మశాంతికై ప్రార్థనలు జరిపారు.

రోటరీ రక్తదానం

35 మంది గూడూరు రోటరీ క్లబ్ సభ్యులు శ్రీ పూడి వీరరాఘవయ్యగారి అధ్యక్షతన సమావేశమై, రక్తదానమిచ్చుటకు తీర్మానిస్తూ, దానికితగిన ఏర్పాట్లు చేయవలసిందిగా అధ్యక్షుణ్ణి కోరారు.

ఇందుకూరుపేట స్కూలు

జూనియర్ బేసిక్‌స్కూలు ఉపాధ్యాయులు, విద్యార్థులు హెడ్మాస్టరు శ్రీ బి. శామ్యుయల్ అధ్యక్షతన సమావేశమై, రక్షణనిధికి రూ 17-45 లు ఎం. ఓ. ద్వారా పంపుతూ; గ్రామరక్షణ కార్యక్రమాల్లో పాల్గొనుటకు, అత్యవసర పరిస్థితిలో గ్రామస్తుల బాధ్యతలనుగూర్చి తెలియ చేయుటకు; సైనికుల బిడ్డలపట్ల ప్రత్యేక శ్రద్ధ వహించుటకు తీర్మానించారు.

నెల్లూరురోటరీ రూ 600

నెల్లూరు రోటరీక్లబ్ సభ్యులు రక్షణనిధికి రూ 600 లు కలెక్టరుగారికి అందజేసారు. శ్రీ వేణుంబాక వీరరాఘవరెడ్డిగారి అధ్యక్షతన సమావేశం జరిగింది. కలెక్టరు శ్రీ శ్రావణకుమార్ యుద్ధవిరమణ తర్వాత పాకిస్థాన్ ప్రవర్తనసుబట్టి మనం అప్రమత్తంగా వుండవలసి వుంటుందన్నారు. యుద్ధరంగంలో మన సైనికులు ప్రదర్శించిన ధైర్యసాహసాలను; జాతిమత వివక్షత లేకుండా ప్రజలు కనబరచిన దేశభక్తి ఐక్యతాదార్యాలను శ్రీ శ్రావణకుమార్ కొనియాడారు. విమ్కొ మ్యానేజరు శ్రీ పైడా సుబ్బరామయ్య శ్రేష్ఠిగారు రూ 600 ల చెక్కును కలెక్టరుగారికి అందజేసారు. శ్రీ నుంకు శంకర్ వందనసమర్పణ చేస్తూ; వ్యవసాయ రంగమందును, జీవితావసర వస్తువులధరలను అదుపులో వుంచుటలోను, రక్తదానంలోను ప్రభుత్వానికి క్లబ్ సభ్యులు అన్నివిధాల సహాయకారులుగా వుండగలరని చెప్పారు.

విద్యానగర్ శ్రద్ధాంజలి

విద్యానగర్ (వాకాడు) కళాశాల విద్యార్థులు, అధ్యాపకులు అమరజీవులైన భారతవీరులకు శ్రద్ధాంజలి ఘటించారు. ప్రిన్సిపాల్ డాక్టరు జె. బి. విలియమ్స్, యుద్ధంలో అసువులు బాయుటకు ముందు ఒక భారతవీరుడు తనతండ్రికి వ్రాసిన పుత్తరాన్ని చదివి వినిపించారు. కాలేజి కమిటీ కార్యదర్శి శ్రీ ఎన్. జనార్దనరెడ్డి లెక్చరర్ శ్రీ ఎ. ఇ. పురుషోత్తమరావు గారలు, కదనరంగంలో మన వీరుల సాహసగాథలను వివరించారు. మృతవీరుల ఆత్మశాంతికై మౌనప్రార్థన జరిగింది.

వెంకటాచలం సమితి

గత 30 తేది శ్రీ రామిరెడ్డి దశరథరామరెడ్డి అధ్యక్షతన జరిగిన వెంకటాచలంసమితిసర్వసభ్యసమావేశం దేశరక్షణ విషయాలను ప్రత్యేకంగా చర్చించి, రక్షణనిధికి రూ. 1328 లు చెల్లించింది. ఇందులో సమితి సభ్యులు రూ. 1,116; సమితిసిబ్బంది రూ. 212 లు యిచ్చారు. కలెక్టరు శ్రీ శ్రావణకుమార్ ప్రసంగిస్తూ రక్షణ ప్రయత్నాన్ని విరమించేప్రశ్నే లేదన్నారు. గ్రామరక్షణ దళాలను పునరుద్ధరించి, దేశరక్షణకు అంకితం కావాలన్నారు. జీవితావసర వస్తువుల వాడకాన్ని తాము తగ్గించుకొని, అవి రక్షణకుపయోగపడేట్లు చూడాలని సభ్యులను కోరారు. అధ్యక్షుడు శ్రీ దశరథరామరెడ్డి దేశం జీవించుటకు తమ జీవితాలను త్యాగం చేసిన భారతవీరులకు; గుజరాత్ ముఖ్యమంత్రి బల్వంతరాయ్‌మెహతా - ఆయన సతీమణి పవిత్రాత్మలకు శ్రద్ధాంజలిఘటిస్తూ ఒక తీర్మానాన్ని ప్రవేశపెట్టి, పుత్తేజకరంగా మాట్లాడారు. ఆదిరోశ్వ త్రికి శ్రమించాలని; గ్రామరక్షణ దళాలను పక్కాని పద్ధతుల్లో నిర్మించాలని సభ్యులకు విజ్ఞప్తిచేసారు.

ఈ సందర్భంలో పోటీలేకుండా ఎన్నికలు జరుపుకున్న పంచాయతీలకు కలెక్టరుగారు నగదు బహుమతులు పంచారు.

కలెక్టరుకు వేసిన పూలమాలను అప్పుడే వేలం వేయగా కనుపర్తిపాడు పంచాయతీ అధ్యక్షుడు శ్రీ వల్లవరెడ్డి హరిశ్చంద్రారెడ్డి రూ 116 లకు పాడారు.

మొదటి రూ 1,116 లు

జిల్లాలోని పంచాయతీ సమితులలో రూ 1,116 లు యిచ్చినసమితిగా వింజమూరు కలెక్టరు అభినందనలకు పాత్రమైంది. అధ్యక్షుడు శ్రీ కొండపనాయుణ్ణి, బి. డి. ఓ. శ్రీ రాధాకృష్ణమూర్తిని శ్రీ శ్రావణకుమార్ అభినందించారు.

సమితి సభ్యులు విరాళాలనేకాక, తమ రెండురోజుల బత్తాలనుకూడా రక్షణనిధికి యిచ్చారు. ఆఫీసు సిబ్బంది రెండురోజుల వేతనాన్ని సమర్పించారు.

గుడ్లదొన, వింజమూరు, సిద్ధనకొండూరు, నరవాడ అధ్యక్షులు తాము సమితి సభ్యులుగా వున్నంతకాలం తమ బత్తాలను రక్షణనిధికి జమకట్టవలసిందిగా వ్రాసియిచ్చారు.

గూడూరు వర్తకుల జోహర్లు

గూడూరు వర్తకులసంఘ కార్యవర్గం- యుద్ధంలో ప్రాణత్యాగంజేసిన జవాన్లకు జోహార్లర్పిస్తూ; రక్షణకృషిలో ప్రభుత్వానికి తమ సంపూర్ణ సహకారాన్ని హామీయిస్తూ; రక్షణనిధికి రూ 116 లు పంపుటకు నిర్ణయిస్తూ తీర్మానించారట.

అన్నపూర్ణమ్మ రూ 101

సోమరాజుపల్లి, గమళ్లపాలెం, పొగడదొరువు కండ్రిక, పంచాగ్నులవారి కండ్రికలలోని పాఠశాలల పిల్లలకు శ్రీమతి అల్లాడి అన్నపూర్ణమ్మగారి ఆధ్వర్యంలో, అమెరికావారి విరాళపు పదార్థాలతో గత నాలుగేళ్లుగా ఫలహారం యివ్వబడుతున్న సందర్భంలో, 8 తేది పంచాగ్నులవారి కండ్రికలో సభజరిగింది. కలెక్టరు శ్రీ శ్రావణకుమార్ సతీమణి ఆరోజు స్వయంగా పిల్లలకు ఫలహారాలు వడ్డించారు. 250 మంది బాలబాలికలకు వస్త్రదానం జేసారు. అన్నపూర్ణమ్మగారు చేస్తున్న ఈ నిస్వార్థసేవను కొనియాడారు. ఈ సందర్భంలో అన్నపూర్ణమ్మగారు నేషనల్ క్రిస్టియన్ కౌన్సిల్-ఇండియా ప్రతినిధిగా రక్షణనిధికి రూ 101 లు విరాళం అందజేసారు.

కఠోరదీక్ష

కావలి తాలూకా ఆదిమూర్తిపురంవాసి శ్రీ వేములపాటి సుబ్బరాయుడుగారు భారత విజయాన్ని అకాంక్షించి నిష్ఠాగరిష్ఠులై కఠోరదీక్షతో రోజూ ప్రాతఃకాలమున దైవప్రార్థన చేస్తున్నారు. గాఢమగు దైవభక్తి సర్వకార్యసిద్ధికదా! శ్రీ సుబ్బరాయుడుగారి దీక్షాపరతను కొనియాడుతున్నాము.

ప్రకాశరావు ఔదార్యం

నెల్లూరు జె. వ. ఎలిమెంటరీ సెక్షన్ అధిపతిగావుండి రిటైరైయిన శ్రీ కె. ఎస్. ప్రకాశరావు తన షష్టిపూర్తి బహూకృతిగా తన ప్రావిడెంటుఫండు ఖాతా నిల్వవున్న రూ 140 లను జి. వ. నుండి తీసుకొని, రక్షణనిధికి పంపవలసిందిగా కలెక్టరుగార్ని కోరుతూ హైదరాబాదునుండి వాకబువ్రాశారు.

థర్మల్ స్టేషన్

నెల్లూరు థర్మల్‌స్టేషన్ పుద్యోగబృందంవారు దేశరక్షణ నిధికిగాను రూ. 2874-67 పై. వసూలుచేసి బ్యాంకు డ్రాఫ్టు రుసుం రు. 3-48 పోను రూ. 2871-19 పై. చీఫ్ ఇంజనీరుద్వారా రాష్ట్రప్రభుత్వానికి పంపారు.

కావలి కాలేజి

కావలి కాలేజి విద్యార్థులు, ఉపన్యాసకబృందంకల్పి రు. 1600 లు; విద్యార్థులు ప్రత్యేకంగా పట్టణంలోతిరిగి హుండీల ద్వారా మరో 800 వసూలుచేసి మొత్తం రు. 2400 లు రక్షణనిధికి పంపారట.

(దేశరక్షణ వార్తావళి యెంతోవుంది. స్థలంమాత్రం ఈవారానికి అయిపోయింది.
—సం. జ. రై.)

— —

బహిరంగ యేలం

నెల్లూరు డి॥ ము॥ కోర్టులో

E. P. No. 135 of 65.

O.S. No. 77 of 65.

దేవిరెడ్డి రామచంద్రారెడ్డి —వాది
కె. యం. దేవరాజులు[గామాణి]—ప్రతివాది

నోటీసు

యీక్రింద వివరించిన షెడ్యూలు దాఖలా ప్రతివాది తాలూకు స్థిరాస్తిని తే 22-11-65 దిన నెల్లూరు జిల్లాకోర్టువద్ద బహిరంగముగా యాలం వేయబడును. కావలసినవారు పాటపెట్టి కొనవచ్చును.

— షెడ్యూలు —

నెల్లూరు రి॥ డి॥ యిలాకా నెల్లూరు సబ్ రి॥ లోచేరిన నెల్లూరుతాలూకానెల్లూరు టవున్‌లో ప్రతివాదికి హక్కు అనుభవము గల జవహర్‌లాల్‌రోడ్డు నెం. 16 రు వార్డు డోర్ నెం. 343 రు యింటికి హద్దులు [తూ] మునిసిపల్ రోడ్డు, [ద] మునిసిపల్ రోడ్డు, [ప] కూరపాటి పోలయ్య యిల్లు, [వు] వల్లవరెడ్డి కృష్ణారెడ్డిగారి యిల్లు యీ చతుశ్రమ హద్దులలోని నూరు అంకణములు ఖాళీస్థలములో కట్టబడిన 40 అంకణముల మిద్దెయిల్లున్ను, యావత్తు కట్టబడిన సామానులున్ను, 60 అంకణములు ఖాళీస్థలమున్ను, ప్రతివాది బాకీ పుండె మునిసిపల్‌టాక్సు రు 229-62 పైలకు లోబడి సర్కారుపాట రు. 30000/-

—టి. సుందరరామిరెడ్డి,
వాది అడ్వకేటు.

రాజమండ్రి డి॥ ము॥ కోర్టులో

E.P. 137 of 65. O.S. 215 of 57.

అడుసుమిల్లి సత్యనారాయణ —వాది
అడుసుమిల్లి కృష్ణమూర్తి —ప్రతివాది

పైనెంబరు డిక్రీప్రకారం వాదికి ప్రతివాదివల్ల రావలసిన డిక్రిబాకీ రాబట్టుకొనుటకుగాను ప్రతివాది తా॥ వేలపుయిస్తియాదు దాఖలా స్థిరాస్తి పైకోర్టువారు 26-10-65 తేది పగలు 11 గంటలు లగాయితు వేలం వేయుదురు. వేలంలో పాడుకోదలచినవారు ఆస్తియొక్క వివరములను సెంట్రల్ నాజరువారి ఆఫీసులోగాని వాది అడ్వకేటుగారి ఆఫీసులోగాని తెలుసుకోవలెను.

—జె. వెంకటరత్నం,
వాది అడ్వకేటు

గుంటూరు అ॥ సబ్ కోర్టులో

S. C. No. 365 of 1960

E. P. No. 322 of 1964

కోనగంట్ల వెంకటకృష్ణమూర్తి
—వాది (D. H. R.)
కోట వెంకటప్పారెడ్డి—ప్రతివాది(J.D.)

ప్రతివాది తాలూకు జప్తుఅయి వేలం కావలసిన ఆస్తి షెడ్యూలు: గుంటూరు డి॥ గుంటూరు సబ్ రిజిస్ట్రారు యిలాకా పెదపలకలూరు గ్రామంలోని డి. నెం. 290 బి. గుర్తు రూ. 5-5-0 లు శిస్తుగల య 1-89 ట్లున్నూ డి.నెం. 307F గుర్తు రూ. 8-8-0 శిస్తుగల య 3-02 ట్లు యీ రెండునెంబర్లు ఏకఖండముగా వున్నందున యీ రెండు నెంబర్లు మింజుమలె భూమికి హద్దులు:- [తూ] కోట సుబ్బారెడ్డి భూమి [ద] మద్దిరెడ్డి లక్ష్మీరెడ్డి భూమి [ప] ప్రతివాదిభార్య సానమ్మకు వ్రాయించి యిచ్చిన డి॥ నెం. 307F లోని భూమి [ఉ] వసుపులేటి పుల్లయ్య వగైరాల భూమి ఈ హద్దుల మధ్యస్తమైన య 2-00 ల తేటి మెరక భూమిలో గుత్తికొండ పెదవీరారెడ్డి భార్య యూశ్వరమ్మగారికి జీవితాంతము వరకు హక్కులుగలిగియున్నందున ఆమె అనంతరము ప్రతివాదికిగల వెస్టెడు రిమైండరు హక్కుమాత్రము వేలము. సర్కారుపాట రూ. 600 వేలంవాయిదా 1-11-65 తేది.

—పి. చెంచురామయ్య,
వాది అడ్వకేటు.





కేసరి కుటీరం
(ప్రైవేట్) లిమిటెడ్
రాయపేట, మద్రాసు-14

సీతారామ జనరల్ స్టోర్సు (ఏజన్సీస్)

యేలూరు డి॥ ము॥ కోర్టులో

E. P. No. 477 of 1964.

E. Sc. Sc. No. 279 of 1962.

శ్రీమతి దాడిమేటి రామనమ్మగారు
—వాది-(డిక్రీహోల్డరు.)
శ్రీమతి గారపాటి కృష్ణవేణమ్మ
—2-వ ప్రతివాది-(జె. డెట్టర్.)
—వేలంతేది 29-11-65.

పశ్చిమ గోదావరిజిల్లా, యేలూరు సబ్ డి॥ కొవ్వలి గ్రామం తాలూకు 2-వ ప్రతివాది తా॥ జిరాయితీ డెల్టా పల్లం రివిజన్ సర్వే నె. 169/1 రు, య 3-08 ట్లలో య 0-25 ట్లుకు హద్దులు:- [తూ] రాజవీధి [ద] పంటబోదె [ప] నందిగం సత్యనారాయణ, యీ వెంకట్రావుగార్ల భూమి [ఉ] కలగర దశరథ రామయ్యగారిభూమి. ఈ హద్దులమధ్య య 0-25 ట్లు భూమి. సర్కారుపాట రూ. 200/- లు.

—దాడిమేటి నర్సింహారావు,
వాది అడ్వకేటు.

కావలి డి॥ ము॥ కోర్టులో


O. S. No. 151 of 65

బుచ్చిరెడ్డిపాలెం శ్రీకోదండరామస్వామివారి దేవస్థానం ట్రస్టి శ్రీ దొడ్ల ముద్దుకృష్ణారెడ్డిగారు ... —వాది.
కాలంశెట్టి పెంచలయ్య —ప్రతివాది.

ఈనెంబరు ప్రతివాదిమీద వాది దావా తెచ్చినందుకు దావా నోటీసు సబ్‌స్టిట్యూటెడ్ సర్వీసు ద్వారా జారీ అగుటకుగాను 22-10-65 తేదికి వాయిదా వేసివున్నది. ఆయనకుగల ఆక్షేపణలను పైతేదిపగలు 11 గం॥కు హాజరయి తెలుపుకోనియెడల వాది పరోక్షమందు కోర్టువారు తీర్మానించెదరని తెలియచేయడమైనది.

—పెందలి కృష్ణమూర్తి,
వాది అడ్వకేటు.

శూలహరిణి



పరిణామ శూలలకు (లేక) కడుపు నొప్పులకు.

వ్యాధిలక్షణము:- గర్భకోశములోను; వెన్నెముకయందును భరింపరాని నొప్పి - గుండెభాగములో మంట, పేగులుఅరచుట, కడుపు ఉబ్బరము, పులితేపులు, వెక్కిళ్ళు, వాంతులు, మలబద్ధకం, ఈ లక్షణములు ఉండును. వ్యాధి ఎన్ని సంవత్సరాలనుండి వున్ననూ, ఎంత సోడా పుప్పు సేవించివున్ననూ బాగుఅగును. ఆపరేషను అవసరంలేదు. 15 రోజుల ఔషధం రు. 21/-. రు. 5/- అడ్వాన్సు పంపాలి.

పి. సుబ్రహ్మణ్యం,
అనుభవ వైద్యశాల,
ఫోన్ : 71. నెల్లూరు-2.

శివారెడ్డి పద్యాలు

నెల్లూర్లో మెడికల్ కాలేజి

ఉత్తమాట నిజమై పూరూర్కుదాకింది
అవతికపుడె పెద్ద అలజడైంది,
తిరుగులేదు యింక జరిగితీరాల్సిందె
మంత్రివరుడు వి. సి. మాటచెపితె!

ప్రజలనంఖ్యబెరిగె వైకిపొమ్మేకొద్ది,
పిక్కటిల్లెకొద్ది పెక్కుమంది
డాకటర్లు, పార్టుపీసు, పెత్తాల్సిన్ను,
వైద్యప్రజలు, లేదు అర్థుఅవు!

మనిషిగాదు మారిమందు యివ్వకపోతె
తిరగలేదు మందుదినకపోతె
కదలమెదలలేదు యిది నేటి యీనాటి
మనచరిత్ర, మనిషిపుటికి తీరు!

వస్తె సింహపురికి వైద్యకళాశాల
కోర్సు తిగినుకేస్తె కొద్దిలోనె,
భిక్షమెత్తి నేను బిడ్డల్ని చదివిస్తె
డాక్టరులనుజేస్త దబ్బుగడిస్త.

అన్వేషణ

తప్పు నాదిగాదు తలబాయదిరిగింది
పుత్తపున్నె మునకె పూపిరాళ్లె
పక్కమారియుర్చి వాసి తేయార్చాను
పి. సి. రెడ్డి, ఏలా తినుకోం!

ఏజపార్టి తెవను పిపైన పరవాల
మాకుదెక్కలేదు మరణమంటె,
కాని కానుకుల కనిగంచులున్నారు
యింటినిండ, చింత యిపోక బెదర!

లేగుంటపాడు రక్తదానం

అంటికంటెగొప్ప అన్నదానముమేలు
అదివాళ్లొ, యిప్పుడట్లగాదు
అంతకంటెమేలు అదర్శప్రాయమ్ము
రక్తదానం, మార్పు రానురాను;

మధురమైనవార్త, మాపూరిబుజ్జోళ్ళు
పద్దికాంగ్రెసోరు పాతికమంది
తాము ముందుకొచ్చి ప్రామిపుకేశారు
రక్తమివ్వ, దేశభక్తి యిదిర!!

గూండ ఎఱ్ఱపురుగు గుంటిపాడేసింది
రైతుకున్నబలము రక్తమెల్ల,
నగముదీసుకొని నగమట్టిపెట్టండి
స్టాకుజేసి తిరిగి పిండెంబస్తాం.

—

ఈ వారం విశేషాలు

(2 వ పేజీ తరువాయి)

సైనిక సహాయం చేయుడమంటూ ప్రారంభిస్తే పూర్వంలాగా కాకుండా కేవలం పరిమిత సాయంమాత్రమే చేస్తుందని భావిస్తున్నారు. అమెరికా యీ మార్గంలో యేదిచేసినా భారత్-రష్యాలు మరింత యేకమవుతాయనికూడా వారు వూహించక తప్పడంలేదు. కనుక కాశ్మీర్ విషయంలో జనవాక్య సేకరణమనే నినాదానికి స్వస్తిచెప్పి విభజన ప్రాతిపదికపై కాశ్మీర్ సమస్యను పరిష్కరించేందుకు అమెరికా యోచిస్తున్నదని కొందరు పరిశీలకులంటున్నారు. చూశారా ఎన్ని మెలికలున్నాయో, ఎంత మెలకువతో మనం మెలగవలసి వుందో!

' ' '

పాకిస్తాన్ చేస్తున్న మరో అగడం చూశారా? పాకిస్తాన్‌లో అక్రమంగా నిలిపి వుంచబడిన తటస్థదేశాల నౌకలలోని భారతీయ సరుకులను జప్తుచేయడానికని పాకిస్తాన ప్రభుత్వం వొక 'ప్రయిజ్ కోర్టు'ను ఏర్పాటు చేసిందట! జలరాజేంద్ర, సరస్వతి, షలా మొదలైన భారతీయ నౌకలను పాకిస్తాన్ వారు కరాచీ, చిటగాంగ్‌లవద్ద అక్రమంగా నిల్పివుంచారు. ఇంకా యితర తటస్థరాజ్యాల నౌకలలోని భారతీయ సరుకులనుకూడా తమ స్వాధీనంలో పెట్టుకొనివున్నారు. షుమారు 20, 30వేలటన్నుల టెలిఫోన్ సామగ్రి, వివిధ యంత్రపరికరాలు, యింకా యితర రకరకాల సామగ్రి వీటిల్లో యిరుక్కొని పోయివున్నవి మామూలుగా శత్రుదేశపు ఆస్తిపాస్తులను దస్త్రరీత్యా లాంఛనాలను పూర్తి చేసిన తర్వాత వెంటనే కొద్దిరోజుల వ్యవధిలోనే వీటిని విడుదల చేయవల్సివుంటుంది. కాని పాకిస్తాన్ అంతర్జాతీయ నౌకావాణిజ్య సూత్రాలకు పూర్తి విరుద్ధంగా వ్యవహరిస్తున్నది.

ఇట్లా నౌకలనుబట్టి, సరుకును లాగివేసుకొని వేలంద్వారా ప్రయిజ్ కోర్టులో అమ్మకం చేయడం అంతర్జాతీయ న్యాయ నిబంధనలకు పూర్తి విరుద్ధమూ, వక్రమూ అనిపించుకుంటుంది. యుద్ధ విరమణ ఒప్పందం తర్వాత యీ కోర్టుల యేర్పాటు మరీ విడ్డూరంగా వుంది. పాకిస్తాన్ మూర్ఖంగా అంతదూరం వెళ్లాలని నిశ్చయించుకుంటే ఇండియా అంతర్జాతీయ కోర్టు (హేగ్)కు వెళ్ళవల్సివుంటుంది; పాకిస్తాన్ అనాగరిక చర్యలను నిరసించవల్సి వుంటుంది. అదృష్టవశాత్తు 30 వేల టన్నుల బరువులను మోసే మూడు పాకిస్తాన్‌నౌకలు భారతప్రభుత్వ నిర్బంధంలోకూడా వున్నవి.

భారతదేశానికి సరుకులుతెచ్చే నౌకలు పాకిస్తాని రేవులవద్ద ఆగరాదని భారత ప్రభుత్వం విదేశీ నౌకా ఏజంట్లను, షిప్పింగ్ సంస్థలను కోరివుంది, సెలహాలు అందజేసివుంది. అట్లనే భారత్‌నుంచి ఎగుమతి సరుకులను తీసుకెళ్లే నౌకలుకూడా పాక్ రేవులగుండా వెళ్లరాదని హెచ్చరికలు చేసి వున్నదికూడా.

' ' '

మన షేక్ అబ్దుల్లాగారి కుమారుడు శ్రీ తారిక్ అబ్దుల్లా మిత్రరాజ్య సమితి జనరల్ అసెంబ్లీలో పాకిస్తాన్ ప్రతినిధి వర్గ సభ్యుడుగా ఎన్నికచేయబడినాడు. ఎన్నినా షేక్ అబ్దుల్లాగారు భారతీయ పౌరుడు, మరి ఆయన కుమారుడు? ఏమైనా తండ్రికి మించిన తనయుడేగదా శ్రీ తారిక్!

' ' '

కాశ్మీర్‌లో విద్రోహ నాయకులబృందం అరెస్టు గావింపబడ్డది. అవామీకార్యాచరణ సంఘాధ్యక్షులు మౌలీఫరూక్, ప్లెబిసైట్ ఫ్రంటు తాత్కాలికాధ్యక్షులు ముఫ్తి ఇషాక్, పవిత్రకేశ కార్యాచరణ సంఘసభ్యుడు మౌలీఅబ్బాస్, అవామీ కార్యాచరణ సంఘ కార్యదర్శి మఫ్తీ బషీరుద్దీన్, మరోసభ్యుడు మొత్తం పంచ నాయకులు అరెస్టుగావించబడినారు. కాశ్మీర్‌లో మళ్ళీ యీ పాక్ విధ్వంసక కార్యకలాపాల కార్యకర్తలు తోక ఆడిస్తున్నట్లున్నారు. శ్రీనగర్‌లో కొన్నిచోట్ల ప్రదర్శనలు జరగడం, ప్రజలు వీధుల్లో రాళ్లు రువ్వడం, పోలీసులు కాల్పులు జరపడం అందులో ముగ్గురుమరణించడం జరిగింది. ఇప్పుడు శ్రీనగర్ పరిస్థితి కొంత ప్రశాంతంగానే వున్నట్లున్నది.

' ' '

విశాఖపట్నంలో నిర్మించవల్సిన ఐదవ వుక్కుఫ్యాక్టరీ గురించిన నిర్ణయం రావణాసురిని కాష్టంలా కాలుతూనే వుంది. ఇప్పుడు మధ్యప్రదేశ్ వీరులు రంగంలోకొచ్చి తమ బలప్రదర్శన చేస్తున్నారు బస్తర్ జిల్లాలోని బైలదిల్లా ప్రాంతం యిందుకు తగినదని కేంద్రం గుర్తించిందని మధ్యప్రదేశ్ పరిశ్రమలశాఖ డైరెక్టరుగారు వొక కొత్త టపాకాయ వదిలాడు. ఈ వుక్కు కర్మాగార స్థలనిర్ణయ సమస్య సంతతిని శ్రీ బి. టి. కె. వుపసంఘం సమూలంగా తిరిగి పరిశీలిస్తున్నదనికూడా ఆయన ప్రకటించారు.

విశాఖ వుక్కుకర్మాగార కేంద్రాన్ని విశాఖ-బైలదిల్లా ప్రాంతం అని వ్యవహరిస్తున్నారు గనుక, ఆజంట ప్రదేశాలపేరులోనుంచి విశాఖను వూడపెరికి బైలదిల్లగా వ్యవహరిస్తే అసలు చెడదపోతుందని కొన్నివర్గాలు వూహిస్తున్నట్లు కనపడడం, క్రమంగా ఆ వూహకు ప్రేక్షు మొలవడం ఆశ్చర్యంగానేవుంది. ఇంతకూ యిది ఎప్పుడు, ఎట్లా నిర్ణయమవుతుందో ఆ భగవంతుడికే తెలియాలి. ఇన్ని తతంగాలు జరిగిన తర్వాత విశాఖలో వుక్కుఫ్యాక్టరీ నెలకొనడం అంటే అది కేవలం ఆంధ్రపట్ల దైవకృప అనేది వుండడంమీదనే ఆధారపడుతుంది!

' ' '

టర్కీ జనరల్ యెన్నికల్లో 450 పార్లమెంటు స్థానాలకుగాను 250 స్థానాలు పైగానే జస్టిస్‌పార్టీ కైవసం చేసుకొన్నది, ఇప్పటి రిపబ్లికన్ పీపుల్స్ పార్టీ 142 స్థానాలను మాత్రమే సంపాదించుకో కలిగింది. చిల్లరపార్టీలన్నీ తుడిచిపెట్టుకొని పోయాయి. పూర్వం వురితీయబడిన అడ్నాన్ మెండెరస్ వర్గీయులకు సంబంధించినదే యిప్పుడు గెల్చిన జస్టిస్ పార్టీ మెండరిస్ డెమాక్రటిక్ పార్టీకి వారసత్వం వహించగలదంటున్నారు. మెండెరస్ కుమారుడు, మాజీ అధ్యక్షుని కుమార్తెలుకూడా యీఎన్నికల్లో గెలవడం గమనార్హం. ఏమైతేనేం టర్కీలో ఇన్నాళ్లు కొయిలిషన్ ప్రభుత్వం వెలగబెట్టున్న రిపబ్లికన్ పీపుల్స్‌పార్టీ నాయకుడు ఇనోనోయిందా కొట్టినట్లే. బహుశా యీనాటి తత్వమార్పు పాకిస్తాన్-టర్కీ సంబంధాలపై పడవచ్చునేమో. ఇండో-పాక్ యుద్ధంలో టర్కీ పాకిస్తాన్‌ను బలపర్చడమేగాక, ఆయుధసామగ్రి సరఫరాకూడా పూనుకొన్న విషయం పాఠకులు ఎరిగిందేగదా!

—

లోకసంచారి

(3 వ పేజీ తరువాయి)

పరిరక్షణకై పోరాడడం సహజం. ఏ దేశమైనా, అట్టిపరిస్థితులలో అంతే జేస్తుంది.'' ఈమాత్రం మాట బయటపడడానికి ఎంత సమయం పట్టిందో చూడండి.

అరబ్బీ ప్రపంచంలో పాక్‌పికెలు సాగలేదు. సాగ నివ్వకుండా జేసిన నాజర్ చర్యకు మనం కృతజ్ఞులం.

మన ఆర్థికమంత్రి రష్యా, జెకొస్లవాకియాలకు ఈ మాసంలో వెళ్ళనున్నాడు. అప్పుడు మనకు రెండుదేశాలుజేసే ఆయుధ సప్లయి, ఇతర సామగ్రి సప్లయి, మన ఆయుధ కర్మాగారాలను బలపరచే వస్తువులను అందించడం వగైరా విషయాలపై చర్చలుజరిగి కార్యక్రమం నిర్ణయమవుతుందట. సోవియట్‌రష్యా తర్వాత మనకు ఎక్కువగా సాయపడింది జెక్‌సీమ. ఇంతవరకు 63 కోట్ల రూపాయలు సాయం మనకు లభ్యమైనది. అది యంత్రసాధనాలు, భారీవిద్యుత్ పరిశ్రమ పరికరాలు వగైరా తయారుచేయడానికి పనికివచ్చింది.

రెండుమూడు ఆయుధ కర్మాగారాలను స్థాపనజేయడానికి ఈ రష్యా, జెక్‌సీమల సాయం పనికివస్తుంది. కొన్ని నౌకలు, సబ్‌మెరైన్లుకూడా కావలెనని వారిని మనం కోరబోతున్నాము.

ఇదంతా హిందూవిలేఖరి ఢిల్లీనుంచి అక్టోబరు 8న పంపిన వృత్తాంతం. పి. టి. ఐ. వార్తాసంస్థద్వారా తెలిసింది:- ఇటీవల పాకిస్తాన్‌తో ఇండియాకు సంఘర్షణ జరిగిన సమయంలో నిరాటంకంగా ఆయుధాల అందుబాటు రష్యానుంచి అంతకుముందనుకున్న ప్రకారం జరుగుతూ వచ్చింది. పరిపూర్ణంగా, రష్యా తానంగీకరించిన కార్యక్రమానికి కట్టుబడి మనకు సప్లయిచేస్తూనే వచ్చింది.

మనకిప్పుడు విదేశంనుంచైనా కావలసింది క్రియలుగాని వుత్తమాటలుగావు. మనకు ప్రశంసలుకావు, పనికివచ్చే సాధనాలు అవసరం.

ఇటువంటి ప్రపంచ పరిస్థితులందు మన స్థావరాన్ని చక్కగా పరిశీలించేసి మన పెద్దలంతాకలసి మన విదేశాంగ విధానాన్ని దిద్దడం మంచిది పాతపాటలు పనికిరావు, కొత్తబాటలు వెతకండి.

నర్ సి. పి. అనడంలో, మనపక్షం అసల అమెరికా-బ్రిటిష్ సీమలలోకూడా సరిగా తెలిసేటట్లు చేయలేదు; ఇతర సీమలలో అసలే మన ప్రచారం లేనట్లేవున్నది. ఈ లోపాన్ని పూర్తిచేయండి. కాని, అమెరికన్లు, బ్రిటిష్‌వారు ముఖ్యంగా ప్రభుత్వంలో వుండేవారు తెలియక పొరబడినారని అనుకోవద్దు- వారి రాజనీతిలోనే వున్నది టక్కరితనం.

రష్యన్లు వగైరాలు ఇంతటి రాజనీతి విశారదులుకారు. తమ ప్రయోజనాలకు ప్రత్యక్షంగా లేక పరోక్షంగా వుపకరించే వారికి వీరు తోడ్పడుతారు. లేక తమకు అడ్డంరాకుండావుంటే, కొద్దిగా అట్టివారికీ వీరు సాయపడతారు. భారతదేశాన్ని, ఈజిప్టువంటిసీమలను అలీనంగా స్థిరపరచకుంటూ, తమ ఆర్థిక - సాయధనసహాయాలతో సంతృప్తి జెందించి ఈ దేశాల 'స్నేహాన్ని' పొందడం వీరి కార్యక్రమం. సహాయం పొందేవారి శక్తియుక్తులను బట్టి ఆ స్నేహ స్వభావం, స్వరూపం వుంటూ వుంటుంది.

మన నాయకులందరికీ ఈ 'స్నేహం' పిచ్చిపట్టింది. వ్యక్తుల స్నేహాలవలె వుండవు దేశాలస్నేహాలు. ఇది మరువరాదు. మన శక్తిమీద ఆధారపడి మనముంటే, అవలి స్నేహాలు రానేవస్తవి. తెల్లవారిలేది 'యాచనే'కు బయల్దేరేవారికి మహా లభిస్తే ఆదరం లభిస్తుంది. ప్రేమాభిమానాలు పుట్టిపడినట్లు పల్కినా అది లాంఛనప్రాయం.

చైనా తన మూడవ అటంబాంబును ప్రేల్చబోతుంది. ఆఫ్రొ-ఆసియా సీమలు తమ స్వంత బాంబులను చేసుకోవలసిందని చైనా విదేశాంగమంత్రి సలహా కూడా ఇచ్చాడు. తథాస్తు. ఎందుకంటే, చైనా వుపద్రవం ఎక్కువైనకొలదీ ఆత్మరక్షణ కోసం అన్నిదేశాలు,చుట్టుపక్కలవుండేవి, అంతపనీ చేస్తవి. భారతదేశం వాటికి మార్గదర్శకం కాకతప్పదు. ముస్తాక్ అహ్మద్, నాథ్‌పాయ్, ముస్సీవంటి అఖిల పక్ష ప్రముఖులు కావలెనన్నది కాదనే ధోరణిలో ఈనాటి పరిస్థితిలో ఎవ్వరూ వుండబోరు. 80 మంది పార్లమెంటు సభ్యులు అప్పుడే కలిసివచ్చినారు. వారి ఒత్తిడి ఎక్కువైనది.

దక్షిణ రొడీసియా (కేంద్రఆఫ్రికా)లో నల్లవారికీ తెల్లవారికీ సరిపడే రాజ్యాంగాన్ని బ్రిటిష్ పెత్తందార్లు నిర్మాణం చేయలేకపోయినారు. తెల్లవారు (ఆంగ్లసీమనుంచి వెళ్ళి అక్కడ కాపురాలతో వుండిపోయిన వారు) అల్పసంఖ్యాకులైనా స్వతంత్ర పతాక నెగరవేసి, తమ పెత్తనాన్ని సాగిస్తామంటారు. అత్యధిక సంఖ్యాకులైన నల్లవారు తమ సీమలో తెల్లవారి పెత్తనం సహించరు. వర్ణసంఘర్షణ ద. రొడీసియాలో ఆరంభమైతే ఆఫ్రికా అంతటా అలముకుంటుంది. ఈ మంటను చల్లార్చడం కష్టం. ఆఫ్రికా నాయకులప్పుడే హెచ్చరిక చేసినారు.

—

ఎండ్రిన్ 20%

కొనుగోలుచేయునప్పుడు ఈగుర్తును
ముఖ్యంగా గమనించండి

PLOUGH
BRAND

ఈ గుర్తు గుణశ్రేష్ఠతకు పేరొందినది.

మా ఎండ్రిన్‌ను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వమునకు రేట్ కాంట్రాక్టు పద్ధతిమీద సప్లయిచేస్తున్నామని తెలియజేయుటకు సంతోషిస్తున్నాము.

మా ఎండ్రిన్‌కు

IS:1310

పరిగణనకూడా వున్నదని గమనించ ప్రార్థన.

—: ఇంకనూ మావద్ద :—

బి. హెచ్. సి. 5%, 10%, మాలసైడ్ 50%
(మలాతియాన్), డైల్డ్రిన్ దొరకును.

వివరములకు, వ్యాపారములకు మా సోల్ సెల్లింగ్ ఏజంట్లయిన:

ఆంధ్ర బోవిమిల్ కంపెనీ - నెల్లూరు
వారిని సంప్రతించండి.

PLANT PROTECTION PRODUCTS (P) LTD.,
Factory: KODAVALUR. Office: NELLORE.

Printed and published by N. Sree Ramamoorthy at The Zamin Ryot Press, 170, Thipparajuvari Street, Nellore (A. P.)